14-10Pg1fVS.qxdo/p:14-10Pg1fVS.qxd 1/1/02 7:17 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

కమలా హ్యారిస్ ఆరోగ్యం భేష్

మాజీ మంత్రి, ఎన్సీపి నేత సిద్ధిఖి హత్య

5లో

శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

14-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 256 పేజీలు: 14 వెల: 6.50

## నేటినుంచి 'పల్లె పండుగ'




### కంకిపాడు కార్యక్రమంలో పాల్గొననున్న డి. సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాపంగా ఈ నెల 14 పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహించాలని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకే సారి పల్లెపండుగ వారోత్సవాలు ప్రారంభించనున్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో నిర్వహించే వారోత్సవాల్లో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.పల్లెపండుగలో భాగంగా దాదాపు రూ.4500కోట్లుతో 30వేల పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.మొత్తం 3వేల కిలో మీటర్లు మేర సీసీరోడ్లు, 500కిలో మీటర్లు తారురోడ్డు, వ్యవసాయ కుంటలు, పశువులశాలలు,ఇంకుడు గుంతలు నిర్మాణంవంటి పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. ఇక రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాల్లో మంచిరోడ్లు,విద్యుత్తు సదుపాయాలు,ఆధునిక సాంకేతికత, అంతర్జాలం వంటి కీలక సదుపాయాలుంటాయన్నారు. ప్రతి గ్రామంలో పట్టణాలకు దీటైన సదుపాయాలుంటాయన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని పంచాయతీల్లో నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమంపై కీలక సూచనలను చేశారు. కాగా ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు సత్వరమే మొదలుపెట్టాలని కూటమి పాలన మొదలుపెట్టాక పంచాయతీలకు నిధుల సమస్య లేకుండా చేశామని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టం చేసిన విషయం విదితమే. పాలన మొదలైన తొలి వందరోజుల్లోనే 15వ ఆర్థికసంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్. ద్వారా రూ.4500 కోట్లు నిధులు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించినందున నిధుల సమస్య >>2

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా

## నిత్యావసర వస్తువులను నల్ల బజారులో విక్రయించేవారిపై కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యవసర వస్తువుల కృతిమ కొరతను సృష్టించి, నల్లబజారులో వాటిని విక్రయించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబుఆదేశించారు. పప్పులు, నూనెలు, ఉల్లి, టమోటా, కూరగాయల ధరలను నియంత్రించాలన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సాధ్యమైనంత వరకు ప్రజలపై నిత్యావసరాల భారం పడకుండా చూడాలన్నారు.డిమాండ్, సప్లై మధ్య వ్యత్యాసానికిగల కారణాలనువిశ్లేషించి తగు చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు.నిత్యావసర వస్తువులు ధరల భారం ప్రజలపై పడకుండా పౌరసరఫరాల శాఖ తీసుకుంటున్న చర్యలపై చంద్రబాబు తన నివాస గృహంనుంచి అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌తో సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ధరలు పెరిగిన తరువాత తగ్గించే ప్రయత్నం చేయడం, రాయితీలు ఇవ్వడం కంటే, మూడు శాఖలు నిరంతర పర్యవేక్షణ ద్వారా ధరలు పెరుగుదలను ముందుగానే గ్రహించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ విషయంలో పౌరసరఫరాలు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు.ధరల నియంత్రణ, తాత్కాలికంగా,దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సిఎం చంద్రబాబు పలు సూచనలు అందజేసారు.ప్రస్తుతం రైతు బజార్లులో కౌంటర్ల ద్వారా చేపట్టిన అమ్మకాలపై సిఎం చంద్రబాబు సమీక్షించారు.రైతు బజార్లులో పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, టమాటా, ఉల్లిపాయల విక్రయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. వ్యాపారులు కూడా సహకరించేలా చూడాలి అధికారులు ఆదేశించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున గిడ్డంగులను అందుబాటులోకి తేవడం ద్వారా రైతులకు, వినియోగదారులకు న్యాయం చేయవచ్చని సిఎం >>2

# భారీ వర్షాలపై అప్రమత్తం

## హోంమంత్రి అనిత



ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అన్ని స్థాయిల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం,ప్రకృతి విపత్తుల నియంత్రణశాఖ మంత్రి అనిత వంగలపూడి హెచ్చరించారు.ఆమె ఆదివారం పోలీసు,రెవెన్యూ, ప్రకృతి విపత్తుల అధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతున్న నేపథ్యంలో 14,15,16 తేదిల్లో విస్తారంగా వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. తుఫాను వల్ల ముప్పు వాటిల్లకుండా చర్యలుతీసుకోవాలని మంత్రి అనిత అధికారులను అలెర్ట్ చేసారు.పోలీసు వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్‌లు ఏర్పాటు చేసి,అధికార యంత్రాంగం సిద్దంగా ఉండాలన్నారు. దక్షిణకోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లా ప్రాంతాలలో వర్షాలు కురవకున్నా గండ్లు పడే అవకాశాలు ఉన్న కాల్వలను గుర్తించి పర్యవేక్షించాలని >>2



## ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొ.జిఎన్ సాయిబాబా కన్నుమూత

### నేడు మృతదేహం ఆస్పత్రికి అప్పగింత

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్, ఉద్యమకారుడు, విద్యావేత్త, రచయిత >>4

## అత్త,కోడలిపై భర్తల ముందే గ్యాంగ్ రేప్

దసరా రోజున నల్లబొమ్మనపల్లిలో దారుణం

సిఎం, హోం మంత్రి సీరియస్

పోలీసుల అదుపులో నిందితులు

**హిందూపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలంలోని నల్లబొమ్మనపల్లిలో అత్తాకోడలిపై సామూహిక అత్యాచారం సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత వెంటనే స్పందిస్తూ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని రాయలసీమ రేంజ్ డిఐజి, ఎస్పిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పి రత్న నేతృత్వంలో నాలుగు స్పెషల్ టీంలు రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో సిసి పుటేజి ఆధారంగా నేరం జరిగిన >>2

# ఘన వైభవ విజయనగరం

## విద్యలకు కేంద్రంగా చరిత్రలో ప్రసిద్ధి

### ఘనంగా ప్రారంభమైన విజయనగర ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయనగరం అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యలనగరంగా వినుతికెక్కిన విజయనగరానికి చరిత్రలో సమున్నత స్థానం ఉందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుఅన్నారు. జిల్లా కేంద్రంలో విజయనగరం ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అయోధ్యా మైదానంలో జరిగిన ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి సభాపతి అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం ఉత్సవాల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్య, సాంస్కృతిక సేవలకు సకల ఆస్తులను ధారపోసిన విజయనగరం మహారాజుల త్యాగ నిరతిని కొనియాడారు. మన ప్రాంత వైభవాన్ని, మన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. విజయనగరం పైడిమాంబ అత్యంత శక్తివంతమైన తల్లి అని, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అని పేర్కొన్నారు. అనంతరం స్త్రీ,శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ అమ్మవారిఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడిమాంబ దయ రాష్ట్రంపై ఉందన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయనగరం ఉత్సవాల్లో భాగస్వామ్యులు కావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విజయనగరం ఊరంతా పండుగ వాతావరణం నెలకొందని చెబుతూ చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ ఉత్సవాల్లో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని కోరారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కాగా విజయనగరం ఉత్సవాల ప్రారంభ ర్యాలీ కన్నుల పండువుగా నిర్వహించారు. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ అయోధ్యా మైదానం వరకు సాగింది. కోలాటాలు, తప్పెట గుళ్ళు, బిందెల నృత్యం, కర్ర సాము, విచిత్ర వేషాలు, వివిధ జానపద కళా రూపాలు ఒంటెలు, గుర్రాలు, దేశ నాయకులు, కవులు, కళాకారులు, సాహితీ వేత్తలు, విద్యార్థులు, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతో సుమారు 55 బృందాలతో వేలాది మంది ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జిల్లా అధికారులు, ఆయా వేదికల ఇన్‌చార్జిలు, వివిధ పార్టీల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆదివారం విజయనగరంలో జరిగిన ఉత్సవాల్లో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు, చిత్రంలో అశోక్ గజపతిరాజు తదితరులు

## చంద్రబాబు నివాసంపై దాడికేసు సిఐడికి

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయయం, ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఇంటిపై గత ప్రభుత్వ హయంలో జరిగిన దాడి కేసులను రాష్ట్ర ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది.ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరి,తాడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కేసుల విచారణ జరుగుతుంది.

నిందితుల విచారణకు సహకరించనందువలన, ఇతర కారణాలతో కేసు దర్యాప్తు ఆలస్యమవుతుంది. ఈ క్రమంలో కేసును త్వరితగతిన విచారించేందుకు ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. విచారణ పైళ్ళను ఈ నెల 14 మంగళగిరి, తాడేపల్లి పోలీసులు సీఐడీకి అందజేస్తారు.2021 అక్టోబర్19న తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దాడి జరిగిందని టీడీపీ ఆరోపణ. వైకాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి, ఆళ్ళ రామకృష్ణారెడ్డి అనుచరులు దాడిచేసారని అభియోగం.చంద్రబాబు నివాసంపై మాజీ మంత్రి జోగి రమేష్,మాజీ ఎంపీ నందిగం సురేష్ సహా పలువురిపై కేసులు నమోదు చేసారు.నిందితుల్లో నందిగం సురేష్ తదితరులు పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసింది.

## భారీ వర్షాలతో రైలు మార్గాలపై గట్టి నిఘా

### విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైలు మార్గాలపై గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి, రైల్వే యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు ఆదేశించారు. తూర్పు మధ్య అరేబియా సముద్రం మీదుగా ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో నేటి నుంచి 17 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో రైల్వే శాఖ అప్రమత్తమై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లలో ప్రత్యేకంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తూ, పరిస్థితిని పర్యవేక్షిస్తు, అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, సిగ్నలింగ్, ఆపరేటింగ్, విద్యుత్, కమర్షియల్ సి అండ్ డబ్ల్యూ విభాగాల అధికారులు, సిబ్బంది వారివారి పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. ముఖ్యంగా రైలు మార్గాల నిర్వహణ విభాగం వర్షాలు కారణంగా రైలు పట్టాలపై, వంతెనలు, చెరువుల వద్ద ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక భారీ స్థాయిలో బస్తాలు, వస్తు సామాగ్రి, కాంట్రాక్టు కార్మికులతో సిద్ధం చేసుకోవాలని, ఒకేసారి భారీ వర్షం స్థాయి నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఎలాంటి పరిస్థితి, సమస్యలనైనా ఎదుర్కొనేందుకు రైల్వే అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే రైలు మార్గాల సమీపంలో ఉండే రిజర్వాయర్‌లను, కాలవలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మైనర్ ఇరిగేషన్, హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, రెడ్ క్రాస్, పోలీస్, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేయాలన్నారు.





శనివారం దసరా సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన రావణ దహనం వేడుకల్లో బాణాలు వదులుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# కృత్రిమ కొరత సృష్టిస్తే కొరడా

>> చంద్రబాబు అన్నారు. ధరల నియంత్రణ విషయంలో ఊరట కల్పించేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే ప్రజలు హర్షిస్తారని, ఆ స్థాయిలో అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశానికి అనుసరణగా జరిగిన మరో సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 70లక్షల టన్నుల మెట్రిక్ సామర్ధ్యం కలిగిన 108 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ రీచ్‌ల ద్వారా 80,000 మెట్రిక్ టన్నులు రోజు వారికి సరఫరాకు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రస్తుతమైతే అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రోజుకు 30వేల టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. దీనిని మరో 50వేల టన్నులకు పెంచే దిశలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెరుగైన ఇసుక బుకింగ్ సౌలభ్యానికి ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు రీచ్‌ల వద్ద నేరుగా రీచ్‌ల వద్ద నేరుగా బుకింగ్‌కు చేసేకునే అవకాశాలు కల్పించాలని అధికారులను కోరారు. తద్వారా ఆన్‌లైన్ పోర్టల్ నుంచి బుక్ చేసుకోలేని వారు నేరుగా ఇసుక రీచ్‌కు వెళ్లవచ్చునని ముఖ్యమంత్రి తెలిపారు. ఇసుక రీచ్‌లను డిస్ట్రిక్ లెవల్ శాండ్ కమిటీ ఎంపిక చేసిన ప్రైవేట్ ఎజెన్సీలు నిర్వహిస్తాని అధికారులు వివరించారు. ఈ ఏజెన్సీలను డిస్టిక్ లెవల్‌శాండ్ కమిటీ టెండర్ల ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తుందని అధికారులు తెలిపారు.

ర్యాంప్‌లఏర్పాటు రీచ్‌ల నిర్వహణ వీరు చూస్తారని సమావేశంలో అధికారులు సిఎం చంద్ర బాబుకు వివరించారు. ఇసుక రీచ్‌లోని ఇసుక స్టాక్ పాయింట్‌ను 24 గంటలు ఆపరేట్ చేయడా నికి వారిని అనుమతిస్తామని తద్వారా నిరంతర సరఫరాను కొనసాగించ వచ్చునన్నారు. అయితే రీచ్ పాయిట్ వద్ద ఇసుక సరఫరా రేటు డీఎల్ఎస్‌సీ నిర్ణయించడానికి ఉండాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఇసుకను అక్రమంగా తరలించి, బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు ఉండాలన్నారు.

# 'పల్లె పండుగ'

>> ఉత్పన్నం కాదన్నారు. అక్టోబర్ 14వ తేదీ నుంచి ప్రతిపంచాయతీలో అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని అధికారులను గతంలోనే ఆదేశించారు. గ్రామ సభలలో ఆమోదించిన పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే పనుల ప్రారంభం గురించి ఈ సమావేశంలో చర్చించారు. 13326 పంచాయతీల్లోనూ ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని, ఆ మేరకు చేపట్టే పనులు పని దినాల వివరాలను అధికారులు తెలిపారు.

ఇక ఈ నెల 14వ తేదీ నుంచి వారం రోజులపాటు పనుల ప్రారంభాన్ని ఒక పండగలా చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. 20వ తేదీ వరకూ పంచాయతీల్లో పనుల ప్రారంభానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేసారు. ఫార్మ్‌పాండ్లు, గోకులాలు ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తం

>> ఆదేశించారు. ఏలూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి, పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు కూడా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. పిడుగులు పడి, వాగులు పొంగే అవకాశమున్నప్రాంతాల్లో, గొర్రెల కాపరులు, మత్స్యకారులు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఎస్డీఆర్ఎఫ్ శాఖలన్నీ సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రాణ ఆస్తి నష్టాలు కలుగకుండా నియంత్రించే చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగాన్ని విపత్తుల నిర్వహణ సంస్ధ అత్యవసర సహాయక చర్యలు కోసం అప్రమత్తం చేసింది. కంట్రోల్ రూమ్‌లోని టోల్‌ఫ్రీ నంబర్లు 1070, 112, 1800-425-0101ను సంప్రదించాలని సూచించింది.

హోంమంత్రి ఆదేశాలకు అనుగుణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. పొంగి పొర్లే వాగులు, కాలువలు, రోడ్లు, కల్వర్టులు, మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హోంమంత్రి అనిత వెల్లడించారు.



పశ్చిమ బెంగాల్ లోని సుక్నా మిలటరీ స్టేషన్‌లో దసరా సందర్భంగా ఆయుధ పూజలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# భర్తల ముందే గ్యాంగ్ రేప్

>> 24 గంటల్లోపే ఐదుగురు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి నగరానికి చెందిన కౌలుబజార్ నుండి కొన్ని నెలల క్రితం చిలమత్తూరు మండలంలో నిర్మాణంలో వున్న ఫ్యాక్టరీలో వాచ్‌మెన్‌గా పొట్టకూటి కోసం వలస వచ్చి చేరారు. ఈ నేపథ్యంలో హిందూపురం పట్టణానికి చెందిన నేర చరిత్ర కలిగిన దుండగులు, ముగ్గురు మైనర్లు ద్విచక్రవాహనాల్లో ఫ్యాక్టరీ ప్రాంతానికి వెళ్లి అత్తాకోడలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. తండ్రి, కొడుకుని చితకబాది చంపుతామని ఇద్దరు వ్యక్తులు బెదిరిస్తుండగా నలుగురు నిందితులు అత్తాకోడలిపై అత్యాచారం జరిపారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్లు చేసి నేరస్తులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశాలిచ్చారు. సమాచారం అందుకున్న ఎస్‌పి రత్న హుటావుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆరుగురు నిందితులు ఘటనలో పాల్గొనగా ఐదుగురు పోలీసుల అదుపులో వున్నారు. మరొక నిందితుని కోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సోమవారం హిందూపురంలో జిల్లా ఎస్‌పి మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితులను అరెస్ట్ వివరాలు వెల్లడించనున్నట్లు తెలిసింది. కాగా టిడిపి, వైసిపి మధ్య గ్యాంగ్‌రేప్ ఘటన విమర్శలు, ప్రతి విమర్శలకు దారి తీసింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డిఎ కూటమి హయాంలో ఆడవాళ్లకు రక్షణ లేదని గ్యాంగ్‌రేప్‌లు, హత్యలు పెచ్చురిల్లి పోయాయని జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషాశ్రీ, నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డిలు విమర్శించారు. దీనికి కౌంటర్‌గా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేరాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ఘాటుగా విమర్శించారు. కాగా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించేందుకు వైఎస్సార్సీ నాయకులకు పోలీసులు ఎంట్రీ ఇవ్వలేదు. మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్పలు మాత్రమే పరామర్శించారు. మహిళలైన తమకు బాధితుల పరామర్శకు ఎందుకు అనుమతి ఇవ్వడంలేదని వైఎస్సార్సీ అధ్యక్షురాలు ఉషశ్రీ, దీపిక వేణురెడ్డిలు డిఎస్‌పి మహేష్‌తో వాగ్వివాదానికి దిగారు. తదుపరి మీడియాతో మాట్లాడి వెళ్లిపోయారు.

# 16న కేబినెట్ భేటీ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రిమండలి ఈ నెల 16న సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వెలగపూడ రాష్ట్ర సచివాలయంలో 16వ తేదీ ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు 14వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు కేబినెట్ చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు సమర్పించాలని తెలియజేశారు. రతన్ టాటా మృతితో ఈ నెల 10వ తేదీన జరిగిన మంత్రిమండలి భేటీలో అజెండా వాయిదా పడింది. దీంతో కేబినెట్ నిర్వహణ తేదీని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మరో సారి ఖరారు చేశారు. ఈ భేటీలో చెత్తపన్ను రద్దు పీ-4 విధానం అమలు, ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ వంటి అంశాలపై చర్చించనున్నారు. అంతే కాకుండా స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు దేవాలయ పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులకు తప్పనిసరిగా చోటు కల్పించడం తదితర అంశాలపై క్యాబినెట్ చర్చించి ఆమోదం తెలపనున్నట్లుతెలుస్తోంది. అలానే రాజధాని అమరావతి నిర్మాణాలు, పోలవరం ప్రాజెక్టు పైనా క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.

# 17న రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

**విజయవాడ, అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణ ఇతిహాస రచయిత వాల్మీకి మహాశయుని జయంతిని ఈ నెల 17వ తేదిన రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 17నుంచి అన్ని జిల్లాల్లో అధికారికంగా వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. అదే రోజున అనంతపురంలో రాష్ట్ర స్ధాయి వాల్మీకి జయంతి వేడుకను నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు. బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత హాజరయ్యే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 14-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
ఏకాదశి ఉ.6.42, ద్వాదశి రా.3.42
శతభిష రా.12.42
వర్జ్యం : ఉ.9.24-10.52
దు.మ.12.25-1.12
(2) మ.2.46-3.33
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. రుణబాధలు ఎక్కువై చికాకుపెడతాయి.

**మిథునం:** అనవసర వివాదాలు పోతాయి. శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు.

**కర్కాటకం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకొంటారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. మంచికి వెళితే చెడు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

**కన్య :** బంధువుల నుండి ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలకు స్వల్పధనలాభం పొందుతారు.

**తుల :** కొన్ని అపవాదులు భరించాల్సి వుంటుంది. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైన ఆత్మస్థైర్యంతో అధిగమిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**కుంభం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** మాటకు విలువ పెరుగుతుంది. కొత్త విద్యలపట్ల ఆసక్తి చూపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 13/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 974410
2nd Prize Rs.7000/- 22044
3rd Prize Rs.3500/-
01199 11218 23087 25014 38674
49903 73820 85447 95384 97109
4th Prize Rs.200/-
0439 0578 1037 2578 2648
2714 3057 4031 4177 5542
5th Prize Rs.100/-
1463 1943 3913 5407 5571
6259 6826 7329 7811 9506
6th Prize Rs.50/-
0037 2724 4002 5732 7472 8917
0387 2838 4038 6168 7644 9038
0639 2916 4078 6263 7684 9371
0773 2929 4105 6271 7823 9402
0836 3079 4197 6331 7842 9428
1239 3111 4314 6446 7983 9456
1375 3116 4321 6517 8211 9480
1486 3289 4358 6537 8322 9501
1570 3373 4427 6611 8337 9588
1584 3467 4439 6616 8353 9608
1781 3476 4569 6664 8415 9653
1816 3500 4720 6689 8421 9677
2126 3528 4734 6842 8451 9743
2265 3606 4774 6844 8585 9802
2321 3816 4838 6946 8758 9986
2417 3906 5046 7203 8806
2469 3977 5426 7291 8902

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 770410
2nd Prize Rs.7000/- 22313
3rd Prize Rs.3500/-
16560 23016 30209 34759 36043
40444 46175 71211 91094 94788
4th Prize Rs.200/-
0359 3109 4240 4826 4867
5812 6003 7240 9348 9521
5th Prize Rs.100/-
0184 0747 1152 2645 3957
5379 5390 5573 6022 8648
6th Prize Rs.50/-
0134 2073 3598 5006 6543 8637
0152 2141 3642 5026 6967 8759
0586 2302 3649 5124 6971 8772
0673 2309 3657 5158 7051 8903
0905 2338 3722 5159 7243 9127
0990 2470 3772 5257 7297 9253
1035 2849 3782 5273 7367 9255
1341 2890 3856 5290 7524 9400
1371 3003 4224 5480 7821 9452
1494 3012 4289 5582 7843 9662
1546 3103 4358 5792 7896 9720
1570 3227 4360 6045 8080 9787
1644 3249 4520 6110 8154 9831
1841 3366 4536 6122 8204 9879
1892 3418 4854 6249 8296 9970
1929 3524 4858 6257 8321
2007 3573 4973 6323 8492

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 556266
2nd Prize Rs.7000/- 92054
3rd Prize Rs.3500/-
05936 27303 34044 37741 44275
47539 70130 81493 92558 94760
4th Prize Rs.200/-
1347 3389 3929 5420 6188
7185 8214 8872 9583 9825
5th Prize Rs.100/-
0716 1088 3467 5318 6916
7450 7753 8480 9308 9360
6th Prize Rs.50/-
0099 1392 3141 5671 7397 8628
0110 1411 3397 5820 7518 8780
0166 1446 3442 5985 7572 8799
0639 1469 3901 6043 7586 9175
0671 1645 3934 6096 7907 9220
0687 1949 4418 6177 7993 9251
0843 2004 4455 6315 8097 9333
0844 2028 4477 6339 8137 9351
0905 2085 4729 6438 8215 9523
0996 2445 4830 6459 8223 9644
1000 2539 4999 6485 8249 9682
1024 2566 5086 6629 8309 9858
1028 2623 5256 6764 8401 9915
1054 2718 5294 6796 8463 9928
1089 2861 5565 6800 8559 9946
1103 2879 5575 7193 8576
1229 2886 5644 7320 8589

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 945612
2nd Prize Rs.7000/- 13459
3rd Prize Rs.3500/-
05773 23415 58088 62745 65163
72298 74925 84308 90810 95452
4th Prize Rs.200/-
0587 0991 2185 3609 3664
5146 5236 5988 7392 9487
5th Prize Rs.100/-
0094 0164 1499 2339 5257
5614 6108 8336 9261 9970
6th Prize Rs.50/-
0016 1728 3465 5456 6617 8089
0082 1821 3640 5457 6671 8249
0199 1823 3690 5469 6789 8380
0462 1916 3781 5898 6870 8544
0659 2021 3831 5931 6933 8707
0813 2053 3836 5986 6972 8894
0901 2069 3925 6022 7241 8983
0929 2196 3959 6089 7467 9004
0995 2353 4745 6134 7496 9156
1028 2468 4853 6193 7515 9211
1117 2491 4939 6197 7614 9297
1209 2616 4941 6201 7708 9422
1296 2673 5133 6328 7713 9631
1300 2797 5164 6346 7733 9731
1341 2904 5334 6354 7854 9738
1578 3046 5353 6401 7871
1724 3066 5354 6545 7916

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 22171
3rd Prize Rs.3500/-
03455 24075 25920 37308 48350
48370 49120 81267 83891 90233
4th Prize Rs.200/-
0143 0185 2381 3297 4711
5761 6179 6243 7714 8372
5th Prize Rs.100/-
1989 2080 3151 4796 4930
6333 6787 7113 7886 9877
6th Prize Rs.50/-
0567 1867 2883 5340 6832 8607
0697 1877 3089 5401 6963 8719
0712 1895 3118 5416 7005 8780
0754 2009 3289 5577 7240 9160
0899 2024 3601 5689 7244 9194
1146 2041 3720 5794 7281 9293
1207 2048 3807 5800 7374 9397
1222 2103 4114 5845 7509 9511
1277 2246 4204 5847 7549 9578
1402 2311 4528 5984 7805 9811
1468 2523 4732 6022 7922
1478 2530 4799 6134 8054

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 236945
2nd Prize Rs.7000/- 34970
3rd Prize Rs.3500/-
02654 03489 20373 20801 29073
30180 54165 58357 68446 94113
4th Prize Rs.200/-
0256 0452 0466 1369 6181
8194 8214 8283 8652 9113
5th Prize Rs.100/-
0004 0348 0963 3783 4293
6100 8677 8773 9567 9923
6th Prize Rs.50/-
0273 1728 3481 5454 7118 8687
0286 1731 3553 5477 7252 8712
0292 1998 3581 5490 7253 8788
0334 2007 3701 5729 7294 9088
0391 2171 4041 5852 7355 9180
0410 2277 4220 6072 7774 9375
0488 2313 4275 6469 7894 9669
0726 2383 4623 6532 8138 9704
0841 2614 4748 6595 8142 9860
0998 2729 4788 6613 8318 9975
1067 2846 4826 6788 8395
1108 3014 5007 6826 8422

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 825430
2nd Prize Rs.7000/- 36099
3rd Prize Rs.3500/-
09879 21951 30964 31711 53525
63101 66520 70140 70725 71697
4th Prize Rs.200/-
0544 1279 1873 2022 2266
3156 3334 4730 6964 8965
5th Prize Rs.100/-
0264 1250 1446 4816 6494
6888 7119 7858 8041 9197
6th Prize Rs.50/-
0787 2485 4358 5585 7063 9162
0957 2563 4409 5614 7113 9224
1028 2578 4417 5668 7182 9233
1056 2583 4478 5709 7375 9349
1071 2951 4482 5751 7387 9353
1299 2972 4661 5988 7581 9637
1431 3096 4701 6032 7624 9689
1510 3339 4750 6282 7668 9785
1520 3344 4752 6368 7669 9929
1616 3529 4757 6382 8070 9976
1653 3540 4848 6553 8120
1796 3660 4907 6611 8262

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 356427
2nd Prize Rs.7000/- 85443
3rd Prize Rs.3500/-
00434 04441 23292 25824 34114
40309 48395 59601 76824 92446
4th Prize Rs.200/-
0560 2994 3126 4089 4197
5794 7727 7999 9007 9680
5th Prize Rs.100/-
0677 1154 1298 2950 5911
6597 7058 7370 9385 9908
6th Prize Rs.50/-
0264 2683 4368 5938 7664 9178
0410 2729 4468 6220 7723 9182
0562 2787 4541 6222 7777 9226
0570 3131 4770 6323 7791 9366
0885 3272 4790 6340 7836 9480
0956 3288 4816 6413 8015 9532
1093 3329 4924 6462 8219 9590
1270 3433 5024 6623 8322 9715
1400 3529 5151 6747 8402 9736
1840 3672 5227 6952 8412 9792
2112 3717 5335 7005 8480
2120 3778 5336 7108 8517

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 492583
2nd Prize Rs.7000/- 42867
3rd Prize Rs.3500/-
09700 19546 19853 20093 23601
63204 66384 68597 91895 98304
4th Prize Rs.200/-
0313 0799 0858 1318 1373
3354 3514 4767 6206 8217
5th Prize Rs.100/-
3451 4091 4146 4327 4566
5509 6294 7304 7759 8220
6th Prize Rs.50/-

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 165299
2nd Prize Rs.7000/- 45508
3rd Prize Rs.3500/-
16500 37783 39121 46527 65042
67549 75843 76311 80190 93854
4th Prize Rs.200/-
1196 1889 2808 3426 4247
6720 8069 8597 9907 9943
5th Prize Rs.100/-
0242 0944 1878 2662 3952
4344 4762 8491 9007 9862
6th Prize Rs.50/-

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 685145
2nd Prize Rs.7000/- 84370
3rd Prize Rs.3500/-
13645 24676 31330 43211 58054
61337 68723 72303 75573 94366
4th Prize Rs.200/-
0946 1752 4164 4693 4889
5654 5944 6599 7429 7665
5th Prize Rs.100/-
0519 1264 1643 2243 3741
3746 5599 6722 7592 8749
6th Prize Rs.50/-

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 795514
2nd Prize Rs.7000/- 79535
3rd Prize Rs.3500/-
16749 21321 35883 49704 64320
74135 88765 89233 93491 96435
4th Prize Rs.200/-
2109 3063 4352 4465 4511
6223 7348 8845 9496 9926
5th Prize Rs.100/-
0624 1034 3217 4309 5336
8216 8378 8730 9750 9879
6th Prize Rs.50/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 12/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 444255
2nd Prize Rs.7000/- 15318
3rd Prize Rs.3500/-
08118 15808 32599 35893 52567
56670 59418 83544 86704 97874
4th Prize Rs.200/-
0203 0639 1065 1353 4194
4978 5459 5636 5648 7599
5th Prize Rs.100/-
1247 1787 2390 2404 4432
4964 5383 5626 8293 9924
6th Prize Rs.50/-
0078 1243 2633 5103 6709 8356
0152 1431 2827 5106 6861 8447
0245 1495 2873 5164 6882 8760
0280 1570 3074 5214 6951 8808
0323 1577 3283 5224 7003 8848
0441 1621 3384 5317 7653 8902
0463 1654 3471 5343 7714 9146
0534 1760 3568 5425 7725 9305
0599 1959 3628 5463 7742 9319
0615 2008 3975 5528 7837 9473
0760 2036 4035 5555 7864 9607
0855 2038 4292 5643 7868 9662
0915 2424 4335 5916 7952 9719
1000 2426 4352 5969 8017 9729
1066 2439 4413 6149 8139 9791
1099 2507 4703 6415 8297
1196 2620 4749 6559 8317

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 054563
2nd Prize Rs.7000/- 78859
3rd Prize Rs.3500/-
07792 29573 32541 52113 53524
71048 72833 87312 87675 99412
4th Prize Rs.200/-
0075 1028 2258 5884 5998
6950 7640 7998 8160 8966
5th Prize Rs.100/-
0386 0979 3593 3648 6493
6948 7381 7590 8118 8978
6th Prize Rs.50/-
0214 1672 2840 4888 6735 8560
0228 1856 3032 5023 6780 8771
0273 1904 3074 5088 6880 8846
0282 1905 3183 5197 6900 8855
0389 1906 3250 5274 7046 8862
0517 1976 3291 5573 7228 8927
0606 1984 3408 5625 7229 8933
0653 2143 3419 5644 7299 9034
0723 2152 3514 5771 7342 9038
0749 2177 3715 6117 7423 9116
0851 2283 3752 6217 7553 9124
1008 2433 3753 6256 7696 9259
1030 2443 3815 6285 7774 9285
1160 2522 3922 6553 8026 9319
1433 2546 3983 6557 8111 9598
1480 2745 4428 6663 8485
1625 2749 4837 6714 8534

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 957258
2nd Prize Rs.7000/- 60585
3rd Prize Rs.3500/-
12135 22472 28448 38200 56726
58015 59780 61505 65619 66300
4th Prize Rs.200/-
0135 1602 1751 3198 3369
4240 5560 6631 7172 8180
5th Prize Rs.100/-
0116 0375 0765 2584 3543
5769 6728 8395 8876 9723
6th Prize Rs.50/-
0097 1972 3494 4537 6435 8292
0105 2152 3500 4581 6439 8457
0265 2196 3559 4664 6565 8663
0269 2241 3597 4723 6569 8761
0704 2293 3739 4841 6585 8888
0930 2312 3799 4875 6610 8918
0996 2402 3832 5088 7224 8924
1052 2498 3873 5098 7253 8936
1084 2553 3888 5187 7369 9015
1115 2580 3951 5302 7399 9430
1125 2618 4075 5309 7575 9559
1200 2623 4157 5687 7620 9569
1381 2750 4232 5712 7713 9606
1424 2821 4323 6123 7726 9715
1498 2848 4365 6195 8084 9962
1527 2910 4379 6234 8154
1553 3281 4535 6257 8234

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 138152
2nd Prize Rs.7000/- 12110
3rd Prize Rs.3500/-
06627 29429 31350 43291 53851
77475 79749 91460 94649 97317
4th Prize Rs.200/-
1255 1698 3943 4248 4925
5798 6237 6756 6810 9260
5th Prize Rs.100/-
1139 1580 1784 3711 3801
5795 6470 8620 8868 8883
6th Prize Rs.50/-
0108 1887 4184 5157 6586 8231
0168 1890 4226 5185 6635 8358
0196 1893 4234 5187 6683 8803
0247 2011 4295 5228 6691 9016
0355 2016 4338 5247 6941 9083
0429 2150 4416 5259 7083 9214
0798 2289 4527 5350 7094 9281
0981 2898 4667 5541 7149 9316
1028 2936 4767 5620 7303 9383
1082 2943 4771 5648 7407 9395
1097 3452 4820 5736 7701 9448
1273 3475 4890 5889 7815 9521
1500 3493 4928 5924 7863 9762
1560 3568 4942 5953 8062 9869
1561 3699 4996 6070 8171 9952
1640 3848 5075 6272 8181
1754 3945 5100 6486 8183

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 062192
2nd Prize Rs.7000/- 16174
3rd Prize Rs.3500/-
03596 10134 19912 26341 52287
54853 75307 88770 95605 96439
4th Prize Rs.200/-
0454 1340 2345 2707 3237
4004 4659 5316 5496 6871
5th Prize Rs.100/-
0864 1982 2399 2477 2757
3806 4061 6318 7680 9212
6th Prize Rs.50/-
0634 2005 3475 5395 7255 8744
0640 2144 3511 5508 7275 8775
0649 2467 3797 5697 7280 9132
0780 2513 3830 5708 7396 9194
0833 2539 3891 5812 7455 9319
0835 2703 3929 5842 7594 9404
1173 2764 3989 6045 7610 9451
1316 2811 4108 6051 7819 9620
1331 2842 4157 6061 7961 9847
1358 3068 4226 6070 7987 9941
1399 3233 4486 6156 8185
1424 3275 4675 6172 8264

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 193683
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
01515 22081 24382 26300 37801
44183 54521 58581 88623 89850
4th Prize Rs.200/-
2918 3481 3766 3955 4775
4872 5270 6430 7290 9163
5th Prize Rs.100/-
1238 1890 2149 2160 2699
3711 4053 5822 6917 9859
6th Prize Rs.50/-
0824 2953 4142 5166 6783 9027
1164 3191 4171 5399 7125 9146
1241 3263 4174 5425 7181 9169
1265 3274 4330 5437 7309 9170
1295 3388 4427 5445 7460 9208
1360 3415 4487 5607 7486 9398
1407 3418 4524 5649 7559 9441
1615 3476 4572 5874 7709 9644
1690 3480 4700 5907 7883 9748
1758 3552 4739 6087 8056 9974
1989 3672 4749 6099 8152
2042 3797 4768 6152 8690

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 277749
2nd Prize Rs.7000/- 91266
3rd Prize Rs.3500/-
10319 22425 36161 38602 47346
47844 60547 68928 83075 98476
4th Prize Rs.200/-
1317 1708 2088 4269 6925
6970 7958 8107 9108 9399
5th Prize Rs.100/-
0715 1425 1872 2525 2783
3065 7754 8021 8551 9280
6th Prize Rs.50/-
1090 3400 4972 6519 7788 9150
1228 3461 5019 6677 7857 9225
1257 3488 5028 6702 7897 9334
1681 3674 5142 6752 7927 9414
1698 3893 5211 6764 8161 9442
1703 4000 5294 6791 8189 9535
1798 4110 5357 6868 8347 9552
1891 4408 5437 6903 8356 9660
2231 4424 5614 7004 8404 9702
2283 4433 5741 7298 8635 9779
2426 4449 5745 7373 8731
2533 4481 5787 7420 8957

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 743312
2nd Prize Rs.7000/- 76841
3rd Prize Rs.3500/-
03457 11853 26641 30168 42447
44179 65230 69183 71719 75996
4th Prize Rs.200/-
0288 0659 0712 4288 4575
4989 7903 8528 8815 9975
5th Prize Rs.100/-
0389 0995 1633 2610 2755
4321 4578 8070 8493 9951
6th Prize Rs.50/-
0691 2899 4595 6514 7852 8663
0720 2925 4769 6593 7896 8711
1038 3040 4909 6783 8020 8852
1373 3146 5049 6845 8074 8883
1399 3438 5135 6920 8089 9008
1417 3550 5436 6934 8098 9020
1613 3622 5726 6957 8127 9113
1624 3923 5988 6966 8146 9153
1848 3976 6019 7029 8178 9471
1920 4012 6079 7119 8225 9541
1936 4092 6085 7307 8241
2268 4112 6095 7341 8273

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 487994
2nd Prize Rs.7000/- 46705
3rd Prize Rs.3500/-
05224 17906 26201 41669 44894
45049 55234 55800 91401 97736
4th Prize Rs.200/-
0139 0490 1231 1624 3094
3715 4423 8603 8765 9252
5th Prize Rs.100/-
2095 3152 3577 5576 6446
6514 6541 7370 9948 9956
6th Prize Rs.50/-

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 386699
2nd Prize Rs.7000/- 04562
3rd Prize Rs.3500/-
17502 17677 26364 29377 31599
45465 58403 58535 70665 70702
4th Prize Rs.200/-
0102 0835 2467 4192 4754
5125 6669 8733 8966 9976
5th Prize Rs.100/-
0775 1113 3420 4174 5665
6694 7791 7966 8842 8922
6th Prize Rs.50/-

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 527908
2nd Prize Rs.7000/- 83270
3rd Prize Rs.3500/-
13527 24474 39505 47619 51937
66885 69621 75634 89064 96310
4th Prize Rs.200/-
0218 1207 3373 4230 5013
5051 8824 9602 9784 9928
5th Prize Rs.100/-
0158 0432 1208 3231 5571
6252 7001 7250 8157 9506
6th Prize Rs.50/-

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 494376
2nd Prize Rs.7000/- 34343
3rd Prize Rs.3500/-
12663 24679 39652 44044 53203
61149 74591 81246 85639 94699
4th Prize Rs.200/-
0382 0446 2207 2666 3324
3613 4545 6350 6499 8248
5th Prize Rs.100/-
1778 4753 4755 4777 6327
7339 8182 8332 8564 9925
6th Prize Rs.50/-

14-10Pg3exHMNWJQEGR.qxdo:p:14-10Pg3exHMNWJQEGR.qxd 1/1/02 7:16 AM Page 1



# శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం



## సామాన్య భక్తులకు పెద్ద పీట
## సౌకర్యవంతంగా శ్రీవారి మూలమూర్తి, వాహన సేవల దర్శనం
## దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై భక్తుల సంతృప్తి
## టిటిడి ఇఒ జె. శ్యామలరావు

**తిరుమల, అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించినట్లు సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందించినట్లు టిటిడి ఈవో జె.శ్యామల రావు చెప్పారు. టిటిడి సిబ్బంది సంయమనంతో ప్రణాళిక బద్ధంగా, సీనియర్ అధికారులు పర్యవేక్షణలో సేవలందించారని తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఏర్పాటు చేసిన సౌకర్యంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంచయ్య చౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో అక్టోబర్ 4 నుండి 11వ తేదీ వరకు శ్రీ వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 4వ తేదిన శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అక్టోబర్ 5వ తేది పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున రూ. 13.45 కోట్లతో నూతనంగా నిర్మించిన వకుళమాత వంటశాలను ప్రారంభించారు. ఆరు లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 15 లక్షల మంది భక్తులు శ్రీవారి వాహన సేవలు వీక్షించారన్నారు. గరుడ సేవలో 82043 మంది దర్శించుకున్నారు. గరుడసేవలో దాదాపు 3.5లక్షల మంది భక్తులు పాల్గొన్నారు. ఏడు లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ విక్రయించిన మొత్తం లడ్డూలు 30 లక్షలు, హుండీ కానుకలు 26 కోట్ల రూపాయిలు, తలనీలాలు సమర్పించుకున్న భక్తుల సంఖ్య 2.6 లక్షల మంది, భక్తులకు 32713 గదులు కేటాయించామన్నారు. బ్రహ్మోత్సవాల్లో 475 లక్షల గ్యాలన్ల నీటి వినియోగం చేసామన్నారు. కల్యాణవేదిక వద్ద వివిధ విభాగాల ద్వారా ఏర్పాటు చేసిన ఫల పుష్ప ప్రదర్శన నాడు నేడు కాన్సెప్ట్‌తో ఫోటో ఎగ్జిబిషన్, అటవీ, శిల్ప కళాశాలలచే ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. తిరుమలలో పలు ప్రాంతాల్లో దేవతామూర్తులు విద్యుత్ కటౌట్లతో పాటు 32 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసామన్నారు. ఇందులో నాలుగు మాడ వీధులలో 23, ప్రధాన కూడళ్లలో 9 ప్రత్యేకంగా తిరుపతిలో 7 డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల 8 రోజుల్లో 26 లక్షల భోజనాలు, అల్పాహారం అందించడమైందన్నారు. గరుడసేవ రోజు 8.71 లక్షల మందికి అన్నప్రసాదాలు, అల్పాహారం, 3.47 లక్షల మందికి టి, కాఫి, పాలు, బాదం పాలు, 4 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 4 లక్షల తాగునీరు బాటిళ్ళు, స్నాక్స్‌గా సున్నుండలు, బిస్కెట్లు అందించారు. సుమారు 45 మంది డాక్టర్లు, 60 మంది పారామెడికల్ సిబ్బందిని, 13 అంబులెన్సులు వినియోగించడమైంది. 68 వేల మందికి పైగా భక్తులు వైద్య సేవలు నిర్వహించారు. తిరుమలలో మెరుగైన పారిశుద్ధ్యం కోసం 1365 మంది సిబ్బంది గరుడ సేవ రోజు అదనంగా 600 మంది సిబ్బంది ఏర్పాటు చేసామన్నారు. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 18 రాష్ట్రాల నుండి వచ్చిన 261 కళాబృందాల్లో 6884 మంది కళాకారులు కళారూపాలను ప్రదర్శించారు. వాహన సేవలతో పాటు తిరుమల తిరుపతిలో ప్రదర్శించిన కళాకృతులు విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు ఎంతో సంతోషించారు. శ్రీవారి ఆలయంతో పాటు పలు కూడళ్ళు, అతిథి గృహాల వద్ద శోభాయమానంగా పుష్పాల అలంకరణలు, పుష్ప ప్రదర్శన నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 40 టన్నులు పుష్పాలు, 3.50 లక్షల కట్ ఫ్లవర్స్, 80 వేల సీజనల్ ఫ్లవర్స్ వినియోగించారు. రాంభగీచా 2లో మీడియా సెంటర్, కల్యాణ వేదిక వద్ద నాడు - నేడు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దాదాపు 7 రాష్ట్రాల నుండి విచ్చేసిన 4 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు నిర్వహించారు. గతంలో ఉన్న 5 సమాచార కేంద్రాలతో పాటు తిరుమలలో మరో 5 సమాచార కేంద్రాలు, తిరుపతిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా భక్తులకు విరివిగా సమాచారం ఇచ్చేందుకు శ్రీవారి సేవకుల సహకారంతో దాదాపు 11 ప్రాంతాలలో మే ఐ హెల్ప్ యు కౌంటర్లను నిర్వహించామన్నారు. టిటిడి కాల్ సెంటర్, కమాండ్ కంట్రోల్ సెంటర్, సమాచార కేంద్రాలు, మీడియా, శ్రీవారి సేవకుల ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించామన్నారు. తిరుమలలో భక్తులను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ఉచితంగా రవాణా చేసేందుకు 14 ధర్మ రథాలను ఏర్పాటు చేశామన్నారు. 9.53 లక్షల మంది ఎపిఎస్ఆర్‌టిసి ద్వారా తిరుమలకు రాకపోకలు సాగించారన్నారు. గరుడు సేవలో ఆర్‌టిసి బస్సులు తిరుపతి నుంచి తిరుమలకు 2764 ట్రిప్పుల్లో 97402 మంది భక్తులను చేరవేశాయి. తిరుమల నుంచి తిరుపతికి 2711 ట్రిప్పుల్లో 89181 మంది భక్తులను చేరవేశాయి. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో పాలుపంచుకున్న అర్చక స్వాములు, అధికారులు, సిబ్బంది, కళాకారులు, శ్రీవారి సేవకులు, ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు తెలియ జేస్తున్నానన్నారు. అలాగే బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని విధాలా సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్‌టిసి, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలియజేసారు. బ్రహ్మోత్సవాల వైభవాన్ని భక్తులకు చేరవ చేసిన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల సమాచారం




### శ్రీ వారి సేవలో వసుంధర, జస్టిస్ జ్యోతిర్మయి

**తిరుమల, అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని ఆదివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సినీ నటుడు, ఎంఎల్ఏ బాలకృష్ణ భార్య వసుంధర, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి విఐపి బ్రేక్‌లో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. టి టిడి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# విదేశీ మద్యం బాటిళ్ల ధరలపై ప్రభుత్వం చట్ట సవరణ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా రెండురోజుల్లో ప్రైవేటు మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి. రాష్ట్రంలో మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ద్వారా సుమారు 17వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వచ్చింది.నూతనంగా ప్రైవేటు వైన్ షాపులు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో దేశంలో తయారయ్యే విదేశీ మద్యం బాటిళ్లకు సంబంధించి ఎమ్మార్పీ ధరలపై ఏపీ ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఈ మేరకు అదనపు ప్రివిలేజ్ ఫీజు విధిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కాకుండా తదుపరి పది రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. దీంతో ఎమ్మార్పీ ధర రూ.150.50 లకు పైగా ఉంటే రూ.160 కి పెంచేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉండనుంది. రాష్ట్ర గవర్నర్ ఆమోదం మేరకు ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# వరద విపత్తును ఎదుర్కోవడంలో స్టార్టప్ సంస్థలది కీలక పాత్ర: మంత్రి లోకేశ్



**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అంకురాలతో సాంకేతికతను ఏకీకృతం చేసి వరద బాధి తులకు సహాయం చేసినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. స్టార్టప్ ఆంధ్ర నినాదమే కాదు పరిపాలన విధానాన్ని మార్చే ప్రక్రియ అని తెలిపారు. ఇటీవల వచ్చిన వరద విపత్తును ఎదుర్కోవడంలో అంకుర సంస్థలు ఎంతో ఉపయోగపడ్డాయి.ఇదో నూతన అధ్యయనం. ఆయా సంస్థల సహాయంతో త్వరతగతిన బాధితుల గణన పరిహారం బదలీకి వీలు కలిగింది లోకేశ్ పేర్కొన్నారు.

# పండుగ పవిత్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత: సిఎం చంద్రబాబు




**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సంస్కృతి సంప్రదాయాల్లో పండగలు అంతర్భాగంగా ఉంటాయని వాటి పవిత్రత కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సూచించారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల విజయవంతంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన తితిదేకు అభినందనలు తెలిపారు. తిరుమలలో ఏటా 450 ఉత్సవాలు జరుగుతాయి. అన్నింటికంటే బ్రహోత్సవాలు ముఖ్య మైనయి. స్వామివారిని 6 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. వాహన సేవలకు 15 లక్షల మంది భక్తులు హాజరయ్యారు. గతంలో 16 లక్షల మందికి అన్నప్రసాదాలు అందించారు. ఈ ఏడాది 26 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. పండుగ విశిష్టత, వైభవం ఉట్టిపడేలా అద్భుత ఏర్పాట్లు చేశారు. లైట్లతో పాటు ప్రత్యేక డిజిటల్ వ్యవస్థ ఏర్పాటు చేశారు అని చంద్రబాబు తెలిపారు.

# ఎపి పన్నుల చీఫ్ కమిషనర్‌గా బాబు

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్‌గా బాబు.ఎ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ అదనపు బాధ్యతల నుంచి ఎంకే మీనాను రిలీవ్ చేస్తూ ఆదేశాలిచ్చింది.

# తిరుపతి జిల్లాకు పొంచి ఉన్న తుఫాను ముప్పు

## కలెక్టర్ హెచ్చరికలు, వీడియో కాన్ఫరెన్సులు

ఆదివారం కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలకు తుఫాను ప్రమాదం పొంచి ఉందని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యవహారిస్తామని ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ వీడియో కాన్ఫరెన్సుల ద్వారా హెచ్చరించారు.మూడు రోజుల పాటు అధికారిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు.డివిజన్, మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను రద్దు చేస్తున్నట్లు వివరించారు.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందని ఇది నైరుతి బంగాళాఖాతంలో సోమవారానికి అల్పపీడనంగా ఏర్పడుతుందని హెచ్చరించిన నేపధ్యంలో ప్రభుత్వం ఆదేశాలతో కలెక్టర్ మండల మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసారు.ఈ నెల 14 నుంచి 17 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతవరణ శాఖ హెచ్చరికలతో ఆదివారం సెలవు అయినా జిల్లా కలెక్టర్ రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సులను నిర్వహించారు. ప్రతి మండలంలో అధికారులు, గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపు నిచ్చారు. దాంతో అధికారులు సిబ్బందికి విధులను కేటాయించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొటానికి సిద్ధంగా ఉండాలని హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసి మానవ ప్రాణ,పశుప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టర్ వర్చువల్ విధానంలో సమాశమయ్యారు.

**తూర్పు మండలాల్లో అప్రమత్తత అవసరం:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, గూడూరు నియోజకవర్గాలు సముద్రానికి దగ్గరగా ఉండటంతో ఇక్కడ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునకకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల్లో సిల్టు తొల గించాలన్నారు. ఇక గ్రామ పంచాయతీలు కూడా పారిశుద్ధ్యం విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని అందులో 24గంటలూ అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు ఆయా అధికారులు ప్రణాళిక రూపొందించి విధులు కేటాయించి నిర్వహించేటట్లు చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్‌రూంలకు సంబంధించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఒక వేళ ఏదైనా ప్రాంతంలో ఇబ్బంది ఏర్పడితే లొతట్టు ప్రాంతాలు మునకకు గురయ్యే అవకాశం ఉంటే పునరావస కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా సిబ్బంది సెలవుల్లో ఉంటే వెంటనే రద్దు చేసి విధులకు హాజరగునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమయంలో రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ,మున్సిపల్ శాఖలు కీలకంగా పనిచేయాల్సి ఉందన్నారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎస్‌హెచ్‌ఓలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఇక పెట్రోల్ బంకుల్లో స్టాకు పుష్కలంగా ఉంచుకోవాలని సూచించారు. గ్యాస్ డీలర్లు లబ్దిదారులకుఅ వసరమైనంత సిలిండర్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో వర్షాల తరువాత జ్వరాలు, జలుబులు లేకుండా పారిశుద్ధ్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని క్లోరినేషన్, బ్లీచింగ్ చేపట్టాలని సూచించారు.

# క్రీడాకారుల ద్వారానే ఆయా ప్రాంతాలకు గుర్తింపు

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి :**



ఆదివారం విజ్జీ స్టేడియంలో క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

చిన్న చిన్న దేశాలు సైతం క్రీడల ద్వారా ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందాయని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక విజ్జీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్రా స్థాయి ఇన్విటేషన్ పోటీలను ఆయన ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ మాట్లాడుతూ మన దేశ పేరు ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసే శక్తి క్రీడాకారులకే ఉందన్నారు. క్రీడల ద్వారా మన ప్రాంతానికి, మన దేశానికి ఖ్యాతిని తీసుకురావడంతో పాటు క్రీడాకారులకు వ్యక్తిగత గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. 40 ఏళ్ళ క్రితం ఎంతో ముందు చూపుతో విజ్జీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వినియోగించుకుని క్రీడల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం కలుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల పట్ల ప్రోత్సహించాలని మంత్రి సూచించారు.

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్జీ స్టేడియంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. క్రీడాకారులకు ప్రభుత్వ విధంగా అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో 15 నుంచి ప్రజావేదిక కార్యక్రమం

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీప కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు వెల్లడించారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. పార్టీ శ్రేణులకు వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. 14వ తేదీన పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తారని ఈ నేపథ్యంలో ఆ రోజు ఎలాంటి గ్రీవెన్స్ ఉండదని స్పష్టం చేశారు. 15వ తేదీన మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ గన్ని వీరాంజనేయులు, 16న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్, 17న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీరామన రాజగోపాల్ తాతయ్య, 18న మంత్రి వంగలపూడి అనిత , టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 19న రాష్ట్ర మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 21న మంద్రి కొలుసు పార్థ సారథి, టీడీపీ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభా కర్ చౌదరి, 22న మంత్రి ఎస్.సవిత, టీడీపీ పార్లమెంటరీ పార్టీ ప్రెసిడెంట్ నెట్టెం రఘురాం, 23న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, 24న మంత్రి టీజీ భరత్ ఏపీటీడీసీ చైర్మన్‌క నూకసాని బాలాజీ, 25 న మంత్రి గొట్టిపాటి రవికుమార్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 26న మంత్రి అనగాని సత్యప్రసాద్ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్, 28న మండ్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప శ్రీనివాస రెడ్డి, 29న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఏపీహెచ్‌సీ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, 30న మంత్రి నిమ్మల రామానాయుడు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, 31న మంత్రి ఎన్ఎండి ఫరూక్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావులు పాల్గొంటారు.

# ముగిసిన మంగళగిరి కబడ్డీలీగ్ -2024 పోటీలు




**మంగళగిరి,అక్టోబరు 13,ప్రభాత వార్త :** విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో జరుగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు శనివారం రాత్రితో విజయవంతంగా ముగిసాయి.మంగళగిరి బిఎండబ్ల్యూ షోరూమ్ పక్కనగల మైదానంలో గత నాలుగురోజులుగా ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు ఆద్యంతం ఉత కంఠభరితంగా జరిగాయి.మొదటి రోజు నుంచి క్రీడాకారులు తమ ఆట తీరుతో, నైపుణ్యంతో క్రీడా ప్రేమికులను అలరించారు. ఉమ్మడి 13జిల్లాలనుండి 336మంది క్రీడా కారులు ఈ పోటీలకు హాజరయ్యారు. నాలు గోరోజు ముందుగా సెమీ ఫైనల్స్ నిర్వహించిన అనంతరం ఫైనల్స్ నిర్వహించారు.గెలుపొందిన విజేతలకు లైట్లు తీసేసి సెల్ ఫోన్ లైట్లతో వీక్షకులు అభినందనలు తెలిపారు.పురుషుల విభాగం ఫైనల్ మా య్చ్‌లో కృష్ణా జట్టుపై తూర్పు గోదావరి జట్టు 15-18తేడాతో గెల పొందింది.ద్వితీయ స్థానం కృష్ణ,తృతీయస్థానం గుంటూరు జట్లు కైవసం చేసుకున్నాయి.మహిళా విభాగం ఫైనల్ మా య్చ్‌లో కృష్ణా జట్టుపై విజయనగరం జట్టు 8-31తేడాతో గెలు పొందింది.ద్వితీయ స్థానం కృష్ణా,తృతీయస్థానం చిత్తూరు జట్లు కైవసం చేసుకున్నాయి. మహిళా,పురుషుల విభాగంలో కృష్ణాజిల్లా ద్వితీయ స్థానం కైవశం చేసుకుంది.గెలుపొందిన విజేతలకు టిడిపి,జనసేన,బిజెపి నాయకులు ట్రోఫీలు,నగదు బహుమతులు ప్రధానం చేశారు. మంత్రి లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్స్‌గా మురళీకృష్ణ యార్లగడ్డ వ్యవహరించారు.పురుషుల విభాగంలో ప్రధమ స్థానంలో నిలిచిన తూర్పు గోదావరి జట్టుకు నగదు బహుమతి కింద రూ.1లక్ష రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో అందజేశారు.ద్వితీయ స్థానం సాధించిన కృష్ణ జట్టుకు రూ.75వేలు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య సహకారంతో అందజేయగా, తృతీయస్థానం సాధించిన గుంటూరు జట్టుకు రూ.50వేల నగదు గద్దె శ్రీనివాసరావు జంపాల సుబ్బారావు సహకారంతో అందించారు. మంగళగిరిని క్రీడా హబ్‌గా చేయడంతోపాటు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించడమే మంత్రి లోకేష్ లక్ష్యమన్నారు. మంగళగిరిని దేశంలోనే అగ్రస్థానంలో ఉంచడానికి మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నట్లు నందం అబద్దయ్య, పోతినేని శ్రీను తదితరులు తెలిపారు.



నారీశక్తి విజయోత్సవంలో గిరిజన నృత్యం

# ఆధ్యాత్మిక శోభతో కృష్ణాతీరం

## ఆకట్టుకున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

## భక్తి పారవశ్యంతో తిలకించిన ప్రజలు

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌లో దసరా మహోత్సవాల సందర్భంగా నారీ శక్తి విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. నారీ శక్తి విజయోత్సవ ప్రాంగణం శనివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళా శక్తి ధ్వనించేలా ప్రాంగణమంతా సందడి నెలకొంది. కళాకారులు ప్రదర్శించిన వివిధ కళా రూపాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అబ్బురపరచాయి. గిరిజన వేషధారణతో డప్పులతో ప్రదర్శించిన కొమ్ము నృత్యం మహిళలను ఆకర్షించింది. కొండల్లో కోనల్లో జీవించే గిరిజనలు చేసే నృత్యాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించటం ప్రజలను ఆకట్టుకుంది.

వివిధ పండుగల్లో పోతురాజు వేషదారణతో ఎంతో భక్తి పారవ శ్యంతో ప్రదర్శించే పోతురాజుల విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. 15 మంది బృం దం ప్రదర్శించిన పోతురాజుల విన్యాసాలను ప్రజలు ఆసాంతం తిలకించారు. 15 మంది జానపద కళాకారులు జానపదడప్పు నృత్యాన్ని ప్రదర్శించారు. వివిధ భంగిమల్లో నృత్యం చేస్తూ పిరమిడ్ ఆకారంగా చేస్తూ జానపద పాటలు, భక్తి పాటలు పాడుతూ ప్రజలను రంజింపచేశారు. జానపద డప్పు వాయిద్యం వాయిస్తూ ప్రజలను ఆహ్లాదపరచారు.

వీరు ప్రదర్శించే ప్రదర్శనలు కూడా చాలా అద్భు తంగా ఉన్నాయని ఇక్కడికి వచ్చిన మహిళలు తెలియజేశారు. మహిళలు ప్రదర్శించిన బోనాలు కూడా ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నారీ విజయోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేశ్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, హోం మంత్రి వంగల పూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

THE KUPPAM RURAL ELECTRIC CO - OP. SOCIETY Ltd., KUPPAM
CHITTOOR DIST, ANDHRA PRADESH PIN-517425

"e" Procurement -Tender 1st Recall Notice

The KRECS Ltd., Kuppam, Chittoor Dist., A P intends to procure the Electrical Line materials, Transformers and Single phase meters **through "e" procurement.** The interested Bidders may visit and download the Bid Documents through **www.apeprocurement.gov.in from 15.10.2024, 23:00 Hrs.** For further details contact Ph.9440625616 & e-Mail: kuppamresco@yahoo.com

*Sd/- Project Engineer/Tech*



శ్రీకాళహస్తిలో అమ్మవారి పారువేట ఉత్సవంలో పాల్గొన్న ఇఓ చంద్రశేఖర్ ఆజాద్

## శ్రీకాళహస్తిలో ముగిసిన దసరా మహోత్సవాలు

**శ్రీకాళహస్తి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో గత పదిరోజులుగా నిర్వహించిన దసరా మహోత్సవాలు ముగిసాయి. శనివారం రాత్రి ఉత్సవాలు ముగియగా ఆ రోజు రాత్రి అమ్మవారి 'పారువేట ఉత్సవాన్ని' ఈ ఏడాది శోభాయాత్రగా నిర్వహించారు. మొదటి సారి పట్టణంలో ఉత్సవంతోపాటు ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ వారి సిబ్బందితో పాల్గొనటంతో ప్రజల ప్రసంశలందుకున్నారు. ఉత్సవాలకు ఈ ఏడాది ఆయన అత్యంత ప్రాధాన్యత కల్పించారు. కాగా ఆదివారం కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసి శాంతి అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు, ముత్యాలమ్మఆలయం, ఏడుగంగమ్మల ఆలయం, సంతమైదానంలోని అంకాళమ్మ ఆలయం, కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారు భాస్కరపేటలోని నల్లగంగమ్మల అమ్మవారు, ఉప్పువీధి, బజారువీధుల్లో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. కాగా వేదాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికాదేవి ఇక కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో విశేషా లంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. పారువేట ఉత్సవంలో ఇఓ చంద్రశేఖర్ ఆజాద్‌తో పాటు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ శ్రీహరి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌లు పాల్గొనటం ప్రత్యకంగా మారింది.



రణస్థలం సీహెచ్‌సీ ఆసుపత్రి, సర్వే చేస్తున్న శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేఖ

## రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సర్వే

### ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌పై ప్రశంసల వెల్లువ



**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 13 ప్రభాతవార్త :** డిగ్రీ కళాశాల మంజూరు కొరకు సుమారు 20ఏళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు. డిగ్రీ కళాశాల లేకపోవడం వలన ఈ నియోజవర్గానికి చెందిన విద్యార్థులంతా సుదూర ప్రాంతాలకు వెళ్లి విద్యాభాసం చేయాల్సి వస్తుంది. ఇలా ఎన్నో ఏళ్లుగా నియోజవర్గ ప్రజల కల త్వరలో సాకారం కానుంది. రణస్థలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేఖ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుతో కలిసి ఫీజుబిలిటీ సర్వే చేశారు. దింతో రణస్థలంలో డిగ్రీ కళశాల వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం కానుందని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు. అలాగే రణస్థలం సీహెచ్‌సీ ఆసుపత్రి 30పడకల ఆసుపత్రిగా సేవలందిస్తుంది. ఈ ఆసుపత్రి త్వరలో 100పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా సేవలందించేందుకు సిద్ధం కానుంది. సీహెచ్‌సీ ఆసుపత్రి ప్రాంతీయ ఆసుపత్రిగా గుర్తింపు పొందితే ఈ నియోజకవర్గ ప్రజలకే కాకుండా పక్క జిల్లా అయిన విజయనగరం జిల్లాలో కొన్ని మండలాల ప్రజలకు వైద్య సేవలు అందే అవకాశం ఉంది. ఇలా ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల చిరకాల కల నెరవేరుతుండటంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును నియోజకవర్గ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ఇఆర్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ నిత్యం ప్రజలతో ఆయన మమేకమై ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆయనపై అభినందనలు కురిపిస్తున్నారు. ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చందుకు ఆయన కృషి చేయడంతో పాటు ప్రతీ గ్రామాన్ని ఆయన సం దర్శించి సమస్యలను తెలుసుకొని అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## జగన్‌పై కోపాన్ని లడ్డూపై చూపించారు: సిపిఐ నారాయణ

**విజయవాడ అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌పై ఉన్న కోపాన్ని లడ్డూపై చూపించారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం రాజ్యాంగానికి విరుద్ధం రాజకీయంగా ఆర్ఎస్ఎస్‌కు ఉపయోగపడిందని తెలిపారు. మద్యంలో హోల్‌సేల్ లిక్కర్ మాఫియాగా జగన్ దోచుకున్నాడు ఇపుడు టీడీపీ, వైసీపీ సిండికేట్‌గా ఏర్పడి ఆరాచకం చేయబోతున్నారన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకూడదు. ప్రభుత్వం మారింది అప్పుడు నల్లగడ్డం, ఇపుడు తెల్లగడ్డం వచ్చిందని తెలిపారు. ప్రత్యేక హోదా గురించి చంద్రబాబు మాట్లాడకుండా సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉచిత ఇసుక ఎక్కడా దొరకడం లేదని విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతల అహంభవం వల్లే సులభంగా విజయం సాధించాల్సిన హర్యానాలో ఆ పార్టీ ఓడిపోయిందన్నారు. జాతీయ రహదారుల సర్వీస్ రోడ్డు కోసం రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. ఆ రైతులు తమ పొలాలకు వెళ్లకుండా రోడ్డుకు గోడ కడుతున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఏపీలో కూడమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలే అయింది చంద్రబాబు దగ్గర మాయలు, మంత్రాలు లేవు అపుడే కూటమి ప్రభుత్వం హడావిడి చేయడం కరెక్ట్ కాదని నారాయణ పేర్కొన్నారు.

## మద్యం టెండర్ దారులకు జెసి ప్రభాకర్‌రెడ్డి మాస్ వార్నింగ్



### మండలానికి 15 శాతం వాటా ఇవ్వాల్సిందే

### తాడిపత్రి అభివృద్ధే మా లక్ష్యం

**అనంతపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త బ్యూరో:** మాజీ మంత్రి, సీనియర్ నేత జేసి దివాకర్‌రెడ్డి సోదరుడైన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి మద్యం టెండర్ దారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దవడుగూరు మండలానికి చెందిన పలువురు మద్యం టెండర్‌దారులను హెచ్చరిస్తూ మాస్ వార్నింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం టెండర్ దక్కించుకున్న వారు ఎవరైనా 15పైసలు వాటా నిధులు ఆదాయంలో మండలానికి ఇవ్వాల్సిందే. ఇందుకు మేము ఎలాంటి పెట్టుబడి పెట్టం. 20పైసలు వాటా డబ్బులు జేసి ప్రభాకర్‌రెడ్డికి ఇవ్వాల్సిందే..ఇందుకైతే ఎంతనా పెట్టుబడి పెడతాం. ఇందుకు ఎన్ని కోట్లైనా పెట్టుబడి ఇస్తాం, ఇష్టానుసారం ఇతర నియోజకవర్గం వారు కూడా ఎట్లా టెం దర్లు దాఖలు చేస్తారు, రేయ్..ఊర్లు వదలాల్సిందే.. మీరో మేమో తేల్చుకుందామంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఒక వీడియో ద్వారా హెచ్చరికలు జారీ చేయడం చర్చనీ యాంశంగా మారింది.

**గతంలో ఇసుక సరఫరాలో కూడా జెసి మాస్ వార్నింగ్ :** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి కొద్ది నెలల క్రితం గుండెకు సంబంధించి హైదరాబాద్‌లో చికిత్సలు చేసుకుని వైద్యుల సూచనల మేరకు నెలన్నరపాటు హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకున్నారు. ఈ మధ్యనే హైదరాబాద్ నుంచి తాడిపత్రికి వచ్చారు. జేసి ప్రభాకర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఒకవైపు విశ్రాంతి తీసుకుంటూనే మరోవైపు రెండు వీడియోల ద్వారా ఇసుకను అక్రమంగా సరఫరా చేసే సొంత పార్టీలోని టిడిపి స్థానిక నాయకులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాడిపత్రి నియోజకవర్గంలో పెన్నా నది నుంచి ఎవరూ అక్రమంగా ఇసుకను తరలించరాదని, అలా తరలిస్తే చర్యలు తప్పవని జేసిబిలు, లారీలను సీజ్ చేయి స్తానని అప్పట్లో జేసి ప్రభాకర్‌రెడ్డి వీడియో సందేశం ద్వారా చేసి హెచ్చరికలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఈ విధంగా హెచ్చరికలు చేసినప్పటికీ ఇసుక అక్రమరవాణా జరుగుతుండటంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి తాడిపత్రి టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట స్థానిక పోలీసు అధికారుల చర్యలను నిరసిస్తూ ధర్నా చేసిన విషయం తెలిసిందే.

# బతికి ఉండగానే చంపేస్తారా?

### వైద్యులు, రక్షక భటుల నిర్లక్ష్యంతో నరకయాతన అనుభవించిన కుటుంబ సభ్యులు

### రెండు రోజుల తర్వాత బతికున్నాడని సమాచారం, నాలుగు రోజులైనా రోగికి సర్జరీ చేయని వైనం

**నెల్లూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త-వైద్యం:** ప్రమాదానికి గురై బతికున్నప్పటికి మనిషి మరణించినట్లు, రెండు రోజుల తర్వాత బతికున్నట్లు చెప్పి బాధితుడి కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిల్చిన సంఘటన పోలీసులు, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల జరిగింది. ఈ సంఘటన నెల్లూరులో చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే చేజర్ల మండలం మాముదూరుకి చెందిన రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం 41 ఏళ్ల షేక్ రఫీది. ఆయనకు భార్యతో పాటు 6వ తరగతి, 8వ తరగతి చదివే ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. కుటుంబ పోషణకై భార్య, బిడ్డలను సొంత గ్రామంలోనే వదిలి కొడవలూరు మండలం రాజుపాలెంలో దాబా హోటల్‌లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీ గురువారం సాయంకాలం గుర్తు తెలియని కారు ఆయనను డాబా సమీపంలో రోడ్డు దాటుతుండగా ఢీకొట్టింది. దీంతో ఆయన రోడ్డుపై పడిపోయాడు. స్థానికుల సమాచారం మేకు 108 ద్వారా నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. పోలీసులు వచ్చి పరిశీలించారు. బాధితుడి జేబులో ఉన్న ఫోన్ నెంబర్ల ఆధారంగా అదే రోజు బాధితుడు రఫీ మృతి చెందారని ఆయన భార్యకు సమాచారం ఇచ్చారు. డాక్టర్లు మృతదేహాన్ని మార్చ్యూరీకి తరలించారు. కొడవలూరు పోలీసులు తెలపడమే కాకుండా ఆయన ఫొటోను సైతం కుటుంబ సభ్యులకు వాట్సాప్ ద్వారా పంపించారు. దీంతో కన్నీరు మున్నీరై రఫీ భార్య తన తమ్ముడు ఇమ్రాన్‌భాషకు ఫోన్ చేసి సమాచారం తెలిపింది.



దూర ప్రాంతంలో జేసీబీ డ్రైవర్‌గా పని చేస్తున్న ఇమ్రాన్‌భాష శుక్రవారం మధ్యాహ్నానానికి కొడవలూరు పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. తన భావకు ఎలా యాక్సిడెంట్ అయిందని పోలీసులనుఅడిగి సమాచారం తెలుసుకున్నారు. పోలీసులు కేసును విచారిస్తున్నామని మీ భావ మృతదేహం మార్చ్యూరీలో ఉందని చెబుతూ ఇప్పటికే సమయం సాయంకాలం కావస్తుంది. ఇప్పుడు సెలవు రోజు, ఎవరు ఉండరు, శనివారం ఉదయం వెళ్లి మీ భావ మృతదేహాన్ని డాక్టర్ల ద్వారా తీసుకోవచ్చని తెలిపారు. దీంతో ఈ సమయంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లి ఏమి చేయలేమని భావించిన ఇమ్రాన్ తన భావ గ్రామం మామూదూరుకు వెళ్ళాడు. శనివారం ఉదయం అక్కడ అంత్యక్రియలు ఏర్పాటు చేయసాగారు. షామియానాలు తెప్పించారు. వాటిని వేసే క్రమంలో ఉన్నట్టుండి ఫోన్ వచ్చింది. రఫీ బ్రతికి ఉన్నాడని, కళ్లు తెరచాడని ఫోన్ ద్వారా సమాచారం ఉంది. క్షతగాత్రుడైన రఫీ భార్యతో పాటు ఆయన భావమరిది జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. రఫీ వార్డులోనే ఉన్నాడు. బ్రతికే ఉన్నాడు. అసలు మృతి చెందలేదు. మార్చ్యూరీకి తరలించలేదు. అయినా డాక్టర్, పోలీసుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందినట్లు మార్చ్యూరీకి తరలించినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడాన్ని కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేకపోయారు. రఫీను చూసిన భావ మరుదులు, భార్య ఒక్క సారిగా కంగుతిన్నారు. ఆయన భాగా మాట్లాడుతున్నాడు. బతికున్న మనిషిని చంపేస్తారా అంటూ ప్రశ్నిస్తున్నప్పటికి అక్కడున్న నర్సులు సమాధానం ఇవ్వలేదు. తమకు తెలియకుండా తప్పించుకున్నారు. పైగా ఆయన వచ్చినప్పుడు సీరియస్‌గా ఉన్నది. బ్రతుకుతాడనుకోలేదు. ఇప్పుడు వేగంగా కోలుకున్నాడని తెలుపుతూ తప్పించుకున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం, అరకొర వైద్యం క్షతగాత్రుడు రఫీకి గురువారం సాయంకాలం ప్రమాదం జరిగింది. అదే రోజు పెద్దాసుపత్రికి 108 ద్వారా పోలీసులు తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో ప్రాథమికంగా చికిత్స చేశారు. అనంతరం జనరల్ సర్జికల్ వార్డులోకి తరలించారు. శనివారం మాత్రమే ఎక్స్‌రే తీశారు. అప్పటి దాకా రెండు రోజుల పాటు ఆయనను పట్టించుకోలేదు. ఎక్స్‌రే చూసి కాలు తొడ జాయింట్ భాగంలో విరిగిపోయిందని డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా ఎముకలు, కీళ్ల విభాగానికి చెందిన కేసుగా మార్చుతామని చెప్పారు. ఆదివారం సాయంకాలా నికి సైతం మార్చలేదు. ఆ విభాగానికి ఆపరేషన్ చేయాలంటే ఎన్ని రోజులు ఆగాలి? కాలు తొడ జాయింట్ భాగంలో విరిగి నాలుగు రోజులు కావస్తున్నా ఆయనకు ఆపరేషన్ చేయలేదు. అటు జనరల్ సర్జరీ వారు పట్టించుకోలేదు. ఇటు కేసును ఆర్థోపెడిక్ విభాగానికి అప్పగించలేదు. దీంతో రోగి కదలలేక నరక యాతన అనుభవిస్తున్నాడు. వైద్యం కోసం ఆ నిరుపేద కుటుంబం ఎదురు చూస్తోంది. బతికున్న మనషిని లేరని చెప్పి తమ కుటుంబానికి ఎలాగు మానసిక క్షోభ మిగిల్చారని ఇకనైనా తమకు వేగంగా నాణ్యమైన వైద్యం అందించాలని ఆ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

**విచారణ చేయిస్తా:** డాక్టర్ సిద్దానాయక్, పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ బతికున్న మనిషిని మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పమన్నా చెప్పరు. ఎక్కడ లోపం జరిగిందో, కనుక్కుంటా, ఇప్పుడే తన దృష్టికి ఈ విషయం వచ్చింది. విచారణ చేయిస్తా ప్రమాదానికి గురైన వ్యక్తికి అత్యవసర విభాగంలో మంచి వైద్యం అందించాం. సత్వరమే పూర్తి స్థాయి వైద్యం అందించి రోగికి నయం చేయిస్తా. విచారణలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లు తేలితే వారిపై తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

## కనులపండువగా తెప్పోత్సవం

### ఎరుపెక్కిన బెజవాడ, దారులన్నీ ఇంద్రకీలాద్రివేపే



తెప్పోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు



నగరోత్సవంలో భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి అమ్మవార్లను తెప్పోత్సవానికి పల్లకిపై తీసుకెళుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి చివరి అంకం తెప్పోత్సవం శనివారం జరిగింది. ఆదిదంపతుల జలవిహారం కనుల పండువగా నిర్వహించారు. తెప్పోత్సవంలో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దసరా ఉత్సవాల్లో చివరిరోజైన విజయదశమి పర్వదినాన శనివారం జరిగిన పూర్ణాహుతి అనంతరం సాయంత్రం సంధ్యాకాలంలో నగర విహారం గా శ్రీ గంగా భవానీ సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లను పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవానికి పల్లకీపై తీస్కెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆసనాలపై వేంచేపు చేశారు. అనంతరం మేళ తాళాలు, మంగళవాయిద్యాలు , వేదమంత్ర పఠనాలనడుమ మూడుమార్లు కృష్ణానదిలో జల విహారం జరిగింది. భక్తుల జయజయధ్వనుల నడుమ చల్లని సాయంసంధ్యాకాలం జరిగిన ఈ తెప్పోత్సవంతో దసరా ఉత్సవాలు పరిపూర్ణ మయ్యాయి.

**పెరిగిన భవానీల రద్దీ:** ఇక దసరా ఉత్సవాలు ముగిసినప్పటికి భవానీల రద్దీ ఏమాత్రం తగ్గకపోగా పెరిగింది. అంతకంతకు పెరుగుతున్న భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు కమాండ్‌కంట్రోల్ రూంలో పరిస్థితిని అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు రద్దీ తగ్గించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలి వస్తున్న భవానీల రద్దీతో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. భవానీలకు ఎప్పటికప్పు మంచినీరు, వేడిపాలు అం దిస్తున్నారు. భోజనవసతి ఏర్పాటు చేస్తున్నారు. ఇక నూతనంగా నిర్మించిన కనకదుర్గాఫ్లైఓవర్ సైతం భవానీలతో నిండి పోవడంతో నగరమంతా ఎరుపు మయయింది. కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఎప్పటి కప్పుడు పరిస్థితిని సమీక్షిస్తు న్నారు.

**దుర్గమ్మవారికి రు.10లక్షల విలువైన బంగారు హారం:** దుర్గమ్మవారికి నెల్లూరు జిల్లాకుచెందిన పంకజ్‌రెడ్డి, సరిత దంపతులు రు.10లక్షల విలువైన బంగారు హారం శనివారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు.



భవానీల రద్దీతో నిండిన దుర్గమ్మ ఆలయం, క్యూలైన్లు



దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలకు పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రొ.జిఎన్ సాయిబాబా కన్నుమూత

జిఎన్ సాయిబాబా (54) హైదరాబాద్ నగరంలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంలో బాధపడుతున్నారు. అంతర్గత రక్తస్రావం, పొత్తికడుపులో వాపుతో బాధపడుతున్న ఆయనకు బిపి పడిపోయి ఎంత ప్రయత్నించినా కోలుకోలేకపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిబాబా మరణంలో ధాతృత్వాన్ని నిరూపించుకొంటూ రెండు కళ్లను ఎల్వీ ప్రసాద్, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రులకు సమర్పించారు. అభిమానుల సందర్శనార్థం మౌలాలిలోని నివాసంలో భౌతికకాయం ఉంచారు. సోమవారం భౌతికకాయాన్ని గాంధీ ఆస్పత్రికి ఇవ్వనున్నారు. నక్సల్స్‌లో సంబంధాలు, దేశంపై యుద్ధం చేస్తున్నారన్న ఆరోపణలతో 2014లో ఆయన్ను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. 2017లో గడ్చిరోలి సెషన్స్‌కోర్టు జీవతఖైదు విధించింది. సుమారు 9ఏళ్లు నాగపూర్ జైలులోనే శిక్ష అనుభవించి ఇటీవలే మార్చి 5న ముంబయ్ హైకోర్టు తీర్పుమేరకు నిర్దోషిగా విడుదలయ్యారు. జైలులో ఉన్న సమయంలోనే అనేక అనారోగ్య సమస్యలు ఎదు ర్కొన్నారు. రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా గుర్తింపు పొందదిన సాయిబాబా స్వస్థలం ఏపిలోని అమలాపురం. 1967లో ఒక పేద రైతు కుటుం బంలో జన్మించిన ఆయనకు చిన్నవయస్సులోనే పోలియోసోకి రెండుకాళ్లూ పూర్తిగా దెబ్బతిన్నాయి. వీల్‌ఛైర్‌కే పరిమితమైన సాయిబాబా ఢిల్లీ విశ్వ విద్యాలయం ఆంగ్ల ప్రొఫెసర్‌గా పనిచేశారు.

**సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

మానవహక్కుల ఉద్యమనాయకుడు ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా మరణం సమాజానికి తీరనిలోటు అన్నారు. సాంబశివరావు, రాష్ట్రసమితి సభ్యులు కలకొండ కాంతయ్య, అనిల్, టిపిఎఫ్ నాయకుడు రవిచంద్రలు ఆదివారం సాయంత్రం ఆయన సతీమణి వసంతను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. సాయిబాబా మరణించినా ఆయన స్ఫూర్తి సమాజాన్ని తట్టిలేపుతుందని, సమాజంపట్ల పూర్తి అవగాహన కలిగి చాలామందిని రాజకీయంగా చైతన్యపరిచారన్నారు. సాయిబాబాపై తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమని, ఆయన మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు.

**ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదు : తమిళనాడు సీఎం స్టాలిన్**

సాయిబాబా ఎన్ని సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించారని, తన స్వేచ్ఛకు, ఆరోగ్యానికి ముప్పువాటిల్లినా అవిశ్రాంతం పోరాడారని, పౌరహక్కుల పోరాటానికి తీరనిలోటని, హక్కులను కాపాడేందుకు చూపిన ధైర్యసాహసాలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు : సిపిఎం**

సాయిబాబా మృతిపట్ల సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈమేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటన విడుదల చేసూత కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా దేశద్రోహం నేరంమోపి 90శాతం అంగవైకల్యంతో ఉన్న సాయిబాబాను ఉపా చట్టంకింద సుదీర్ఘకాలం జైలులో నిర్బంధించిందని మండిపడ్డారు. భాజాపా విధానాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన సాయిబాబా దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల నేతగా, విద్యావేత్తగా పేరొందారని, ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోని పేర్కొన్నారు.

**సాయిబాబా అకాల మరణం బాధాకరం : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

ప్రజాహక్కుల ఉద్యమకారుడు జీఎన్.సాయిబాబా అకాల మరణం చాలా బాధాకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. దేశంలోని ప్రజా ఉద్యమాలకు సాయిబాబా మరణం తీరనిలోటని ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అత్యధిక అప్పుల్లో తెలంగాణ వాసులే టాప్ నంబరు 2లో ఆంధ్రప్రదేశ్

### నాబార్డు ఆల్ ఇండియా ఫైనాన్షియల్ సర్వే వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యధికంగా అప్పుల్లో ఉన్నది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులేనని నాబార్డ్ (నేషనల్ అగ్రికల్చర్, రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్) ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే వెల్లడించింది. మొదటి స్థానంలో తెలంగాణ ఉండగా, రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. ఇందులో తెలంగాణ 92 శాతం, ఆంధ్రప్రదేశ్ 86 శాతం కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి. ఈ మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన సర్వేలో వీటి వివరాలను వెల్లడించింది. తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,29,599 రూపాయల చొప్పున అప్పు ఉన్నట్లు పేర్కొంది. ఇదే నివేదికలో జాతీయ సగటు 90,372 రూపాయలుగా ఉంది. రాష్ట్రంలో అప్పుల్లో ఉన్న కుటుంబాల సంఖ్య 79 శాతం నుండి 92 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో జాతీయ సగటు 52 శాతంగా ఉంది. అలాగే తెలంగాణలో ఒక్కో కుటుంబంలో సగటు సభ్యుల సంఖ్య 3.8 నుండి 4.1 కి చేరినట్లు తెలిపింది.

ఇదే నాబార్డు 2016-17 సంవత్సరంలో విడుదల చేసిన సర్వేలో ఈ సంఖ్య 3.8గా ఉంది. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో అయితే 3.5 నుండి 3.7కు చేరింది. ఈ క్రమంలో జాతీయ సగటు 4.3గా ఉంది. కాగా వ్యవసాయ రుణాలు తీసుకున్న కుటుంబాలు 73 శాతం ఉండగా, అదే క్రమంలో జాతీయ సగటు 42 శాతంగా ఉంది. ఈ విషయంలో ఎపి, టిజి తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

## ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆర్థిక కష్టాల్లో విజయ డెయిరీ కొట్టుమిట్టాడుతోంది. ప్రధానంగా 246 కోట్ల రూపాయల వ్యయంతో రావిర్యాలలో నిర్మించిన విజయ డెయిరీ మెగా యూనిట్ నిర్వహణ కష్టాలు పెద్ద తలనొప్పిగా పరిణమించాయి. నీటి సౌకర్యం లేకపోవడంతో ఈ ప్లాంటును నడిపించేందుకు అవసరమైన నీటి కోసం నెలకు 80 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు తెలియవచ్చింది. మరో పక్క ఈ విజయ యూనిట్‌లో వినియోగించే విద్యుత్‌కు నెలకు కోటి రూపాయలకు పైగా బిల్లులు చెల్లించాల్సి వస్తోంది. అంతేకాకుండా యూనిట్ స్థాపనకు తీసుకొచ్చిన రుణం తాలూకా కిస్తీలు, వాటి వడ్డీలు వచ్చే నెల నుండి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుణాల నిమిత్తం నెలకు 2 కోట్ల రూపాయల వరకూ చెల్లించడం తప్పనిసరి కానుంది. ఇక ప్లాంటు నిర్వహణ, సిబ్బంది వేతనాలు తదితర వాటికి అదనంగా ఖర్చు పెట్టాలిన వస్తోంది. లాలాపేట్‌లోని విజయ డెయిరీ రోజుకు 4.5 లక్షల లీటర్ల పాలను ఉత్పత్తి చేసి మార్కెట్‌కు పంపుతుండగా, దీన్ని నడుపుతూనే రావిర్యాల యూనిట్ ద్వారా రోజుకు 5 నుండి 8 లక్షల లీటర్ల పాల ఉత్పత్తులు తయారు చేసే అంచనాలతో ఏర్పాటు చేసినా, ఇప్పటి వరకూ కేవలం 3 లక్షల లీటర్ల ఉత్పత్తులను మాత్రమే తయారు చేస్తుండటంతో సంస్థలకు నష్టాలు పెరుగుతున్నాయని అధికారులే అంగీకరిస్తున్నారు.

14-10Pg5.qxd:14-10Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# మాజీ మంత్రి, ఎన్సీపినేత సిద్ధిఖీ హత్య

## కుమారుని కార్యాలయంలో ఉండగా కాల్పులు జరిపిన దుండగులు

## ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సిద్ధిఖీ మృతి

## తామే హత్య చేసినట్లు ప్రకటించిన లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్

## ఇద్దరు నిందితుల అరెస్టు

**ముంబయి, అక్టోబరు 13:** ఎన్సీపీ అజిత్‌వర్గం సీనియర్‌నాయకుడు సీనియర్ నేత సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీని హతనయచేసింది తామేనని లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌ప్రకటించింది. సిద్ధిఖీని శనివారం సాయంత్రం ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా పలువురు దుండగులు ఆతడిపై కాల్పులకు పాల్పడ్డారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

ఈకేసులో అరెస్టు అయిన హరియా నాకు చెందిన కర్నైల్‌సింగ్, యుపికి చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌కు చెందిన వారమని వెల్లడించినట్లు ఇప్పటికే పోలీసులు తెలిపారు. మూడో నిందితుడయిన యూపికి చెందిన శివ కుమార్‌ను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సిద్ధిఖీని హత్యచేయడానికి నిందితులు కొన్ని నెలలుగా ప్రణాళికలు రచించారని, ఆయన కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సిద్ధిఖీ నివాసం, కార్యాలయాలపై నిఘా పెట్టారని తెలిపారు. ఈ హత్య చేసినందుకుగాను ఒక్కొక్కరికి బిష్ణోయ్‌గ్యాంగ్ రూ.50వేల అడ్వాన్స్, మారణాయుధాలు ఇచ్చి



నట్లు తమ విచారణలో తేలినట్లు ముంబయి పోలీసులు తెలిపారు. బాంద్రా ఈస్ట్‌లోని షూటింగ్ స్పాట్‌లో వీరు సుమారు నెలరోజుల పాటు రెకీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో బాలివుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పులఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఇది ట్రైలర్ మాత్రమే ముందుంది అసలు సినిమా అంటూ ఆనాడు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ పోస్టుపెట్టారు. తాజా ఘటన నేపథ్యంలో సల్మాన్ ఇంటివద్ద భద్రతను కూడా రెట్టింపు చేసారు. 15రోజుల క్రితమే బాబాకు ప్రాణహాని ఉందని ఆతడి సన్నిహితులు చెప్పడంతో ఆయనకు వైకేటగిరీ భద్రత కల్పించినట్లు పోలీసులు తెలిపారు. భద్రత ఉన్న నాయకుడికే రక్షణ కరువైతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రతిపక్షనేతలు ఆందోళన వ్యక్తం చేసారు.


ఎన్సీపీనేత సిద్ధిఖీ హత్యఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ హత్యచాలా బాధాకరమైన అంశమని ఈ విషాద సమయంలో ఆయన కుటుంబసభ్యులకు మద్దతుగా ఉంటామని, మహారాష్ట్రలో శాంతిభద్రతలు పూర్తిగా విచ్ఛిన్నం అయ్యాయని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.



# కమలా హ్యారిస్ ఆరోగ్యం భేష్

## ఉపాధ్యక్షురాలి వ్యక్తిగత వైద్యుని ధ్రువీకరణ

**వాషింగ్టన్, అక్టోబరు 13:** అమెరికా ఉపాధ్యక్షురాలు డెమొక్రాట్ల అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారిస్ ఆరోగ్యంభేష్ అని అధ్యక్షురాలిగా విధులు నిర్వర్తించేందుకు ఫిట్‌గా ఉన్నారని ఆమె వైద్యుడు జాషువా సిమన్స్ వెల్లడించారు. హారిస్ దేశాధ్యక్షురాలిగా పనిచేసేందుకు శారీరకంగా మానసికంగా ఫిట్‌గానే ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు హారిస్ మెడికల్ హిస్టరీ ప్రస్తుత స్థితికి సంబంధించి రెండుపేజీల లేఖను విడుదలచేసారు. యుఎస్ ఆర్మీ కల్నల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ సిమన్స్ తాను మూడున్నరేళ్లుగా హ్యారిస్‌కు వైద్యుడుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. 59ఏళ్ల కమలా హ్యారిస్ ఆరోగ్యంగాచురుకైన జీవన శైలిని కొనసాగిస్తున్నారని ఆలేఖలో వివరించారు. తన విధులను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఫిట్‌నెస్ ఆమె కలిగి ఉన్నారన్నారు. కమలా హ్యారిస్‌కు అలర్జీ సమస్య ఉందని దీనికోసం ఆమె అలెర్జీ ఇమ్యునోథెరఫీ చేయించు కుంటున్నారన్నారు. కొన్నేళ్లుగా ట్రంప్ తన ఆరోగ్యానికి సంబంధించి పరిమితంగానే సమాచారం విడుదల చేస్తూ వస్తున్నారు. జులైలో తనపై హత్యాయత్నం జరిగినపుడు చెవికి బుల్లెట్ గాయం అయిన తర్వాతకూడా చాలా తక్కువ సమాచారమే ఇచ్చారు. ఈ నేపథ్యంలో తనవైద్యుడు రిలీజ్‌చేసిన లేఖను హ్యారిస్ ప్రచార అస్త్రంగా ఉపయోగించుకుని తన ప్రత్యర్థి ట్రంప్‌ను మరింత ఇరకాటంలోకి నెట్టే అవకాశంఉంది.



## ఖర్గే కుటుంబానికిచ్చిన ఐదెకరాలు తిరిగి ఇచ్చేందుకు నిర్ణయం

### కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్న ముడా స్కాం

**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలో ముడా స్కాం ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కుటుంబం కీలక నిర్ణయం తీసుకుంది. ఖర్గే కుటుంబానికిచెందిన సిద్ధార్థ విహార్‌ట్రస్ట్‌కు గతంలో కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్‌బోర్డు కేటాయించిన ఐదు ఎకరాల భూమిని తిరిగిఇచ్చేయాలనినిర్ణయించుకున్నారు. ప్రస్తుతంముడా స్కాంపై విచారణజరుగుతున్న నేపథ్యంలో ఖర్గే కుటుంబం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.రాహుల్ ఖర్గే నేతృత్వంలోని సిద్ధార్థ విహార్‌ట్రస్టుకు గతంలో కర్ణాటక ప్రభుత్వం బగలూరులోని హైటెక్ డెఫెన్స్ అండ్‌ఏరోస్పేస్ పార్క్ హార్డ్‌వేర్ సెక్టార్‌లో ఐదు ఎకరాలబూమిని మంజూరు చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. ప్రభుత్వం అధికార దుర్వినియోగంచేస్తోందని బిజెపినేత అమిత్ మాలవీయ విమర్శించారు. కర్ణాటక ప్రభుత్వం ఐదెకరాల భూమిని సిద్ధార్థ విహార్ ట్రస్టుకు కేటాయించింది. ట్రస్ట్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే ఆయన అల్లుడు రాధాకృష్ణ, కుమారుడు రాహుల్ ఖర్గే మొదలైనవారు ట్రస్టీలు. ఈస్థలం కేటాయింపుల్లో అవకతవకలు అవినీతిజరిగిందని ఆరోపిస్తూ దినేష్ కల్లహల్లి అనే వ్యక్తి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్‌గెహ్లోత్‌కు అధికారికంగా ఫిర్యాదుచేసారు. కాగా ఈ విషయంపై కర్ణాటక పరిశ్రమల శాఖమంత్రి ఎంబిపాటిల్ మాట్లాడుతూ రాహుల్ ఖర్గే దరఖాస్తుప్రకారం అర్హతలు పరీక్షించిన తర్వాతనే మెరిట్ ఆధారంగా భూమిని కేటాయించినట్లు వెల్లడించారు. కర్ణాటక రాజకీయాల్లో ఇపుడు ముడా స్కాం ప్రకంపనలు రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ స్కాంలో చిక్కుకున్న సీఎం సిద్ధరామయ్యపై తాజాగా ఈడీ మనీలాండరింగ్‌కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే.

# ఆర్జీకర్ వైద్యులకు పెరుగుతున్న మద్దతు

## మరో 77 మంది డాక్టర్లు మూకుమ్మడి రాజీనామాకు హెచ్చరిక

**కోల్‌కత్తా, అక్టోబరు 13:** ఆర్జీకర్ ఆసుపత్రి వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్‌ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. బాధితురాలికి న్యాయంచేయాలంటూ జూనియర్ వైద్యులుచేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు అపూర్వమద్దతు లభిస్తోంది. ఇప్పటికే ఆర్జీకర్ ఆసుపత్రి సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన సుమారు 200 మందికిపైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావం ప్రకటించి మూకుమ్మడి రాజీనామాలుచేయగా తాజాగా మరో 77 మంది వైద్యులు అందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు కల్యాణ ిజెఎన్ఎం ఆసుపత్రికి చెందిన 77 మంది వైద్యులు పశ్చిమ బెంగాల్ ఆరోగ్యవర్సిటీ రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో తమ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈనెల 14వ తేదీవరకూ అంటే సోమవారం వరకూ గడువు ఇచ్చామని ఈలోగా డిమాండ్లు పరిష్కరించకపోతే తమ విధులు నిలిపివేస్తామని హెచ్చరించారు.

జూనియర్ డాక్టర్ల నిరవధిక నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడంతోపాటు వారి ఆరోగ్యం క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తంచేస్తూ ఈనిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన ఈమెయిల్‌లో వెల్లడించారు. అలాగే పనిచేసే చోట తాము ఎదుర్కొంటున్న మానసిక ఇబ్బందులు ప్రస్తుత పరిస్థితుల్లో పనిచేయలేకపోవడం వెనుక ఉన్న కారణాలను సైతం ప్రస్తావించారు. జూనియర్ వైద్యుల డి మాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. బాధితురాలికి న్యాయంచేయడంతో పాటు ఆరోగ్య కార్యదర్శి ఎన్ఎస్ నిగంను తక్షణమే తొలగించడంపనిచేసే చోట భద్రతా చర్యలు తీసుకోవడం వంటి డిమాండ్లను అక్టోబరు 14లోగా పరిష్కరించాలని లేదంటే అధికారికంగా తాము మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

ఇదే అంశంపై ఇప్పటికే పలు వురు వైద్యులు మూకుమ్మడి రాజీనామాలు పంపించగా అవి చెల్లవని ప్రభుత్వం ప్రకటించింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వ్యక్తిగతంగా వైద్యులు రాజీనామాలు చేయాలని సూచించింది.

# ప్రపంచదేశాల్లో మార్పును తెచ్చేనేత మోడీ

## ఆయన నాకు అత్యంత సన్నిహిత స్నేహితుడు: తన తాజా పుస్తకంలో బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్

**లండన్, అక్టోబరు 13:** బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ భారత ప్రధాని నరేంద్రమోడీ గురించి ఓ పుస్తకంలో రాసిన పలు విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ప్రపంచ దేశాల్లో మార్పును తీసుకువచ్చే ఉన్నతమైన వ్యక్తిగా మోడీని ఆయన అభివర్ణించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి నేత ఎంతో అవసరమని పేర్కొన్నారు. కాగా ఈ పుస్తకం త్వరలో యుకెలో విడుదల కానుంది. 'అన్‌లీష్‌డ్' పేరిట బోరిస్ జాన్సన్ రాసిన పుస్తకంలో ఆయన తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ ప్రధాని మోడీతో సమావేశమైన వివిధ సందర్భాల గురించి వివరించారు. మోడీతో తన మొదటి సమావేశం గురించి రాస్తూ ఆయనను కలిసినప్పుడు తాను అలౌకిక భావనకు గురవుతానని పేర్కొన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో మోడీ ఒకరని తెలిపారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందాలకు ఆయనే పునాది వేశారన్నారు. '2022లో నేను పలు వివాదాల్లో చిక్కుకున్నాను. వీటిపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. కానీ.. రిషి సునాక్ నాకు ద్రోహం చేశారు. ఆయన కారణం





గానే సొంత పార్టీ నేతలు కూడా నాకు దూరమయ్యారు' అని బోరిస్ జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన మాజీ భార్య మెరీనా వీలర్ సిక్కు వారసత్వ కుటుంబానికి సంబంధించిన వారని ఆయన వెల్లడించారు. ఇదే పుస్తకంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై బోరిస్ చేసిన సంచలన ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. నెతన్యాహు ఓసారి తన వ్యక్తిగత బాత్‌రూమ్‌ను ఉపయోగించారని ఆ తర్వాత అందులో మాటలు వినే పరికరాలు అమర్చి ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. తాను బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తలు నెలకొంటున్న వేళ ఈ విషయం కీలకంగా మారింది.

# మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' ప్రత్యేకం

**బెంగళూరు, అక్టోబరు 13:** కర్ణాటకలోని రాచనగరి మైసూరు దసరా ఉత్సవాలకు దేశవ్యాప్తంగా ఎంతో పేరుంది. దాదాపు 400 యేళ్ల చరిత్ర వీటి సొంతం. ఈ యేడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలను తిలకించేందుకు దేశ విదేశాల నుంచి వేలాది మంది పర్యాటకులు తరలివచ్చారు. మైసూరు దసరా వేడుకల్లో 'వజ్రముష్టి కళగ' అనే సంప్రదాయ కుస్తీపోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పురాతన కాలం నుంచి ఆచారంగా వస్తున్న 'వజ్రముష్టి కళగ' పోటీల్లో జెట్టి వర్గానికి చెందిన వారు పాల్గొంటారు. మైసూరు రాజభవనం ప్రాంగణంలో నిర్వహించే ఈ పోటీల్లో.. తమ పోరాట నైపుణ్యాలను ప్రదర్శించారు.

మైసూరు, బెంగళూరు, చామరాజనగర్, చెన్నపట్న ప్రాంతాలకు చెందిన నలుగురు నైపుణ్యం కలిగిన మల్లయోధుల మధ్య ఈ పోరు సాగుతుంది. దీఇన మూలాలు మహాభారత కాలంలో ఉన్నాయి. అప్పట్లో శ్రీకృష్ణుడు ఈ పోటీలు నిర్వహించినట్లు ఇతిహాసాలు చెబుతున్నాయి. అయితే, ప్రస్తుతం ఇది రాష్ట్రంలోని రాజ కుటుంబాల్లో ఓ సంప్రదాయంగా మిగిలిపోయింది. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం గజరాజులతో జంబూ సవారీ నిర్వహించారు. ఈ యేడాది అక్టోబరు 3న ప్రారంభమైన దసరా ఉత్సవాలు సంబూ



సవారీతో ముగిశాయి.

మైసూరు దసరా ఉత్సవాలు ప్రథమంగా క్రీ.శ. 1610లో ఆరంభమయ్యాయని, వడయార్ పాలకులు ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టారని చరిత్ర చెబుతోంది. క్రీ.శ.1659లో ఆనాటి దొడ్డ దేవరాజు చాముండేశ్వరి దేవాలయాన్ని పునరుద్ధరించి, కొండపైకి వెళ్లటానికి మెట్లు నిర్మించినట్లు శాసనాల్లో లిఖితమైంది. ఈ ఉత్సవాల్లో చాముండేశ్వరీదేవిని తొమ్మిది అవతారాలలో అలంకరించి పూజలు చేయడం అనవాయితీ. చారిత్రక ఆధారాలను బట్టి చాముండేశ్వరి పుణ్యక్షేత్రాన్ని 12వ శతాబ్దంలో హోయసల పాలకులు నిర్మించారు. ఈ ఆలయ గోపురాన్ని దాదాపు 17వ శతాబ్దంలో విజయ నగర పాలకులు నిర్మించారట. 1659లో మూడువేల అడుగుల కొండ శిఖరానికి వెయ్యి మెట్లతో మార్గాన్ని ప్రారంభించారు. మైసూరు సామ్రాజ్యాన్ని పరిపాలించిన ముస్లిం పాలకుడు హైదర్‌అలీ చాముండేశ్వరి అమ్మవారికి అనేక ఆభరణాలు, వస్త్రాలు సమర్పించారని, ఈ సంప్రదాయాన్ని ఆయన కుమారుడు టిప్పుసుల్తానన కూడా కొనసాగించారని చరిత్ర కథనం. నవరాత్రి ఏడో రోజు చాముండీదేవి ఆలయానికి సకల ఆభరణాల్ని అలంకరించటం సంప్రదాయం. ఆ రోజు రాత్రి నుంచి 12 రోజులు సర్వాభరణాలతో అమ్మవారిని శోభాయమానంగా అలంకరిస్తారు. భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా, సంగీత, సాహిత్య, సాంస్కృతిక సంప్రదాయాలకు కూడా ఈ దసరా ఉత్సవాలు వేదికలవుతాయి.

# ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే మాపై దాడి చేసినట్టే

## అమెరికా మిత్ర దేశాలకు ఇరాన్ హెచ్చరిక

**టెహ్రాన్, అక్టోబరు 13:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఎప్పుడు, ఎలాంటి ఉపద్రవం వచ్చిపడుతుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకున్నారు. ఈ తరుణంలో అమెరికా మిత్రదేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ ఇజ్రాయెల్‌కు సాయం చేస్తే ఇరాన్‌పై దాడికి పాల్పడినట్లేనని, అలాంటి పరిస్థితులే ఎదురైతే టెహ్రాన్ కూడా తీవ్రంగా స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతిస్తున్న నేపథ్యంలో దాని మిత్ర దేశాలకు ఇరాన్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సాయం చేసే ముందు.. ఆ తర్వాత చోటు చేసుకోబోయే పరిణామాలను కూడా తెలుసుకోవాలని హితవు పలికింది. తమ శత్రుదేశానికి సహకరిస్తే.. తమే దాడి చేసినట్లుగానే భావిస్తామని, అందుకు ప్రతిచర్యగా టెహ్రాన్ కూడా దాడులు ఉధృతం చేస్తుందని ఇరాన్ స్పష్టం చేసింది. హెజ్‌బొల్లాపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ.. ఆ సంస్థకు చెందిన కీలక నేతలను హతమార్చిన ఇజ్రాయెల్‌పై దాడికి దిగినట్లు ఇటీవల ఇరాన్ ప్రకటించింది. ఇన్నాల్లూ హమాస్, హెజ్‌బొల్లాకు



పరోక్షంగా సాయం చేస్తూ వచ్చిన ఇరాన్.. ప్రత్యక్ష యుద్ధంలోకి దిగేసరికి ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న అగ్రదేశం అమెరికా, ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఆ దేశంపై ఆంక్షలు విధించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడికి ప్రతిస్పందనగా, ఇరాన్‌కు నిధులు వచ్చే మార్గాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇరాన్‌కు చెందిన పెట్రోలియం, పెట్రోకెమికల్ రంగాలపై యుఎస్ ఆంక్షలు పెంచినట్లు ట్రెజరీ డిపార్టుమెంట్ తెలిపింది. ఈ క్రమంలోనే 16 సంస్థలను, 17 నౌకలను బ్లాక్ ప్రాపర్టీగా గుర్తించినట్లు వివరించింది. ఇవి నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీకి మద్దతుగా ఇరానియన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను రవాణా చేస్తున్నట్లు ఆరోపించింది.

# చెత్తకుప్పలో పడిన చిన్నారిని దత్తత తీసుకున్న ఎస్ఐ దంపతులు

**ఘజియాబాద్, అక్టోబరు 13:** తల్లి ఒడిలో బోసి నవ్వులుకురిపిస్తూ ఇంటికి కళగా ఉండే పసికందు చెత్తకుప్పలో గుక్కపట్టి ఏడుస్తుండటం అందరినీ కలిచివేసింది. ఘజియాబాద్‌లో ఈచిన్నారి ఏడ్పులు విన్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి కుటుంబీకుల ఆచూకీకోసం ఎన్ని ప్రయత్నాలుచేసినా వివరాలు రాలేదు.

దీనితో చిన్నారిపరిస్థితినిచూసి చలించిన సబ్ ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్రసింగ్ దంపతులు దత్తతతీసుకోడానికి ముందుకు వచ్చారు. 2018లో తమకు వివాహం అయినా ఇప్పటికీ పిల్లలులేరని, విజయదశమినాడు స్వయంగా దుర్గమ్మే ఈ చిన్నారి రూపంలో తమ ఇంటికి వచ్చిందని సంతోషించారు. చిన్నారి దత్తతకోసం ఎస్ఐ ఆతడి భార్య రాశి చట్టప రమైన ప్రక్రియను ప్రారంభించారని ఇన్‌స్పెక్టర్ అంకిత్‌చౌహాన్ తెలిపారు. ప్రస్తుతం శిశువు ఆ దంపతుల సంరక్షణలోనే ఉందని తెలిపారు.

# దుర్గాపూజమండపం వద్ద కాల్పులు: నలుగురికి తీవ్ర గాయాలు

**పాట్నా, అక్టోబరు 13:** దుర్గాపూజా మండపం వద్ద కాల్పుల ఘటన దుమారం రేపింది. బైక్‌లపై వచ్చిన దుండగులు విచక్షణా రహితంగా కాల్పులుజరిపారు. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ మండపం వద్దకు చేరుకున్నారు. బీహార్‌లోని భోజ్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆదివారం తెల్లవారు జామున అర్వాలోని దుర్గాపూజా పాండల్‌వద్దకు గుర్తుతెలీని వ్యక్తులు రెండు బైకులపై వచ్చారు. అక్కడున్నవారిపై గన్స్‌తో కాల్పులుజరిపి పారిపోయారు. దీనితో అక్కడున్న స్థానికులు భయపడి పరుగులుతీసారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాండల్‌వద్దకు చేరారు. కాల్పుల్లో గాయపడిన వారిని 19 ఏళ్ల అర్మాన్ అన్సారీ, 26 ఏళ్ల సునీల్‌కుమార్ యాదవ్, 25 ఏళ్ల రోషన్‌ఖుమార్, సిపాహి కుమార్‌గా గుర్తించారు. అర్మాన్ వీపు, సునీల్ ఎడమచేయి, రోషన్ కుడిమోకాలికింద, సిపాహి నడుముపై కాల్పుల గాయాలయ్యాయి. వీరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అం దిస్తున్నారు. మరోవైపు కాల్పుల ప్రాంతంనుంచి రెండు బుల్లెట్‌క్యాట్రిడ్జ్‌లను పోలీసులు రికవరీచేసారు. కేసునమోదుచేసి నిందితులను గుర్తించేందుకు ఆప్రాంతంలోని సిసిటివి ఫుటేజీలు పరిశీలన చేస్తున్నారు. దుర్గాపూజ మండపం వద్ద కాల్పులు ఎవరు ఎందుకు జరిపారన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు.



# 16న జమ్ముకాశ్మీర్ సిఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణం



**శ్రీనగర్, అక్టోబరు 13:** జమ్ముకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఈనెల 16న ముఖ్యమంత్రిగా మళ్లీ ప్రమాణ స్వీకారంచేయనున్నారు. బుధవారం తానుప్రమాణం చేయనున్నట్లు స్వయంగా అయనే చెప్పారు. గడచిన ఆరేళ్లుగా రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్ముకాశ్మీర్ అధికరణం రద్దయిన తర్వాత జరిగిన తొలిసారిఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీనికితోడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు కూడా నేషనల్ కాన్ఫరెన్స్‌కు మద్దతివ్వడంతో ఎన్సీకి మద్దతుపెరిగింది. గతంలో ప్రతి కార్యాచరణ కూడా ఫ్యాక్స్‌ద్వారానే అమలయ్యేదని, ప్రభుత్వం ఏర్పాటు కూడా ఫ్యాక్స్‌ద్వారానే ప్రయత్నించారని, ఫ్యాక్స్‌మెషిన్ పనిచేయనిపక్షంలో మాకు ఇతర ప్రణాళికలున్నాయని ఆయన అన్నారు. ఇపుడు జమ్ముకాశ్మీర్‌లో మౌలికవనరులు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని ముందు మనం క్రికెట్ స్టేడియంను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. దసరా, ఆదివారం శెలవులు కావడంతో సోమవారం ముఖ్యమంత్రి ప్రమాణ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేస్తామని అన్నారు. అన్నీ అనుకూలించి దైవానుగ్రహం ఉంటే బుధవారం ప్రమాణస్వీకారం జరుగుతుందని అన్నారు. శ్రీనగర్‌లోని క్రికెట్‌స్టేడియంలో లెజెండ్స్ లీగ్‌క్రికెట్ టోర్నీ వీక్షించిన సందర్భంగా ఒమర్ మీడియాతోమాట్లాడారు. 2018లో ప్రభుత్వం ఏర్పాటులో ఫ్యాక్స్‌మెషిన్ ప్రహసనంపై ప్రశ్నించిన మీడియాకు ఆయనవిచిత్రంగా జవాబిచ్చారు. ప్రతి అంశం కూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగేదని, ప్రభుత్వం ఏర్పాటుకూడా ఫ్యాక్స్ ద్వారానే జరిగిపుడు ఒకవేళ ఫ్యాక్స్ పనిచేయకపోతే మాకు ఇతరత్రా ప్లాన్లు ఉన్నాయని అన్నారు.



# ఉత్తరాఖండ్‌లో రైల్వేట్రాక్‌పై సిలిండర్

**డెహ్రాడూన్, అక్టోబరు 13:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్న ఘటనలు తీవ్ర అందోళన కలిగిస్తున్నాయి. ఉత్తరఖాండ్‌లోని రూర్కీ సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఎల్పీజీ సిలిండర్‌కనిపించడం కలకలం రేపింది. వెంటనే గూడ్స్‌రైలు లోకోపైలట్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తృటిలో తప్పింది. ఉత్తర రైల్వే సిపిఆర్ఒ అధికారి వివరాల ప్రకారం లలాండౌర్, ధంధేరా స్టేషన్లమధ్య ఉదయం 6.35 గంటలకు ఈఘటన వెలుగు చూసింది. గూడ్స్ రైలు స్టేషన్ సమీపానికి వస్తుండగా లోకో పైలట్ పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించారు. వెంటనే అధికారులను అప్రమత్తం చేసారు. సిలిండర్‌ను ఘటనా స్థలానికి దూరంగా తీసుకెళ్లిపరి శీలించగా అది ఖాళీది అని తేలింది. స్థానిక పోలీసులు జీఆర్పి అధికారులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంబించారు. ఇటీవల ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. యుపిలోని లలిత్‌పూర్‌లో రైల్వే ట్రాక్‌పై ఇనుపరాడ్లను ఉంచి రైలుపట్టాలు తప్పించేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్టుచేసారు. అలాగే కాన్పూర్‌లోని రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను గుర్తించడంతో పెద్దప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హన్‌పూర్‌లో ఆర్మీసిబ్బందితో ఉన్న రైలును పేల్చేందుకు కుట్రలుజరిగాయి. రైల్వేట్రాక్‌పై ఉంచిన పేలుడు పదార్థాలు అధికారులు గుర్తించారు. గుజరాత్‌లోని బొటాడ్‌లో పట్టాలపై ఇవుపముక్కను ఉంచిన ఇద్దరు వ్యక్తులను అధికారులు అరెస్టుచేసారు. వరుస ఘటనల నేపథ్యంలో లోకోపైలట్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రమాదాలనునివారించగలిగారు. ఆర్పీఎఫ్, జీఆర్పి పోలీసులు రైల్వేట్రాక్‌లపై నిఘా పెంచారు.

# బాలికలకు కత్తులు పంపిణీ చేసిన బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్

**పాట్నా, అక్టోబరు 13:** అమ్మాయిలను తాకిన దుర్మార్గులచేతులు నరకాలని బిజెపి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా బాలికలకు కత్తులను ఆయన పంపిణీచేసారు. అలాగే పలు దుర్గా పూజా మండపాలవద్దకూడా కత్తులను పంచారు. బీహార్‌లోని సీతామర్హి జిల్లాలో ఈసంఘటన జరిగింది. విజయదశమి వేడుకల సందర్భంగా సీతామర్హి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ ఒకదుర్గామాతా పూజామండపం వద్ద ఆయుధలు, గన్స్, కత్తులకు ఆయుధపూజ నిర్వహించారు. కాలేజి, స్కూలు పిల్లలకు కత్తులను పంపిణీచేసారు. ఏ దుర్మార్గులయినా మన సోదరీమణులను తాకడానికి ధైర్యంచేస్తే వారిచేతులను ఈ కత్తితో నరకాలని బిజెపిఎమ్మెల్యే మిథిలేష్‌కుమార్ పిలుపునిచ్చారు. దుర్మార్గుల చేతులు నరికే సామర్థ్యాన్ని మన సోదరీమణులు కలిగి ఉండాలి. అవసరమైతే నేను మీరంతా కూడా దీనిని చేయాలి. మన సోదరీమణులపై చెడు ఉద్దేశం ఉన్న దుర్మార్గులందరినీ నాశనం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ దిశగా తాను చేస్తున్న కార్యాచరణకు ప్రజలు మద్దతు ఇవ్వాలని మహిళలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. మరోవైపు నవరాత్రుల సందర్భంగా పలు దుర్గామాతా పూజా మండపాలను బిజెపి ఎమ్మెల్యే మిథిలేష్ కుమార్ సందర్శించారు. రామాయణం పుస్తకంతోపాటు కత్తులను పలు వురికి పంపిణీచేసారు. ఈవిడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. బిజెపి ఎమ్మెల్యే వైఖరిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# ఇజ్రాయెల్‌పై 9/11 తరహా దాడులకు హమాస్ కుట్రలు

**బీరూట్, అక్టోబరు13:** ఇజ్రాయెల్‌పై గత ఏడాది అక్టోబరు ఏడో తేదీనాటి దాడికి ముందే ముంబయి 9/11 తరహా భారీ దాడులుచేయాలని కుట్రలు పన్నిందని కొత్త ప్రచారం వెలుగులోకి వచ్చింది. ఈమేరకు అంతర్జాతీయ పత్రికలు కథనాలుప్రచురించాయి. హమాస్ రాజకీయ సైనిక విభాగాలు రెండేళ్లుగా వరుసగా జరిపిన సమావేశాల మినిట్స్‌లో ఈప్లాన్లు పొందుపరిచి ఉన్నాయి. ఈమేరకు ఇరాన్ అధికారులతో హమాస్ నేత యాహ్యాసిన్వార్ సంభాషణలను కూడా గుర్తించారు. వీటిని ఐడిఎఫ్ బలగాలు ఆంగ్లపత్రికలకు అందించాయి. ఒక అమెరికా పత్రిక ఈ పది సమావేశాల మినిట్స్‌ను ప్రచురించింది.సిన్వార్‌తోపాటు ఆతడి సోదరుడు వమ్మద్ డెయిఫ్, మార్వన్ ఇస్సా వీటికి హాజరయ్యారు. ఇజ్రాయెల్‌పై దాడులకు రైల్వేలు, బోట్లు, గుర్రపు బగ్గీలను వినియోగించాలని వారుప్లాన్‌చేసారు. 2021లో అలీఖమేనీ సహా ఇరాన్ కీలక నాయకులను సిన్వార్‌కలిసినట్లు తేలింది. అదనపు ఆర్థిక మద్దతుతోపాటు సైనిక సాయం కూడా కోరారు. ఖుద్స్ చీఫ్ ఇస్మాయిలీ ఖానీతో ఆతడు సంప్రదింపులు జరిపినట్లు తేలింది. హమాస్‌వద్ద ఇజ్రాయెల్‌లోని వివిధ ప్రాంతాలకు సంబంధించి 17వేల ఫోటోలు లభించాయి. వీటినిడ్రోన్లు, శాటిలైట్లు తీసినట్లు తెలుస్తోంది కొన్నింటిని సామాజిక మాద్యమాల నుంచి సేకరించింది. టెల్ అవీవ్‌లోని 68 అంతస్తులభవనం మోషె అవివ్ ఇజ్రాయిల్ టవర్‌పై దాడులుచేసి నేలమట్టం చేయాలని హమాస్ దళాలు కుట్రలు పన్నినట్లు తేలింది.

# అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయం చేసిన టయోటా కిర్లోస్కర్ మోటార్

విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయం సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. టొయోటా కిర్లోస్కర్ మోటార్ 2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని, పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్సహించాయన్నారు. ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

# కార్పొరేట్ గిఫ్టింగ్ స్టోర్‌పై అమేజాన్ 134 శాతం వృద్ధి

విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

అమెజాన్ బిజినెస్ ప్రారంభించిన ప్రత్యేకమైన కార్పొరేట్ గిఫ్టింగ్ స్టోర్ 134 శాతం వృద్ధిని సాధించిందని అమేజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాస్ తెలిపారు. ఇది భారతదేశపు ప్రముఖ బి2బి ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశం అని, ఇది 8,500కి పైగా జీఎస్టీ ప్రారంభించబడిన ఉత్పత్తులను ప్రదర్శిస్తుందన్నారు. విస్తృత శ్రేణి బహుమతుల ఆప్షన్స్ తో, మిక్సర్ గ్రైండర్లతో శక్తివంతంగా అనుగుణ్యతను కలిగి ఉందని, జ్యూసర్స్ అత్యంత బహుమానపూర్వకమైన వస్తువులుగా 5.5 ఎక్స్, వై ఓ వై వృద్ధిని సాధించాయన్నారు. తదుపరి కుకర్స్ వంటి ఇతర కిచెన్ వేర్ వంటివి 3 రేట్ల వృద్ధిని సాధించాయన్నారు. పండగ సీజన్ లో మా కార్పొరేట్ గిఫ్టింగ్ స్టోర్ యొక్క గొప్ప అభివృద్ధి భారతదేశంవ్యాప్తంగా ఇ-సేకరణను వేగంగా అనుసరించడాన్ని సూచిస్తోందన్నారు. ఈ పెంపుదల ఆన్ లైన్ బహుమతుల సౌకర్యం మరియు ఆధునిక వ్యాపారాల యొక్క పెరుగుతున్న అవసరాలు రెండిటిని సూచిస్తోందని, అమేజాన్ బిజినెస్ ను ఆన్ లైన్ బి2బి మార్కెట్ ప్రదేశంగా మార్చామని చెప్పారు.

# సంఘసేవకులు వాకర్ సెంటర్ నేషనల్ పిఆర్ఓకు సత్కారం




మధురవాడ, అక్టోబర్, 13, ప్రభాతవార్త

వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ కె రంగారావు అధ్యక్షతన ఆదివారం క్యాబినెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎంవిపీ కాలనీ ఐ ఐ ఏ ఎం కళాశాలలో జరిగిన సమావేశంలో వర్కర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన కీలక పాత్ర పోషిస్తున్న సంఘసేవకులు వాకర్ సెంటర్ నేషనల్ పిఆర్ఓ కమల్ పెట్ సేవలకు సమస్త ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వాకర్స్ క్లబ్ ప్రతి నిధులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా పీఎం పాలెం వనిత వాకర్ అధ్యక్షరాలు జ్యోతి కమలసిల్వర్ డోనర్ గాను, p.చిన్నారి, A సుజాత, బి.పద్మజ, మహాత్మా గాంధీ ఫెలోషిప్. ఎంజిఎఫ్‌లను ఇచ్చి.గవర్నర్ కె రంగారావు, కమ కమల్ బైద్ సత్కరించారు. ఆర్.సత్యానందం నండూరి రామకృష్ణ ఉప్పలపాటి సుభా ష్ ద్వారకానాథ్ నరసింహ రావు అప్పారావు వెంకట్రావు నాగర్జున శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల సంరక్షించుకుందాం అంటూ ర్యాలీ

మధురవాడ, అక్టోబర్, 13, ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నుండి ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని డా. పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ ర్యాలీ సత్యం కూడలి మీదుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది. ర్యాలీ అనంతరం బాలికలను ఉద్దేశించి డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ బాలురు మరియు బాలికల నిష్పత్తి సమానంగా ఉండాలని మన విశాఖ జిల్లాలో ప్రతీ 1000 మంది బాలురకు 942 బాలికలు కలరని, ఈ నిష్పత్తి సమానంగా ఉండేలా చూడాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. పిసి, పిఎన్‌డిటి యాక్ట్ ప్రకారం అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రములన్ని కూడా లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని, నిబందనలు అతిక్రమించినచో కటినమైన చర్యలు తీసుకొనబడునని మరియు బాలికలు అన్ని రంగాలలోను ముందున్నారని కొనియాడారు. బాలికల హక్కులు ఉల్లంఘనకు వ్యతిరేఖంగా ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రపంచానికి తెలియచేయడానికి అక్టోబర్ 11, 2012 నుండి ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటున్నారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించటానికి లింగ వివక్ష రూపుమాపటానికి మహిళా సాధికారత కోసం పోరాటం అనేది బాలికా దినోత్సవం లక్ష్యం. ఈ ఏడాది "గర్ల్స్ విజన్ ఫర్ ది ఫ్యూచర్" (భవిష్యత్ కోసం బాలికల విజన్) అనే థీమ్ తో అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకొంటున్నాం. ఆడపిల్లల పట్ల వివక్షతకు తావు లేకుండా ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడే అడా మగ వ్యత్యాసాలు తొలగిపోతాయని జిల్లా విస్తరణ ప్రచారణ అధికారి శ్రీ.బి.నాగేశ్వర రావు వారు తెలియచేసారు. ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారులు, ట్రైనీ నర్సు, శ్రీ బి.నాగభూషణం, ఎంపిహెచ్ఇఒ, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రావణ వధ

## హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు





ఆనందపురం అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలో ఉన్న హరేకృష్ణ వైకుంఠ మందిర ప్రాంగణంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవాలను అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రావణ వధ కార్యక్రమాన్ని మండలం నలుమూలలు వచ్చిన భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.ప్రత్యేక పేలుడు బాణాసంచితో 20 అడుగుల ఎత్తున రూపొందించిన రావణాసురుని ఆకృతికి నిప్పుపెట్టి రావణ వధ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామ అష్టోత్తరహోమము, సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీరామలీలా ప్రవచనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ నిష్కించిన భక్త దాస మాట్లాడుతూ శ్రీ రామ చంద్రుడు రామాయణ ఘట్టంలో ఎలాంటి పరిస్థితిలో రావణనుని వదించవలసి వచ్చిందో భక్తులకు వివరించారు.

# జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి





విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 అక్టోబరు 14 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# విజయానికి చిహ్నమైన విజయ దశమి ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూర్చాలి

## ఏఆర్ లోని ఆయుధ పూజలో పాల్గొన్న పాల్గొన్న పోలీస్ కమిషనర్ బాగ్చి









విశాఖ క్రైం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

విజయ దశమి సందర్భంగా నగర ఆర్మడ్ రిజర్వ్ లో బెల్ ఆఫ్ ఆర్మ్స్ వద్ద జరిగిన ఆయుధ పూజలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు..శనివారం మొదటగా నగర పోలీసు మోటారు ట్రాన్స్ పోర్టు చెందిన వాహనాలకు పూజలు నిర్వహించారు.అనంతరం నగర ఆయుధగారం ( బెల్ ఆఫ్ ఆర్మ్స్) నందు దుర్గామాత చిత్రపటాన్ని అలంకరించి, సిబ్బంది,అధికారులు ఉపయోగించే ఆయుధాలను దుర్గామాత చిత్రపటం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు అదేవిధముగా పోలీసు జిమ్ నందు, పోలీసు సెక్యూరిటీ వింగ్, పోలీసు బెండ్ నందు పూజలు నిర్వహించిన సీపీ నగర ప్రజలకు, పోలీసు సిబ్బంది , అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన సీపీ బాగ్చి







విశాఖ క్రైం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

విజయ దశమి నేపథ్యంలో నిమజ్జనం జరుగుతున్న ప్రాంతాలను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పెద జాలరిపేట , సాగర్ నగర్, భీమిలి బీచ్ , పెందుర్తి సరిపల్లి , అప్పుకొండ ఇతర ప్రాంతాలను స్వయంగా వెళ్లి ప్రజలకు ఏటువంటి అసౌకర్యం కలుగకుండా నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా ఆయన స్వయంగా పర్యవేక్షించారు.ఎక్కడికక్కడ పోలీసు సిబ్బంది, సరిపడు గజఈత గాళ్లను నియమించారు. ప్రజలు సముద్రంలోనికి నేరుగా వెళ్ళకుండా ఉండేట్లు, భారీ విగ్రహాల నిమజ్జనం కొరకు క్రేన్లు , భక్తుల కొరకు తీరం నందు లైటింగ్ ఏర్పాట్లు సక్రమముగా ఉండేట్లు, నిమజ్జన ప్రాంతాలకు వెళ్ళే రహదారులు ట్రాఫిక్ లేకుండా ఉండేలా, నిమజ్జనాలు ప్రశాంతముగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని, ఆయా సంబంధిత అధికారులకు సిపి ఆదేశాలు జారీచేశారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

**అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలి**

**శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న హజరత్ ముక్తియార్ అలీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.డి అహ్మద్**

విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త



ఉరుకులు పరుగుల జీవనంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని హజరత్ ముక్తియార్ అలీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.డి అహ్మద్‌అన్నారు..మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని శనివారం సాయంత్రం ఆయన దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు,బంగారు లక్ష్మీ దంపతులు మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి ఎం.డి అహ్మద్ ను శాలువతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అందరిని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపిస్తున్న విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తల సేవలు గొప్పవన్నారు. లోక కళ్యాణార్థం అమ్మవారి మహోత్సవాలను ఎంతో చక్కగా నిర్వహిస్తున్న బంగారు కుటుంబీకులను కొనియాడారు . అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండల సభ్యులు,బంగారు ప్రకాశ్, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ ,తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# వేడుకగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

జగదాంబ, అక్టోబర్, 13, ప్రభాతవార్త



పెందుర్తి శ్రీపురం లో వేంచేసి ఉన్న శ్రీ మహా కామేశ్వరి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు ఉత్సవం సందర్భంగా వేడుకగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం జరిగింది . మంగళ ధ్వని వేద మంత్రములతో అర్చకులు సాంప్రదాయ రీతిలో శ్రీ భూనిలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని ( శాంతి కళ్యాణాన్ని ) ఘనంగా నిర్వహించారు శ్రీ మహా కామేశ్వరి పీఠం ప్రతినిధులు కళ్యాణోత్సవానికి సారధ్య వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ పాల్గొని శ్రీ మహా కామేశ్వరి పీఠాన్ని స్థాపించి మహర్షి శ్రీ అద్దనపూడి అయ్యన్న పంతులు తన జీవితకాలంలో పీఠం ద్వారా నిర్వహించిన ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలను భక్తులకు తెలిపారు . గాయత్రి శృతి అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు . కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు ధనలక్ష్మి , మహా మహా శక్తి దేవి , విజయ , రాజి, జయశ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# మధురంగా దసరా సంగీత మహోత్సవం



జగదాంబ, అక్టోబర్, 13, ప్రభాతవార్త

౧- రామ్ నగర్ మెయిన్ రోడ్డు రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు విజయదశమి సందర్భంగా ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి ఉచిత సంగీత శిక్షణాలయం వ్యవస్థాపకులు ఆకొండి వెంకట్రావు సారధ్యంలో 12 గంటల పాటు నిర్విరామంగా సంగీత సమితి విద్యార్థులచే మృదు మధురంగా సంకీర్తన గానం జరిగింది . ఆ కొండి వెంకట్రావు వారి శిష్య బృందం , గాయని గాయకులు అందరూ త్యాగరాజ స్వామి సంకీర్తనలు , అన్నమాచార్య సంకీర్తనలు , పురందరదాసు సంకీర్తనలు భజనలు గానం చేశారు . కళా ప్రాంగణము సంకీర్తనలతో మారు మ్రోగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రఘురామారావు శాంతి దంపతులు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ , సంస్థ ఉపాధ్యక్షులు కె సుబ్రహ్మణ్యం , కోశాధికారి జి మధుబాబు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు



విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

తర్వాత పట్నం డివిజన్ సిహెచ్ది కాల్ స్టాండ్ వద్ద దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు ఈనెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడుతున్నాయి 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరగనున్నట్టు సిహెచ్ డి కాల్ స్టాండ్ వద్ద దుర్గాదేవి కమిటీ ప్రతినిధులు తెలిపారు అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు ట్రాక్ సాంగ్స్ ఈ కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు

# శతాక్షి" కవితల సంపుటి ఆవిష్కరణ



విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

అరసం విశాఖశాఖ ఆధ్వర్యంలో ద్వారకానగర్ లోని విశాఖ పౌరగ్రంథాలయంలో ప్రముఖకవి ఆకాశవాణి పూర్వపు కార్యక్రమాధిపతి రొక్కం కామేశ్వరరావు రచించిన "శతాక్షి "కవితలసంపుటి ఆవిష్కరణసభ పౌర గ్రంథాలయంలో జరిగింది. ఎంవిఎస్ . శర్మ ముఖ్యఅతిగా హాజరై పుస్తకావిష్కణ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ శతాక్షి కవితా సంపుటి వర్తమాన కాలానికి ఉపయోగకరంగా ఉంటుందని, యువతరానికి మేము కవిత్వం రాయగలమనే స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ పుస్తకంలో కొత్త తరానికి కవి రొక్కం కామేశ్వరరావు సూచనలు కూడా చేశారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కొన్ని సంఘటనలు చరిత్ర పునరావృతం అవుతుందా అనిపిస్తుంది అన్నారు.వందేళ్ల తర్వాత మళ్లీ పాసిజం ప్రభావం చుట్టు ముడుతుందన్నారు. దీని ప్రభావం ప్రజాస్వామ్యంపై చూపిస్తుందన్నారు. స్వేచ్ఛని ఎలా కాపాడుకోవాలని మానవతా వాదులు ఆలోచిస్తున్నారన్నారు. సాహిత్యం మీద కూడా ఈ ప్రభావం కనిపిస్తుందని తెలిపారు. స్వేచ్ఛగా మాట్లాడలేని వారు తమ కవిత్వం ద్వారా భావాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. భావవ్యక్తీకరణకు భాషే ప్రధానమని అన్నారు. ప్రస్తుత విద్యా విధానం భాషకు విలువ లేకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరసంరాష్ట్రకార్యదర్శి ఉప్పలఅప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖసాహిత్యవిశ్లేషకులు డా?కె.జి.వేణు పుస్తకాన్ని సమీక్షించారు. బివికె కాలేజీ విశ్రాంతాచార్యులు డివిసూర్యారావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అరసం ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతరావు,అరసంకార్యదర్శులు పి.శ్యామ్ సుందర్ ,డా?సిఎన్ క్షేత్రపాల్ రెడ్డి ఇతరసభ్యులూ కవి రొక్కంకామేశ్వరరావుని సత్కరించారు. వివిధసంఘాలనేతలు అరసం కార్యదర్శి పి.శ్యామసుందర్, డి ఆర్ కె రావు, బొట్ట అప్పారావు, పల్లా జగదీశ్వర్ రావు, అడపారామక్రిష్ణ,మేడామస్తాన్ రెడ్డి, ఆచార్యవెలమలసిమ్మన్న, బివిఅప్పారావు, ఎస్.హనుమంతరావు, డా.కెవిఎస్.మూర్తి, సిహెచ్, చిన సూర్యనారాయణ, కె.మదుసూదన్ కవికి అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో నగరంలోని కవులూ రచయితలూ, కళాకారులూ సాహిత్యాభిమానులూ హాజరయ్యారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 14 అక్టోబర్ 2024




జిఒ ఎంఎస్ నెంబర్ 167 ప్రకారం వేతనం, డిఎ, హెచ్ఆర్ఎ వర్తింపజేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వైద్య సిబ్బంది వినతి

వివరాలు 8లో..




పల్లె పండుగ కార్యక్రమం పండగలా నిర్వహించాలి స్పీకర్ అయ్యన్న పాత్రుడు

వివరాలు 8లో..

# మాడగడ సన్‌రైజ్ పాయింట్


## అరకులోయలో కను విందుగా..



అరకులోయ, అక్టోబర్, 13 ప్రభాతవార్త

అందాల అరకులోయ లో పాల మేఘాల సముద్రాన్ని తలపించే మాడగడ సన్రైజ్ పాయింట్ పర్యాటకులను కనువిందు చేస్తుంది. ప్రస్తుత సీజన్లో అరకులోయ లో పొగ మంచు దట్టంగా కురుస్తుండడంతో మాడగడ సన్రైజ్ పాయింట్ పాల సముద్రాన్ని తలపిస్తుంది. ఈ అద్భుత అందాన్ని తిలకించేందుకు రాష్ట్ర పర్యాటకులతో పాటు, పశ్చిమ బెంగాల్కు చెందిన పర్యాటకులు అధిక సంఖ్యలో మాడగడకు చేరుకుంటున్నారు . దీంతో అరకు నుండి మాడగడ సన్రైజ్ పాయింట్ కు వెళ్లే మార్గం పర్యాటక వాహనాలతో రద్దీగా మారుతుంది. ఇదిలా ఉండగా దేశ విదేశీయులను తన అందచందాలతో ఆకట్టుకుంటున్న అరకులోయ లో పేరుకు తగ్గట్టుగానే అద్భుత అందాలు ఉన్నాయని, సందర్శకులు ఈ సీజన్లో అరకులోయ కు తరలివచ్చి ప్రకృతి అందాలను తిలకించాల్సిందేనని పలువురు పర్యాటకులు ఆనందంగా పేర్కొంటున్నారు. కాగా మాడగడ పంచాయతీ సర్పంచ్ జ్యోతి, వైసిపి నాయకులు బాలరాజు సన్రైజ్ పాయింట్ అభివృద్ధికి పలు చర్యలు చేపడుతున్నారు.







## అరకులోయలో హాట్ ఎయిర్ బెలూన్ ట్రయల్ రన్

- మిగతా 8లో..



# హుదూద్ విలయానికి పదేళ్లు..

## విశాఖను వణికించిన హుదూద్‌తో భూగర్భ విద్యుత్‌కు శ్రీకారం

"హుదూద్ అనే పదం వింటే విశాఖ వాసులకు ఇప్పటికీ ఆ రోజులు కళ్ళ ముందు ఉన్నట్టే ఉంటుంది. సరిగ్గా పదేళ్ల క్రితం విశాఖపట్నాన్ని వణికించింది ఈ పేరు. ఆనాడు సృష్టించిన తుఫాను అల్లకల్లోలం ఇంత అంత కాదు. చరిత్రలో ఒక మరపురాని క్షణాలుగా నిలిచేలా చేసింది హుదూద్."

వివరాలు 8లో..

9లో..



# నేడు.. వాయుగండం

ఆగ్నేయ బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న హిందూ మహాసముద్రం మీదుగా ఏర్పడిన ఆవర్తనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు.

వివరాలు 8లో..

## పాపికొండల్లో పర్యాటకుల సందడి



వివరాలు 2లో..

## అంబరాన్ని అంటిన కనకదుర్గ సంబరం

హాజరైన సినీ హీరో కిషన్ సందీప్, సినీ దర్శకుడు నక్కిన



11లో



## డిసెంబరు 1 న భీమిలి ఉత్సవ్

ప్రతి ఏటా కోలాటం పోటీల నిర్వహణ : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



## విజయవాడ దుర్గమ్మ ఆలయంలో "అనితమ్మ"

8 లో



## సింహవాహనంపై త్రిశక్తి స్వరూపిణి

8 లో

## పల్లె పండుగ కార్యక్రమం పండగలా నిర్వహించాలి
## స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**నర్సీపట్నం అక్టోబర్, 13 ప్రభాతవార్త**

పల్లె పండుగ కార్యక్రమం పండగలా నిర్వహించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. పల్లెపండగపై మండల నాయకులతో అయ్యన్న సమావేశమయ్యారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు చొరవతో నర్సీపట్నం నియోజకవర్గం మండలాలకు పంచాయతీల అభివృద్ధికి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13 కోట్ల రూపాయలు ఉపాధి హామీ నిధులనుండి అభివృద్ధి కార్యక్రమాల కోసం మంజూరు చేశారు. ఈ నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకోసం పల్లె పండుగ పేరుతో పంచాయితీ వారోత్సవాలు ప్రతి గ్రామంలో భూమి పూజ కార్యక్రమంతో సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమాలను పండగలా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామ సమస్యలు, అభివృద్ధి పై చర్చించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీ ఇ ఈశ్వరరావు, జెడ్పి టిసి సుకల రమణమ్మ మరియు టిడిపి మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**జిఒ ఎంఎస్ నెంబర్ 167 ప్రకారం వేతనం, డిఎ, హెచ్ఆర్ఎ వర్తింపజేయాలని**
## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వైద్య సిబ్బంది వినతి

**గాజువాక, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలసి వైద్య ఆరోగ్యశాఖలో 2002 డిఎస్సీ ద్వారా నియమించబడి కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏమెల్‌లకు ఆర్‌పిఎస్-2022 ప్రకారం వంద శాతం గ్రాస్ శాలరీ డిఎ, హెచ్ఆర్ఎ వర్తింపజేస్తూ HM&FW (j2) ఇచ్చిన GO .MS.NO.167 అక్టోబర్ 14న విన్నవించుకోవడం జరిగింది. దీనికి ఆయన సానుకూలం గా స్పందించారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు 67 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాస రావు ఆధపురెడ్డి గోవిందరావు మరియు పి ఎస్ ఎన్ రాజు గారు మరియు వీరి సహకారాలతో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో హెల్త్ అసిస్టెంట్లు సాయి కిరణ్. శ్యామ్. వేణు బాబు మల్లేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్పోర్ట్స్ చైర్మన్‌గా జాతీయ క్రీడాకారుడు జివిఎస్ కమలాకర్ రావు

**విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాంగ్రెస్ కమిటీ స్పోర్ట్స్ చైర్మన్ గా జాతీయ క్రీడాకారుడు జి వి.విఎస్ కమలాకర్ రావు ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల ఉత్తర్వులు జారీ చేశారు. షర్మిల తనకు అప్పజెప్పిన చెప్పిన బాధ్యతను నిర్వహిస్తాను రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులను జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా క్రీడాకారుల కోసం కృషి చేస్తానని రాష్ట్రంలో ఉన్న పేద క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సాహం కావాలనా తను చేయటానికి సిద్ధంగా ఉంటానని తెలియజేశారు

## కొబ్బరి తోటలోని శ్రీలలిత దుర్గా నూకాంబిక ఆలయంలో భారీ అన్నదానం



**విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

కొబ్బరి తోటలో వెలసిన శ్రీ లలిత దుర్గా నూకాంబిక ఆలయంలో శనివారం మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు శరన్నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాజీ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు జివి రామచంద్రరావు ఆర్థిక సహాయం చేశారు సుమారు 2000 మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రామచంద్రరావు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు టేకుమూడి లక్ష్మణ్ గారు ఉమ్మడి గురుమూర్తి ఆచంట వేణు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# అరకులోయలో హాట్ ఎయిర్ బెలూన్ ట్రయల్ రన్

**ఆంధ్ర ఊటీకి మరిన్ని హంగులు ▸▸ పాడేరు ఐటిడిఏ పిఓ - వి అభిషేక్**



**అరకులోయ, అక్టోబర్, 13 ప్రభాతవార్త**

ఆంధ్ర ఊటీ అరకులోయ మరింత అందంగా మారిపోతుంది. ఆంధ్ర కాశ్మీర్ గా పేరుపొందిన అరకులోయ లో ప్రస్తుత సీజన్ లో కొత్త అందాలు సంతరించుకుంటున్నాయి. ఇప్పటికే తన ప్రకృతి అంద చందాలతో సందర్శకులను ఇట్టే ఆకర్షిస్తున్న అరకులోయ ప్రస్తుతం మరిన్ని అందాలను సొంతం చేసుకుని ఎ ం ా ్య ట క ం ల న ం అబ్బురపరచనుంది. ఒకవైపు పచ్చని అందాలు, మరోవైపు జలపాతాలు, ఎత్తైన పర్వతాలతో చూపరులను ఆకట్టుకుంటున్న అరకులోయ, త్వరలో అరకు అందాలను ఆకాశంలో వీక్షించేందుకుగాను పారా మోటర్ రైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ లు అందుబాటులోకి వస్తున్నాయి. దీనిలో భాగంగా అరకులోయ కు విచ్చేసే పర్యాటకులను కనువిందు చేసేందుకు గాను ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో దసరా వేడుకను పురస్కరించుకొని పాడేరు ఐటీడీఏ పీ ఓ వి అభిషేక్ నూతనంగా హాట్ ఎయిర్ బెలూన్ ట్రయిల్ రన్ నిర్వహించారు. ఈ బెలూన్ లో పర్యాటకులు కూర్చుంటే దాదాపు 300 అడుగుల ఎత్తులో గాలి వాటానికి అనుగుణంగా బెలూన్ వెళ్తుంది. ఇప్పటికే మాడగడ, వంజంగి, కొత్తవలస , అంజోడా ఫామ్ వద్ద ట్రయిల్ రన్ నిర్వహించారు.



అయితే పద్మాపురం గార్డెన్ వద్ద గాలివాటానికి అనువుగా ఉండటంతో అక్కడ హాట్ ఎయిర్ బెలూన్ ను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. దీనిలో భాగంగానే ఆంధ్ర పర్యాటకం లో ప్రసిద్ధి గాంచిన అరకులోయ ను మరింత అందంగా తీర్చిదిద్దాలని, అలాగే పర్యాటకులను మరింత ఆకర్షించేలా పిఓ అభిషేక్ పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ హాట్ ఎయిర్ బెలూన్ ట్రయిల్ రన్ నిర్వహించడం జరిగిందని, 300 అడుగుల ఎత్తులో అరకు టౌన్ అందాలను వీక్షించేలా హాట్ ఎయిర్ బెలూన్ కనువిందు చేస్తుందని , త్వరలోనే పూర్తిస్థాయిలో హాట్ ఎయిర్ బెలూన్ పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో అందుబాటులోకి వస్తుందని పి వో ఈ సందర్భంగా చెప్పారు. అలాగే పద్మాపురం గార్డెన్ సందర్శన సమయమును కూడా పెంచుతున్నానని తెలిపారు. కాగా ఇటీవల అరకు జైపూర్ జంక్షన్ వద్ద పారా మోటర్ రైడింగ్ ని కూడా పీవో అభిషేక్ పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో ట్రైల్ రన్ నిర్వహించారు. వచ్చే ఏడాదికి అరకు లో మరిన్ని అడ్వెంచర్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా అరకు అందాలను వీక్షించడానికి విచ్చేసిన పర్యాటకలు హాట్ ఎయిర్ బెలూన్ ను తిలకించేందుకు ఉత్సాహం చూపించారు. దీంతో పద్మాపురం ఉద్యానవన కేంద్రం సందర్శకులతో సందడి చేసింది. హాట్ ఎయిర్ బెలూన్ అరకలోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మాపురం గార్డెన్ లో ఏర్పాటు చేసేందుకు పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ ప్రత్యేకంగా కృషి చేశారని , వారికి తమ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నిర్వాహకులు సంతోష్ తెలిపారు.

## సింహవాహనంపై త్రిశక్తి స్వరూపిణి

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ శ్రీ భరత్**

**మాధవదార, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

మాధవధార,సీతాన్నాగార్డెన్స్ లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా శుక్రవారం నాడు మహిషాసుర మర్ధని దేవిగా భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. శుక్రవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయంనకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు,హెూమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ ధర్మ కర్త సనపల కీర్తి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ పెద్ద ఎత్తున్న ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని,దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు మహిషాసుర మర్ధని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని,శరన్నవరాత్రులలో తొమ్మిదో రోజు చాలా ప్రత్యేకమైనది. అమ్మవారు మహిషాసుర మర్ధని దేవిగా దర్శనమిస్తారని,ఈరోజు అమ్మవారి అలంకారం మహిమాన్వితమైన మహిషాసుర మర్ధనీ దేవి అవతారం. అమ్మవారు ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలంతో సింహవాహినియై దుష్టశిక్షణ గావిస్తూ ఉంటుంది. తలచినంతనే సమస్త భయాలను పోగొట్టి ధైర్యాన్ని,స్థైర్యాన్ని ప్రసాదించే మహిషాసుర మర్ధినీ దేవిని దర్శిస్తే సకల భయాలు తొలగిపోతాయని అన్నారు. ఈ సందర్బంగా ఆలయంనకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సనపల కీర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న గ్రామస్తులు,మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## విజయవాడ దుర్గమ్మ ఆలయంలో "అనితమ్మ"

**నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

విజయదశమి పర్వదినాన ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నాను. ఆ జగన్మాత ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని, అందరికీ మంచి జరగాలని వేడుకున్నారు అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

## మధురంగా అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన .

**జగదాంబ, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

హెచ్ బి కాలనీ త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీ శారద అన్నమయ్య సంగీత విద్యాలయం వ్యవస్థాపకులు పారుపల్లి సత్యనారాయణ గారి సారధ్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి నివేదించే లడ్డులో కల్తీ జరిగిన కారణంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని మన్నించమని వేడుకుంటూ అపరాధ ప్రాయశ్చిత్త సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని సాహితీవేత్త పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్లు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . ఈ సందర్భంగా పారుపల్లి శ్రీరామచంద్రమూర్తి భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామివారిని భక్తితో స్మరించాలి తప్ప వెకిలి చేష్టలు చేయకూడదన్నారు . భక్తితో స్మరిస్తే సకల సంపదలు కలుగుతాయని స్వామి వారితో పెట్టుకుంటే పుట్టగతులు కూడా ఉండవని అన్నారు . భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టి ప్రత్యేక జీవో తీసుకురావాలన్నారు . అనంతరం పారుపల్లి సత్యనారాయణ వారి బృందం మధురంగా ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు , ప్రసాదంపై పలు భక్తి గీతాలు విచ్చేసిన భక్తులందరినీ ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ వి ఎన్ శెట్టి , చాగంటి సోమ సుందర్ , ఆలయ కమిటీ సభ్యులు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# నేడు వాయుగండం

**విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

ఆగ్నేయ బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న హిందూ మహాసముద్రం మీదుగా ఏర్పడిన ఆవర్తనం పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇది ఆ తదుపరి 48 గంటల్లో బలపడి పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాల వైపు కదులే అవకాశం ఉందని వెల్లడించారు. దీని వలన బుధ, గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని సూచించారు.

భారీవర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హెూల్స్ కు దూరంగా ఉండాలని అలాగే భారీవర్షం పడేప్పుడు బయట ఉన్నట్లయితే ఒరిగిన విద్యుత్ స్థంబాలు, తీగలు, చెట్లు, హెూర్డింగ్స్ క్రింద ఉండకుడదని సురక్షిత భవనాల్లో ఉండాలని సూచించారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. రానున్న నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండనున్నట్లు విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ వివరించారు.

విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా మరియు పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ , గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**15 అక్టోబర్, మంగళవారం :**

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్ మరియు గుంటూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**16 అక్టోబర్, బుధవారం :**

పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౹ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, కర్నూలు, నంద్యాల, అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## హుదూద్ విలయానికి పదేళ్లు


**విశాఖను వణికించిన హుదూద్‌తో భూగర్భ విద్యుత్‌కు శ్రీకారం**

**విశాఖపట్నం, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

హుద్ హుద్ అనే పదం వింటే విశాఖ వాసులకు ఇప్పటికీ ఆ రోజులు కళ్ళ ముందు ఉన్నట్టే ఉంటుంది. సరిగ్గా 10 ఏళ్ల క్రితం విశాఖపట్నం వనికించిన పదం పేరు హుద్ హుద్. ఆనాడు సృష్టించిన తుఫాను ఇంత అంత కాదు. ఆ విలయానికి ఒక చరిత్ర ఉంది. గంటకు 200 కిలోమీటర్ల పైగా హుద్ హుద్ విశాఖ తీరాన్ని తాకినప్పుడు నగరంలో అనేక ఇల్లు , భవనాలు, చెట్లు ధ్వంసం అయ్యాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది రోడ్లు పై చెట్లు విరిగి పడి రోడ్డుపై కనీసం నడిచేటందుకు కూడా వీలు లేకుండా పోయింది. సృష్టించిన బీభత్సానికి రాత్రి నుండి ప్రతి ఒక్కరు ప్రాణాలు ముప్పట్లో పెట్టుకొని ఉన్నారు. సరిగ్గా పదేళ్ల క్రితం 2014 అక్టోబర్ 12 తుఫాను విశాఖ తీరం దాటింది. గంటకు 220 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులు నగరాన్ని వనికించింది. రాత్రి 8 నుండి 12 వరకు గాలులతో విధ్వంసం సృష్టించింది. తర్వాత ఇంతసేపు విరామం ఇచ్చిన తర్వాత భారీ గాలులతో కూడిన వర్షం పడింది. తుఫాన్ సమయంలో గాలులు ఎంత బలంగా వీచే అంటే షో రూమ్ లో ఉన్న కార్లు సైతం గాలిలో ఎగిరి రోడ్డుపైన పడ్డాయి. విశాఖ పోర్టు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్లో కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి రోజు నుండి పది రోజులు పాటు నగరంలోనే ఉండి విశాఖకలెక్టరేట్లో బస చేసి దగ్గరుండి పర్యవేక్షించారు. ఆనాటి చంద్రబాబు సేవలు విశాఖ ప్రజలు నేటికీ మర్చిపోలేని గుర్తులుగా మిగిలిపోయాయి. దీంతో విద్యుత్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఒక సాహసోపై నిర్ణయానికి తీసుకున్నారు. అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ కు రూపకల్పన చేశారు ముందుగా బీచ్ రోడ్లో గల ప్రాంతాలు ఈ కేవలం వ్యవస్థ ఏర్పాటు చేశారు.

# పాపికొండల్లో పర్యాటకుల సందడి

**గోదావరి జలపాతంలో వడివడిగా సాగుతున్న బోటు ప్రయాణం**



**వి.ఆర్.పురం, అక్టోబర్, 13, ప్రభాతవార్త**

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన పాపికొండల్లో పర్యాటకుల సందడి మొదలైంది. గోదావరి వరదల నేపథ్యంలో జూన్ చివరి వారంలో పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది. గోదావరిలో ప్రమాద స్థాయి నుండి నీరు తగ్గటంతో, అధికారులు మూడు నెలల విరామం తరువాత శనివారం నుండి పాపికొండల విహారయాత్రకు అనుమతులు ఇచ్చిన విషయం విధితమే. పాపికొండల విహారయాత్ర పునఃప్రారంభమైన రెండవ రోజు, ఆదివారం నాలుగు బోట్లు పర్యాటకులతో విహారయాత్రకు బయలుదేరి వెళ్ళాయి. పట్టణాలు, నగరాల్లో నిత్యం బిజీ బిజీగా గడిపే వారు, ఇక్కడి ప్రకృతి వడిలో సేద తీరేందుకు ఎంతగానో ఇష్టపడుతుంటారు. గల గల పారే గోదావరి పరవళ్ళ పై వడివడిగా సాగే బోటు ప్రయాణం చేసి,ఎంతో తృప్తి పొందుతుంటారు.

**పాపికొండల విహారయాత్ర సాగేదిలా**

పాపికొండల విహారయాత్ర ప్రస్తుతానికి గోదావరికి దిగువ దేవీపట్నం మండలం, గండి పోశమ్మ రేవు నుండి, గోదావరి ఎగువన వి.ఆర్.పురం మండలం, పోచవరం రేవు నుండి సాగుతుంది. పోచవరం రేవు నుండి పాపికొండల విహారయాత్ర చేయాలనుకునేవారు, భద్రాచలం నుండి 65. కిమీ దూరంలోని వి.ఆర్.పురం చేరుకోవాల్సి ఉంటుంది. వి.ఆర్.పురం నుండి 18. కీమీ దూరంలోగల పోచవరం రేపు చేరుకోవాలి. పోచవరం రేవు నుండి ఉదయం 10.గంటల నుండి పర్యాటకులతో పాపికొండల విహారయాత్ర బోట్లు బయలుదేరి వెళ్తుంతుంటాయి. ఉదయం 10.గంటలకు ప్రారంభమైన పాపికొండలు విహారయాత్ర, సాయంత్రం నాలుగు గంటలకు గమ్యం చేరటంతో ముగుస్తుంది.

**బ్యాంబో హట్స్ (ఎదురు గుడిసెలు)లకు అందని అనుమతులు.........**

పర్యాటకులు ప్రకృతి ఒడిలో ఒకరోజు పాటు బస చేసేందుకు కొల్లూరు గ్రామం వద్ద, పాపికొండల సమీపాన ఇసుక దిబ్బల్లో ఉండే బ్యాంబో హట్స్ (ఎదురు గుడిసెలు)లకు ఇంకా అనుమతులు రాలేదు. పాపికొండలు విహారయాత్ర లో ప్రధాన ఆకర్షణ బ్యాంబో హట్స్ అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతో ఆకర్షణీయమైన ఎదురు గుడిసెలు, నిర్వాహకులతోపాటు అక్కడి కొండరెడ్లకు ఉపాది కల్పించేవి. గత వైసిపి ప్రభుత్వంలో పాపికొండల అభయారణ్యం పేరిట అటవిశాఖ వారు బ్యాంబో హట్స్ ను నిలిపివేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చినందున,త్వరలో బ్యాంబో హట్స్ కు అనుమతులు అచ్చే అవకాశం ఉంది. ఆమేరకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.



**బోటు శికారుకు టికెట్ల ధరలు ఇలా ఉన్నాయి......**

పాపికొండల విహారయాత్ర టికెట్ల ధరలు ఈ విధంగా ఉన్నాయి. పెద్దలకు రూ.950 కాగా, పిల్లలకు రూ.750 రూపాయలు. పాపికొండల విహారయాత్ర చేయాలనుకునేవారు టికెట్లను ఆన్ లైన్ ద్వారా పొందవచ్చు. లేదా బోట్ పాయింట్ (రేవు) లోనైనా తీసుకోవచ్చు. పర్యాటకులు చెల్లించే పై రుసుము తోనే బోటు ప్రయాణంతోపాటుగా, ఉదయం బోటు ఎక్కగానే టిఫిన్,టీ అందిస్తారు. మధ్యహ్నన్నం రుచికరమైన శాఖాహార భోజనం, సాయంత్రం 3.గంటలకు బిస్కెట్,టీ అందిస్తారు. రాక పోకలు తో కలుపుకొని, సుమారు 6.గంటల పాటు గోదావరి జలపాతం పై పచ్చని కొండలు, గుట్టల నడుమ సాగే పాపికొండల విహార యాత్ర ప్రతీ పర్యాటకునికి జీవితంలో మరసిపోని అనుభూతిని కల్పిస్తుంది.



## అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడుతున్న గొర్రెలు



వి.ఆర్.పురం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

మండలం కేంద్రం రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో అంతుచిక్కని వ్యాధితో, గత వారం రోజులుగా గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. ఆదివారం మోడెం వెంకటేష్ అనే రైతుకు చెందిన 5.గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధిత రైతుతో పాటుగా, గ్రామానికి చెందిన మోడెం వీరస్వామి, కట్టి బోయిన రాజు మరికొందరు రైతుల గొర్రెలు సైతం మృత్యువాత పడ్డాయి. ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకు ఒక్కొక్క రైతు 10 నుండి 20 గొర్రెల వరకు కోల్పోయినట్లు వారు చెప్తున్నారు. మరణించిన గొర్రెలు మరణించగా, ఉన్న గొర్రెలు సైతం వ్యాధి బారిన పడి మృత్యుతో పోరాడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి బారిన పడిన గొర్రెలకు వైద్యం అందించే పశువర్ధక శాఖ వారు ఎవరు అందుబాటులో లేరని వారు ఆరోపిస్తున్నారు.

**పశు వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి - రైతు మోడెం నరేష్.........**



అంతుచిక్కని వ్యాధితో గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని, తక్షణమే జిల్లా పశు వైద్య శాఖ అధికారి స్పందించి గ్రామంలో వెంటనే పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, గొర్రెలకు చికిత్స అందించాలని స్థానిక రైతు మోడి నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పశు వైద్యశాల ఎదుట టెంటు వేసి ధర్నా చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## పొంచి ఉన్న భారీ వర్షాల ముప్పు



### అప్రమత్తం చేస్తున్న అధికారులు

వి.ఆర్.పురం, అక్టోబర్, 13, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. అది కాస్త తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందింది. దీని కారణంగా మన్నెంలో నేటి నుండి మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే ముప్పు పొంచి ఉంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదివారం ఈ మేరకు స్థానిక తహసీల్దార్ సుబ్బారావు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. చేపల వేటకు ఎవరు గోదావరి కి వెళ్ళవద్దని హెచ్చరించారు. తుఫాను నేపథ్యంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అప్రమత్తం అయ్యారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు.

## పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

### విజయవంతం చేయండి

మాకవరపాలెం అక్టోబర్, 13, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ప్రతి పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతాయని మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు తెలిపారు. ఈ మేరకు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ స్పీకర్ స్థానిక శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలు మేరకు కార్యక్రమం విజయవంతంగా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆర్ వై పాత్రుడు తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గం ఇటీవల అయ్యన్నపాత్రు మంజూరు చేసిన అభివృద్ధి నిధులు శంకుస్థాపన కార్యక్రమం ప్రతి గ్రామంలోనూ చేపట్టనున్నట్లు తెలిపారు. మాకవరపాలెం మండలానికి ప్రతి పంచాయతీకి 10 లక్షల రూపాయల తక్కువ కాకుండా అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 14వ తేదీ నుంచి జరిగే పల్లెపండుగా కార్యక్రమంలో పార్టీ నిర్ణయించిన ప్రకారం ప్రతిరోజు మూడు పంచాయతీలు శంకుస్థాపన కార్యక్రమాలు పట్టడం జరుగుతుందని పాత్రుడు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 14వ తేదీన మండలంలోని తూటిపాల,కొత్త తూటిపాల, బూరుగుపాలెం గ్రామాల్లో పల్లె పండుగా కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవ్వాలని ఆర్ వై పాత్రుడు పిలుపునిచ్చారు. మాకవరపాలెం మండలంలో సెప్టెంబర్ 14 నుండి 21వ తేదీ వరకు జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 20 తేదీన అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రాచపల్లి పంచాయతీ కొత్తపాలెంలో జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని అక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని పాత్రుడు తెలిపారు.

## ఆ.. యువకులు ముందుకు వచ్చారు.. గొయ్యిని పూడ్చారు..



నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

ప్రయాణికుల గోడును వినిపించుకోలేని అధికారులు వైపు చూడకుండా ఆ యువకులు ముందుకు వచ్చి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేటట్లు రహదారి మార్గంలో ఏర్పడిన ఆ గొయ్యెను సొంత సామాగ్రి తో పూడ్చారు. మండలంలోని రాజయ్యపేట గ్రామానికి వెళ్లే రహదారిలో పెద్ద గొయ్యి ఏర్పడిన విషయం పాఠకులకు తెలిసినదే..! ఈ గొయ్యి వలన ప్రయాణికులు ప్రమాదాలు గురవుతున్నారని పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ స్పందించకపోవడంతో ఆ గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు పిక్కి స్వామి ముందుకు వచ్చి ఆ గొయ్యిని పూడ్చే పనిలో పడ్డారు. ఈ మేరకు శనివారం స్వామి ఆధ్వర్యంలో పేర్లనల్ల, పొన్నాడ భూలోక, పిక్కి కుమారస్వామి లు కలసి సొంత సామగ్రిని తీసుకొచ్చి ఆ గొయ్యిని పూడ్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వతమైన కల్వర్టును నిర్మించాలని స్వామి డిమాండ్ చేశారు.

## జనవాణి ఫిర్యాదులను హోంమంత్రి అనితకు అందజేసిన 'బోడపాటి'

నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



జనసేన రాష్ట్ర కారదర్శి బోడపాటి శివదత్ పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు నెలరోజులు పాటు జనవాణి కార్యక్రమం నిర్వహించి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి వివిధ సమస్యలపై జన వాణి ద్వారా ప్రజలు అందించిన అర్జీలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివదత్ ఆదివారం అందజేశారు. ఏ ఏ సమస్యలపై వినతలు వచ్చాయో వాటిని హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన వంగలపూడి సమంత శాఖలతో మాట్లాడి సమస్యలన్ని పరిష్కరిస్తామని చెప్పారు. శివ దత్త తో పాటు కలిసిన వారిలో జనసేన పార్టీ జిల్లా మండల శాఖ నాయకులు ఆకేటి గోవిందరావు, కురుందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, యలమంచిలి చందర్రావు, వెదుళ్ళ పాలెం బాబ్జి తదితరులు ఉన్నారు.

## ఘనంగా "ఇందుకూరి" పుట్టినరోజు వేడుకలు





నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

ప్రముఖ సంఘ సేవకులు, టిడిపి నాయకులు ఇందుకూరి రవిరాజు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఒడిమెట్ట, నామవరం ప్రాంతంలో విద్యార్థులకు పాఠశాలకు వెళ్లే ముందు కూర్చునేందుకు బస్సు సెంటర్లో బెంచీలను ఏర్పాటు చేశారు. అతిథి గృహంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్, తుని ప్రాంతానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకులు అబ్బాయి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, వేచలపు జనార్ధన్ లు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సోదరుడు ఇందుకూరి సుధారాజు, దండు బలరామరాజు, పీకే పల్లి నాయుడు, అయినంపూడి రామకృష్ణంరాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, గుంటపల్లి నాగేశ్వరరావు, దండు బలరామరాజు, కోన అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## 'బోడపాటి'ని సత్కరించిన హోంమంత్రి వంగలపూడి అనిత..

నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్గా జనసేన పార్టీ నుంచి బాధ్యతలు చేపట్టిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ను రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ ఘనంగా సత్కరించారు. మండలం లోని సారిపల్లిపాలెం లో ఉన్న మంత్రి స్వగృహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా బోడపాటి శివదత్ దసరా శుభాకాంక్షలు చెబుతూ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు .కూటమి తరపున పాయకరావుపేట నియోజకవర్గానికి ఇటువంటి అవకాశం దక్కిన సందర్భంగా శివ దత్తు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కు ముందుగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శివదత్తును ను అభినందించారు. గడచిన ఐదేళ్లలో సివిల్ సప్లయి విభాగం నిర్వీర్యమైపోయిందని, ఈసారి నాణ్యమైన సేవలు ప్రజలకు అందేలా కృషి చేయాలని మంత్రి అనిత శివ దత్తకు సూచించారు. మంచి అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని, అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితం వుంటుందని చెప్పారు.కార్యక్రమంలో పలువురు టిడిపి,జనసేన నేతలు శివ దత్తును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిల్లా, మండల నాయకులు గొర్ల రాజబాబు, మద్దూరి నారాయణరావు, గింజల లక్ష్మణరావు విలియం కేరి, అమలకంటి అబద్ధం తో పాటు జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు తదితరులు ఉన్నారు.

## తపోవనం ఆశ్రమంను సందర్శించిన హోంమంత్రి 'వంగలపూడి అనిత'





నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా తుని మండలం తపోవనం ఆశ్రమాన్ని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ శనివారం సందర్శించారు. ముందుగా రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితకు వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం విజయదశమి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ వారి నిర్వహించిన పూజా కార్యక్రమాలలో హెూం మంత్రి అనిత పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందారు. కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి అనితను స్వామీజీ ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ పీఠాన్ని సందర్శించే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అనితమ్మ అన్నారు.

## అమ్మవారికి అనితమ్మ ప్రత్యేక పూజలు







పాయకరావుపేట/నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



పాయకరావుపేటలో పట్టణంలో దుర్గ నగర్ లో కనక దుర్గ అమ్మవారిని,దుర్గాలమ్మ చెట్టు వద్ద దుర్గమ్మతల్లిని దర్శించుకున్న హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా పూజలు చేశారు ఆలయానికి వచ్చినందుకు అర్చకులు ఆలయ అధికారులు గ్రామ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. విజయదశమి పర్వదినం సందర్భంగా కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న హెూం మంత్రి వంగళపూడి అనిత సత్కరించిన గ్రామస్తులు పార్టీ నాయకులు అమ్మవారి రూపాన్ని అందజేశారు. ఆమెతో పాటు దర్శించుకున్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జిల్లా పార్టీ నాయకులు గొర్ల రాజబాబు, మజ్జురి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను, రమాకుమారి , గుటూరు శ్రీనివాస రావు ఉన్నారు.

## ఘనంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు..

### అమ్మవారి అలంకరణతో వివిధ రూపాలు, పోటెత్తిన మహిళలు...



నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నక్కపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వివిధ రూపాల్లో అమ్మవారిని ఉంచి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. పట్నంలోని మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కుంకుమ పూజలకు మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారిని వివిధ రూపాల్లో చూసి పులకింతరయ్యారు.

## జడ్డంగిలో ఘనంగా దుర్గమ్మకు సారె కార్యక్రమం

రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త



దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా జడ్డంగి గ్రామ ఆలయంలో భక్తులు నుండి ఒక్కో రోజు ఒక్కో అవతారంలో పూజలను అందుకొంటున్న దుర్గమ్మ కు సారె కార్యక్రమాన్ని 12 తేదీన ఘనంగా నిర్వహించారు. బాజాబజంత్రీలతో ప్రతీ ఇంటి నుండి మహిళలు స్వీట్లు తీసుకొని అమ్మవారి ఆలయానికి భజనలు, భవాని నామస్మరణతో చేరుకొన్నారు. వందకు పైనా వివిధ రకాల స్వీట్స్ తో ఆలయం అంతా నిండిపోయింది. పూజలు చేసి, హారతులను ఇచ్చి గ్రామ ప్రజలు అందరూ ఆరోగ్యంతో ఆనందంగా ఉండేలా చూడాలని దుర్గాదేవిని కోరుకున్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం..

### పట్టించుకోని ఆర్.అండ్.బి అధికారులు

### భయపడుతూ ప్రయాణమే.





రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

ప్రమాదం పొంచి ఉన్న ఆర్.అండ్.బి . అధికారులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. నాలుగు జిల్లాలు మధ్య నిత్యం రాకపోకలు జరిగే రహదారి ప్రాంతం కూడా ఇదే. చెరుకుంపాలెం పంచాయితీ బోర్నగూడెం గ్రామ సమీపంలో గత నెల 8 తేదీన ఆర్.టి.సి బస్సు లోయలో పడిపోయి ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఇక్కడ రోడ్డుకు చేరి ఉన్న ఇనుప వంతెనలో ఒక వైపు వంతెనను బస్ డీ కొట్టడంతో పూర్తిగా పడిపోయింది. ప్రమాదకర మలుపు అని కనీసం హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. ఈ వంతెన క్రింద 15 అడుగులు లోతులో కాలువ ఉంది. దట్టమైన అటవీ ప్రాంతంతో బాటు కిలోమీటరు దూరంలో బోర్నగూడెం గ్రామం ఉంది. ఆర్.అండ్ బి.శాఖ వారు నేటికీ చర్యలను చేపట్టలేదు. అనకాపల్లి, అల్లూరిజిల్లాల నుండి కాకినాడ, రాజమండ్రి, కోనసీమ , ఇతర పట్టణాలకు వెళ్ళడానికి ఇదే రహదారిపై నిత్యం రాకపోకలను సాగిస్తుంటారు. సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు..

## సారాతో పట్టుబడితే పి.డి యాక్ట్ కింద కేసు నమోదు.

### సారా బట్టీపై పోలీసులు దాడులు.- నలుగురు సారాతో అరెస్టు

రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

సారాతో పట్టుబడితే పి.డి.యాక్ట్ పై కేసు నమోదు చేస్తామని రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు. 11 తేదీన రాజవొమ్మంగి శ్రీరామ్ నగర్ సమీప రిజర్వు అటవీ ప్రాంతంలో సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్.ఐ. నరసింహ మూర్తి , సిబ్బంది దాడులను నిర్వహించారు. 300 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేసి 20 లీటర్లు సారాతో ఆర్. కన్నబాబు, ఎన్. వెంకటరాజు లపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్.ఐ అన్నారు.

## జడ్డంగిలో దాగర్లమ్మ వారి ఊరేగింపు..

### కలశాలు పల్లకీలో కనకదుర్గమ్మ ఊరేగింపు





రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

దేవీశరన్నవ రాత్రులు పూజల్లో భాగంగా జడ్డంగి చైతన్య నగర్ సమీపంలో దాగర్లమ్మ తల్లి ఆలయం వద్ద భక్తులు నుండి పూజలను అందుకొని దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. జడ్డంగి గ్రామ వీధుల గుండా ఊరేగింపు సాగింది. అనంతరం ఉత్సవ అమ్మవారి విగ్రహాన్ని మదేరు వాగులో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు.15 తేదీ మంగళవారం దాగర్లమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అలయకమిటీ వారు తెలిపారు.జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో పూజలను అందుకొన్న అమ్మవారిని పల్లకీలో ఉరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కలశాలతో మహిళలు భవానీ నామస్మరణతో ఊరేగింపు జరిగింది. సాయంత్రం అలయంవద్ద పూజలు అనంతరం తమ సమస్యలు తీరాలంటూ షమీ వృక్షానికి పూజలను చేసారు. ఒక కాగితంపై కోర్కెలు తీరాలంటూ వ్రాసి చెట్టుకు కట్టారు.

## నేటి నుండి పల్లె పండగ..

### ఏర్పాటు పూర్తి చేసిన అధికారులు...

ఎలమంచిలి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

మండలంలోని ఏటికొప్పాక మేజర్ పంచాయతీలో నేటినుండి గ్రామస్థాయిలో నిర్వహించే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పాల్గొన్నట్లు అధికారులు తెలియజేశారు ప్రతి పంచాయతీలోని పరిధిలో ఈ సంవత్సరంలో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామాలలో కోర్టు ఏర్పాటు చేయాలని సంబంధించిన అధికారులు నాదేశించినారు. గ్రామాలలో చేపట్టబోయే పనులకు ప్రతి పని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని దాని ఉద్దేశంతోటే ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని పంచాయతీ పరిధిలో చేపట్టిపోయి కార్యక్రమాలు పండుగ వాతావరణం ఎలా కనిపించాలని దానికి అనుగుణంగా నీటి నుండి పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తెలియజేశారు . నేటి నుండి ఈ నెల 20వ తేదీ వరకు మల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామాలలో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదికి వంద రోజులు వేతన ఉపాధి కల్పించడం, సుస్థిరత ఆస్తులు ఏర్పాటు చేసి జీవనోపాదులు మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశం. పల్లె బండ కార్యక్రమంలో 4500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30000 పనులు 100 రోజులు ఉపాధి హామీ కూలీలకు 466.13 లక్షల పని దినాలు కల్పన లక్షల కుటుంబాలకు వంద రోజులు పని జనాలు పూర్తి చేశారు. నేడు ఎలమంచిలి మండల పరిధిలో ఏటికొప్పాక గ్రామంలో ప్రారంభమయ్యే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎమ్మెల్యే ప్రతి గ్రామంలోని పాల్గొంటారని తెలియజేశారు

## అంబరాన్ని అంటిన కనకదుర్గ సంబరం

### హాజరైన సినీ హీరో కిషన్ సందీప్, సినీ దర్శకుడు నక్కిన



అనకాపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

: పట్టణంలోని గవరపాలెం శతకం పట్టు వద్ద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి సంబరం శనివారం రాత్రి అత్యంత వైభవంగా సాగింది . ప్రతి ఏటా దసరా రోజున జరిగే ఉత్సవం ఈ ఏడాది మరింత ఉత్సాహంగా సాగింది. అనకాపల్లి కి చెందిన సినీ దర్శకుడు నక్కిన త్రినాథరావు ఆహ్వానం మేరకు సినీ పరిశ్రమ కు చెందిన హీరో సందీప్ కిషన్, సినీ నటులు లగడపాటి విక్రమ్ సహిదేవ్, హీరోయిన్ సంధ్య, తారక్ పొన్నాప్ప తదితరులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నవ దుర్గల ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు చూసేందుకు పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు రావడంతో రోడ్లన్నీ కిక్కిరిసాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పోలీస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం నుండి మొదలైన నవదుర్గల ఊరేగింపు కనుల పండుగగా సాగింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి నెహ్రూ చౌక్ మెయిన్ రోడ్ మీదుగా చిన్న నాలుగు రోడ్లు జంక్షన్, చేపల బజార్, వన్ వే ట్రాఫిక్ నుండి గవరపాలెం వరకు సాగిన నవదుర్గల ఊరేగింపును తిలకించేందుకు ప్రజలు భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఎదురేగి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు తిలకించేందుకు వచ్చిన భక్తులతో మెయిన్ రోడ్ కిటకిటలాడింది. దాడి జైవీర్ ఆధ్వర్యంలో మేళ తాళాలతో, నేల వేషాలతో ఊరేగింపు సాగింది. అలాగే గవరపాలెం ప్రాంతాల్లో సుమారు 15 స్టేజ్ ప్రోగ్రాములు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో. ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాకులు కాండ్రేగుల నాయుడు, వ్యవస్థాపకులు పీ.వీ రమణ చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు పర్యవేక్షణలో సంబరం ఘనంగా నిర్వహించారు.

## వనకరాయి దుర్గాదేవి ఆలయం వద్ద అన్నదానం




రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

అమినాబాద్ పంచాయితీ వనకరాయి గ్రామంలో దుర్గాదేవి అలయం వద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు మామిళ్ల గంగబాబు, చెదులూరి నాగబాబు, వేమా ఆనంద్, కొప్పిలి జయబాబు, నేదూరి రామకృష్ణ, మావుళ్ళ వీరబాబు, అనుమురెడ్డి శివ కలిసి ఐక్యంగా అన్నదానం ఏర్పాట్లను చేశారు. 800 మంది పాల్గొని భోజనాలను చేశారు. ఈకార్యక్రమంలో కొప్పిలి శ్రీనివాస్ రెడ్డి, వేమా సుబ్బారావు, కొప్పిలి సత్యనారాయణ రెడ్డి, చింతల నూకరాజు, కాకూరి చిన్నారెడ్డి, ఆవూరి సత్యనారాయణ, భారీస్థాయిలో భక్తులు పాల్గొన్నారు.

## బూరుగుపాలెంలో అమ్మవారి

# లడ్డు వేలం రూ.35 వేలు

## దక్కించుకున్న సర్పంచ్ రమణ

మాకవరపాలెం అక్టోబర్, 13, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం దసరా ఉత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రం మాకవరపాలెం బీసీ కాలంలో వేంచేసిన శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయంలోను తామరం జంక్షన్లో వెలసిన అమ్మవారి ఆలయంలోనూ కొత్త వీధిలోని ఏర్పాటుచేసిన అమ్మవారి ఆలయంలోనూ ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని జంగాలపల్లి తూటిపాల బూరుగుపాలెం గ్రామాల్లో 10 రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా బూరుగుపాలెంలో దుర్గా అమ్మవారి లడ్డును నిర్వాహకులు వేలం పాట నిర్వహించగా స్థానిక సర్పంచ్ వబ్బలరెడ్డి వెంకటరమణ రు, 35 వేలకు అమ్మవారి లడ్డును దక్కించుకున్నారు. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు సాంప్రదాయ నృత్యాలతో దసరా ఉత్సవాలు నిర్వహించారు.

## నేడు మద్యం దుకాణాలకు లాటరీ..

### ఎలమంచిలి పరిధిలో 20 దుకాణాలు గాను 561 దరఖాస్తులు...

ఎలమంచిలి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఎలమంచిలి పరిధిలో మూడు మండలాలకు గాను ఎలమంచిలి మున్సిపాలిటీ పట్టణంలో నాలుగు షాపులకు ఎలమంచిలి రూరల్ ప్రాంతంలో మూడు షాపులకు రాంబిల్లి నాలుగు షాపులకు అచ్చుతాపురంలో తొమ్మిది షాపులకు ప్రభుత్వం ప్రకటించిన 20 మద్యం షాపులకు 561 దరఖాస్తులు వచ్చాయని వీటి అన్నిటికీ నేడు డ్రా ద్వారా కేటాయిస్తామని సీఐ తేజ వెంకట కుమార్ తెలిపారు. అనకాపల్లి పట్టణంలో గల సత్యలక్ష్మి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లోకాలమ్మ గుడి రోడ్డు దగ్గర గవరపాలెం నందు డ్రా ద్వారా మద్యం షాపులు కేటాయించబడునని తెలిపారు. డ్రాలో షాప్ దక్కించుకున్న వారికి 15వ తారీఖున అప్పగిస్తారని 16వ తారీకు నుండి కొత్త మద్యం విధానం అమల్లోకి వస్తుందని తెలియజేశారు

## నాన్నకు ప్రేమతో.. సహృదయంతో..!

### తండ్రి పేరుతో గ్రామానికి మైక్ సెట్, మేళ తాళం కుమారుల వితరణ

కొయ్యూరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త



కళ్ళ ముందున్న తండ్రి బాగోగులను పట్టించుకోని ప్రబుద్ధులున్న ఈ రోజుల్లో మృతిచెందిన తండ్రి పై ప్రేమతో అతని జ్ఞాపకార్థం ఓ గ్రామానికి రూ. 50వేల విలువ చేసే మేళతాళం, మైక్ సెట్ వితరణగా అందించిన కొడుకుల సహృదయ ఉదంతమిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని నడింపాలెం గ్రామానికి చెందిన పందల శివ, పందల వరుణ్ , పందల గోవింద్ మొదలగు అన్నదమ్ములు మృతి చెందిన తన తండ్రి క్రీస్తు శేషులు పందల బాబ్జి జ్ఞాపకార్థం బట్ట పనుకుల పంచాయతీ, తీగలమెట్ట గ్రామంలోని తలుపులమ్మతల్లి ఆలయానికి రూ. 50,000 విలువచేసే రాజా మేళతాళం, మైక్ సెట్ ను విజయదశమి సందర్భంగా వితరణగా అందించారు. తండ్రిపై ఉన్న ప్రేమను చాటుకున్న కుమారులను ఈ సందర్భంగా పలువురు అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పందల నానాజీ, పాలపర్తి సత్యానందం, పాలపర్తి సత్యనారాయణ, తీగల మెట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంతో ఆధ్యాత్మికం..అంగరంగ వైభవం..!

### ఊరేగింపులు, అన్నదానాలతో దసరా ఉత్సవాలు



కొయ్యూరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త



మండలంలో దసరా ఉత్సవాలు ఎంతో ఆధ్యాత్మికంగా, అంతకుమించి అంగరంగ వైభవంగా సాగాయి. మండలంలోని కొయ్యూరు, సింగవరం, రేవళ్ళు, ఎం.మాకవరం, మర్రివాడ, పెద మాకవరం, కంటారం, ఆడాకుల, ఆర్.కొత్తూరు, యు.చీడిపాలెం తదితర గ్రామాల్లో దసరా సందర్భంగా నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఆధ్యాత్మికంగా నిర్వహించారు. ముఖ్యంగా కొయ్యూరులో ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్, కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చిన్న, మేడిబోయిన సత్తిబాబు, నాగేశ్వరరావు, రాజేష్, నాని తదితరుల నేతృత్వంలో శనివారం రాత్రి రూ. 2 లక్షల బాణాసంచా కాల్చి సంబరం నిర్వహించారు. అలాగే దుమంతి సత్యనారాయణ, కుమారి దంపతులచే వెజిటేబుల్ బిర్యాని, సాంప్రదాయ బొట్టు ఆహ్వాన కార్యక్రమాలు నిర్వహించగా, మొట్టడం అశోక్ ఆర్థిక సాయంతో మజ్జిగ, అలాగే కిరణ్,ఉషా దంపతులచే పులిహోర భక్తులకు అందించారు. ఆదివారం సాయంత్రం కనకదుర్గమ్మ తల్లిని భారీ ఊరేగింపుతో నిమజ్జనం నిర్వహించారు. సింగవరం లో వెలసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని భక్తులు శనివారం సాయంత్రం భారీ ఊరేగింపుతో, ఆసక్తికర నృత్యాలతో నిమజ్జనం చేశారు. ఇదిలా ఉండగా దసరా సందర్భంగా ఆదివారం మండలంలో భక్తులు సాంప్రదాయ మొక్కులు తీర్చుకొని, మాంసాహారం తీసుకున్నారు. మొత్తం మీద మండలంలో దసరా ఉత్సవాలు సందడి సందడిగా మారాయి.

## దేవర మూవీ విలన్ తారక్ పొన్నప్పని సత్కరించిన నందమూరి అభిమానులు

అనకాపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర లో విలన్ గా నటించిన పొన్నప్పను నందమూరి అభిమానులు శనివారం రాత్రి సత్కరించారు. అనకాపల్లి దసరా ఉత్సవాలలో భాగంగా విచ్చేసిన విలన్ తారక్ పొన్నప్ప (పశురా) ను అనకాపల్లి నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మళ్ళ సంతోష్, అభిమానులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మళ్ళ సంతోష్ మాట్లాడుతూ మేము ఎంతగానో అభిమానించే హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర చిత్రంలో ఒక ప్రత్యేక పాత్రలో కనువిందు చేయడమే కాకుండా త్వరలో దేవర 2 తో రిలీజ్ కాబోతున్న చిత్రంలో కూడా ప్రత్యేకమైన పాత్రలో మీరు ఉంటారని సమాచారం అందిందని అన్నారు. అలాగే మా అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో డైరెక్టర్ నక్కిన త్రినాధరావు సారథ్యంలో అనకాపల్లి టైటిల్ పేరుతో చిత్రం తీయడం, అందులో కూడా మళ్లీ నటించడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. త్వరలో విడుదల కాబోతున్న అనకాపల్లి చిత్రం అమ్మవారి ఆశీస్సులతో ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దాల భీమేష్, బొడ్డెడ గిరీష్, సాయి, ప్రదీప్, మల్లిక్, సాయి, గణేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల అప్రమత్తత అవసరం

### మండల వైసీపీ నేత, అంతాడ సర్పంచ్ సుర్ల చందర్రావు

కొయ్యూరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త



ఈనెల 14 నుండి మూడు రోజులపాటు తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురియనున్నందున ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని మండల వైసీపీ నేత, అంతాడ సర్పంచ్ సుర్ల చందర్రావు కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ – తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే సమయంలో విద్యుత్తు, కాలువలు, పిడుగులు రూపంలో ప్రమాదాల పొంచి ఉండవచ్చునని, దీనిని ముందుగా గుర్తించి ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం తప్పనిసరి అన్నారు. కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలు తాత్కాలిక ప్రత్యామ్నాయ నివాసాలను ఏర్పరచుకోవాలని ఆయన సూచించారు. మారుమూల గ్రామాల ప్రజలు నిత్యావసరాలను ముందుగా ఏర్పరచుకోవాలని ఆయన కోరారు.

## భారీ ఊరేగింపు ఆర్టీసీ దుర్గాదేవీ విగ్రహం నిమజ్జనం

పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త



పాడేరు ఆర్టీసీ దుర్గ గుడి వద్ద దసరా సందర్భంగా నిర్వహించిన నవ రాత్రి మహోఉత్సవాలు దుర్గదేవి విగ్రహ అనుపుతో ఘనంగా ముగిసాయి.దుర్గ గుడి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ శాలలో భారీ దుర్గాదేవి విగ్రహాన్ని ఉత్సవ నిర్వాహకులు ప్రతిష్టించి ప్రత్యేక హోమాలు,పూజలు,అన్నదాన కార్యక్రమాలు,భారీ ఎత్తున భవానీ స్వామి మల దార చేసిన స్వాములతో అమ్మవారి అంబళం పూజ తదిత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.దుర్గ గుడి వద్ద ప్రతిష్టించిన దుర్గ దేవి విగ్రహానికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అనుపు ఉత్సవం ను ఘనంగా నిర్వహించారు.దుర్గమ్మ వారి విగ్రహాన్ని ప్రత్యేక ట్రాలీ లో భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేసి ఆర్టీసీ దుర్గగుడి దగ్గర నుంచి భారీ మందుగుండు సామగ్రి కాలుచుతూ డిజె సౌండ్ సిస్టం తో యువకులు నృత్యాలు చేస్తూ అలాగే పలు అమావార్లు వేషధారణలో నృత్యాలు చేస్తూ పాడేరు పట్టణం అంతా అమ్మవారి విగ్రహాన్ని అణుపు నిమిత్తం ఊరేగింపు నిర్వహించి అనంతరం గెడ్డలో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.ఈ నిమజ్జనం కార్యక్రమం దుర్గాదేవి ఆలయ కమిటీ అధ్యక్షులు రొబ్బి రాము,ఉత్సవ నిర్వాహకులు శ్రీను,నాగరాజు,బుజ్జి,నాగు అప్పారావు,చిన్ని,శివకుమార్, గుడేపు ఉషారాణి,వరలక్ష్మి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పశువర్ధకశాఖ వారిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

వి.ఆర్.పురం, అక్టోబర్, 13, ప్రభాతవార్త



ప్రజలకు అందుబాటులో ఉంటు పశువులకు వైద్యం అందిస్తున్న, స్థానిక పశు వైద్య అధికారి, సిబ్బంది పై అసత్యపు ఆరోపణలు చేస్తున్న వైసిపి నాయకుడు మోడెం నరేష్ తన వైఖరి మార్చుకోవాలని,బిజెపి వి.ఆర్.పురం మండల సహాయ కార్యాదర్శి ఊయిక రత్తయ్య హితవు పలికారు. ఈ మేరకు ఆదివారం రత్తయ్య ప్రభాతవార్త తో మాట్లాడారు. గొల్లగూడెం గ్రామంలో శనివారం గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయని తెలుసుకొని,వెటర్నరీ అసిస్టెంట్ ముత్యాల వెంకన్న బాబులు వెంటనే గొర్రెలకు వైద్యం అందించారని రత్తయ్య తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన పశువైద్యాదికారి వారానికి రెండు రోజులకు మించి విధులు నిర్వహించలేదన్నారు. ఆ అధికారి మోడెం నరేష్ సామాజిక వర్గానికి చెందినవాడు కావటంతో, నరేష్ అతన్ని వెనకేసుకొని వచ్చేవాడని రత్తయ్య ఆరోపించారు. ఇప్పుడు ఉన్న వైద్యురాలు గిరిజన మహిళ అయినందున, ఆమె ఎంత సేవచేసినా నరేష్ ఆమె పై దుష్ప్రచారం చేస్తున్నడన్నారు. అంతే కాక నరేష్ తనంతటకు తాను యాదవ సంఘం నాయకుడిని చెప్పుకుంటున్నడన్నారు. అసలు నరేష్ ను యాదవ సంఘం నాయకుడిగా ఎవరు ఎన్నుకున్నారని రత్తయ్య ప్రశ్నించాడు.

## ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సిపిఐఎం పార్టీ శ్రద్ధాంజలి

పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

ప్రముఖ విద్యావేత్త, పౌర హక్కుల నేత ప్రొఫెసర్ జివస్ సాయిబాబా మృతి పట్ల సిపిఐఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కమిటీ ప్రగాఢ సంతాపాన్ని జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నది.భౌతికంగా నడవలేని స్థితిలో చక్రాల కుర్చీకే పరిమితమైన సాయిబాబా టెర్రరిస్టు నేపంతో దీర్ఘకాలం ఉపచట్టం కింద చేయని నేరానికి జైలు మగ్గిపోయారు. మరణించడం దురదృష్టకరం. ఇది సహజ మరణం కాదు. ప్రభుత్వ నిర్బంధ ఫలితం అర్బన్ నక్సల్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యక వాదులను, మేధావులను వేధించడం తక్షణమే నిలిపివేయాలని సిపిఎం పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

## చాపరాయిలో పర్యాటకుల సందడి




దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 13, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటన కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలిరావడంతో సందడి నెలకొంది. చాపరాయి జల కోసం వద్ద పర్యటకులు చాపరాయి జలపాతం, అంజోడా సిల్క్ పార్క్ తిలకించేందుకు సంఖ్యలో తరలివచ్చారు దీంతో సందడి నెలకొంది.

## కృష్ణాదేవిపేట ఎస్ఐగా తారకేశ్వరరావు

గొలుగొండ అక్టోబర్, 13 ప్రభాతవార్త



కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా %%.తారకేశ్వరరావు శనివారం భాద్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో కృష్ణదేవి పేటకు మహిళా ఎస్ ఐ టీ దివ్య ను నియమించారు. అయితే శనివారం ఎస్ఐ గా తారకేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇంటెలిజెన్స్ లో విధులు నిర్వహిస్తున్న ఈయనను ఉన్నతాధికారులు బదిలీపై ఇక్కడకు రాగ,ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ టి.దివ్య అనకాపల్లి ఎస్ బి .కి జిల్లా అధికారులు బదిలీ చేశారు.

## మాకవరపాలెం మండలంలో జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

మాకవరపాలెం అక్టోబర్, 13, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరముగా సాగుతుంది. ఈ మేరకు ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిగర్ల రాంబాబు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు రాచపల్లి రాచపల్లి జంక్షన్ తామరం గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిగర్ల రాంబాబు మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం గత నెల రోజులుగా గ్రామాల వారిగా చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా శని ఆదివారాలలో పలు గ్రామాల్లో నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసినట్లు రాంబాబు తెలియజేశారు. సభ్యత్వ నమోదుతో పాటు గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి వివరాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మర్రి నాయుడు బిజెపి నాయకులు పిల్లా బాబురావు రుత్తల జమ్మిలు బత్తుల రమేష్ ఎర్ర పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్లపై తేనెటీగలు దాడి

### ఘటనలో నాలుగేళ్ళ చిన్నారి మృతి:, పదేళ్ల బాలుడు ఆసుపత్రిలో చికిత్స:



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

ఆడుకుంటున్న అన్నా చెల్లెల్లుపై తేనెటీగలు దాడి ఘటనలో నాలుగేళ్ళ చిన్నారి మృతి చెందగా పదేళ్ల బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పెదబయలు మండలం, జామిగుడ పంచాయతీ వై.కంఠవరం గ్రామానికి చెందిన వంతాల బొజ్జయ్య కుమారుడు, కుమార్తె ఉదయం చెట్ల వద్ద అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 7 గంటల ప్రాంతంలో చెట్ల వద్ద ఆడుకుంటున్న అన్నాచెల్లెళ్లపై తేనెటీగలు దాడి చేశాయి. వంతల గౌరీ, వంతాల విశ్వలకు తీవ్ర గాయాలు కాగా సమీపంలోని రూడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబులెన్స్ డ్రైవర్ కు ఫోన్ చేశారు. డీజిల్ లేదని రావడం కుదరదని అంబులెన్స్ డ్రైవర్ చెప్పడంతో చిన్నారులను ముంచింగిపుట్టు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నాలుగేళ్ళ బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అన్న విశ్వ చికిత్స పొందుతున్నాడు. కాగా చిన్నారి మృతికి అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణమని, వైసీపీ నేత తెరడ వెంకట్రావు ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారి మృతితో వై.కంఠవరంలో విషాదం చోటుచేసుకుంది.

## వన్యప్రాణులు వేటకు విద్యుత్ వాడితే చర్యలు..

### సిఐ సన్యాసినాయుడు







రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

వన్యప్రాణుల వేటాడటానికి విద్యుత్ వాడితే చట్టపరంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. అమినాబాద్ కాలనీ గ్రామంలో ఆదివారం సాయంత్రం జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అధ్యక్షతన పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ వన్యప్రాణులకు పెట్టిన విద్యుత్ వలన మనుష్యులు ప్రాణాలకు ముప్పు జరుగుతుందని వెల్లడించారు. అడవుల్లో ఉండే వన్యప్రాణులు మనలాంటివే అని అన్నారు. వన్యప్రాణులు పరిరక్షణ కూడా మన బాధ్యత అని వివరించారు. అనంతరం గంజాయి, సారా నివారణకు అందరూ ఐక్యంగా కృషి చేద్దామని సంకల్పం కరపత్రాలను ఇచ్చి ఎస్.ఐ చిన్నబాబు వివరించారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ. చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ లు సుబ్బారావు, రాజ్ కుమార్ , మదన్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## అమినాబాద్ దుర్గాదేవి

# ఆలయం వద్ద అన్నదానం

రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త

అమినాబాద్ గ్రామ సమీప దుర్గాదేవి అలయం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఏడు కుటుంబాలకు చెందిన వారు ప్రతీ ఏడాది దసరా సందర్భంగా ఈ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదానంలో 600 మంది పాల్గొని బోజనాలను చేశారు. ఈకార్యక్రమంలో కొప్పిశెట్టి మాణిక్యాలరావు, వాసంశెట్టి గంగాధర్, కొప్పిశెట్టి నాగసూర్యం, కొప్పిశెట్టి సత్యనారాయణ, వాసంశెట్టి మాణిక్యాలరావు, కాకరపల్లి శ్రీను, కొప్పిశెట్టి రమణ, కొప్పిశెట్టి దుర్గబాబు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

**నేడు జడ్డంగిలో అన్నదానం**

సోమవారం జడ్డంగి దుర్గాదేవి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగనుంది.

# నేడు జిల్లా కేంద్రం పాడేరులో మద్యం షాపులకు లాటరీ

## పాడేరు వి అర్ ఫంక్షన్ హాలు వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్:

## దరఖాస్తు చేసిన వ్యాపారులతో నేడు సందడిగా మారనున్న పాడేరు:

## జిల్లాలో 40 మద్యం షాపులకు 1205 దరఖాస్తులు



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 40 మద్యం దుకాణాలకు పాడేరులోని వీ.ఆర్ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సమక్షంలో మద్యం షాపులు కేటాయింపులకు లాటరీ తీయనున్నట్లు విశాఖ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ వెల్లడించారు. అనూహ్యంగా వైన్స్ షాపులకు దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చాయని సిండికేట్ అవ్వడానికి ఆస్కారం లేకుండా ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందనీ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ స్పష్టం చేసారు. ఆదివారం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ పాడేరులోని విఆర్ పంక్షన్ హాల్ సందర్శించి భద్రతా ఏర్పాట్లు, బందోబస్తుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 40 మద్యం దుకాణాలకు గానూ 1205 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతంలో మంచి స్పందన వచ్చిందని, సిండికేట్ల విషయానికి వస్తే.. అపోహలకు తావులేదని స్పష్టం చేశారు.లాటరీ ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ఉండేందుకు పోలీస్ శాఖ సహకారం తీసుకుంటున్నట్టు అయన తెలిపారు. సోమవారం ఉదయం జిల్లావ్యాప్తంగా పాడేరు లోనే లాటరీ పద్ధతిలో మద్యం షాపులకు లాటరీ తీయనున్న నేపథ్యంలో లైసెన్స్ కు దరఖాస్తు చేసిన వ్యాపారులంతా ఉదయం 8 గంటలకే వి ఆర్ ఫంక్షన్ హాలు కు హాజరు కావలసి ఉండగా దూరప్రాంతాలకు పాడేరు రావటం కోసం ఆదివారం నుంచే వ్యాపారులు పాడేరు చేరుకున్నారు.దీంతో పట్టణంలో ఉన్న లాడ్జీలన్నీ ఫుల్ అయ్యాయి.

**అల్లూరి జిల్లాలో మద్యం షాపులకు అందిన దరఖాస్తులు వివరాలు:-**

అల్లూరి సీతా రామరాజు జిల్లా లో ఉన్న 40 మద్యం షాపులకు ధఖాస్తులు చివరి రోజైన శుక్రవారం రాత్రి ఏడు గంటలకు జిల్లా వ్యాప్తంగా 1205 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న మూడు ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో అందిన దరఖాస్తుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు పట్టణంలో 4 షాపులకు 107 దరఖాస్తులు,హుకుంపేట ఒక షాపుకులో 45 దరఖాస్తులు,జి.మాదుగుల 3 షాపులకు 20 దరఖాస్తులు,పెదబయలు లో 3 షాపులకు 16 దరఖాస్తులు,ముంచ%శీ%గిపుట్టు ఒక షాపుకు 45 దరఖాస్తులు,అరకు లో 4 షాపులకు 98 దరఖాస్తులు,డంబ్రిగూడ 24 దరఖాస్తులు,అనంతగిరి ఒక షాపుకు 36 దరఖాస్తులు,చింతపల్లి మూడు షాపులకు 69 దరఖాస్తులు,జి కే వీధి 2 షాపులకు 26 దరఖాస్తులు,కొయ్యూరు ఒక షాపుకు 46 దరఖాస్తులు,రంపచోడవరం 3 షాపులకు 46 దరఖాస్తులు,దేవీపట్నం ఒక షాపుకు 22 దరఖాస్తులు,వై.రామవరం ఒక షాపుకు 12 దరఖాస్తులు,అడ్డతీగల 2 షాపులకు 35 ధఖాస్తులు,గంగవరం ఒక షాపుకు 23 దరఖాస్తులు,మారెడిమల్లి 47 దరఖాస్తులు, రాజవొమ్మంగి 2 షాపులకు 35 దరఖాస్తులు,చింతూరు 3 షాపులకు 127 దరఖాస్తులు,ఎటపాక 2 షాపులకు 135 దరఖాస్తులు,కూనవరం 62 దరఖాస్తులు,వై అర్ పురం 2 షాపులకు 88 దరఖాస్తులు వచ్చాయని జిల్లాలో మొత్తం 1203 దరఖాస్తులు అందాయన్నారు. 1205 దరఖాస్తుల తో ప్రభుత్వానికి 24 కోట్ల 10లక్షల రూపాయలు దరఖాస్తుల రూపేణా ఆదాయం సమకూరినట్టైంది.

# శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న... స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు

నర్సీపట్నం అక్టోబర్, 13 ప్రభాతవార్త





నర్సీపట్నం శ్రీ శ్రీ శ్రీ దుర్గమల్లేశ్వరి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు, సతీమణి పద్మావతి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, దేవాదాయ శాఖ ఈవో సాంబ శివరావు పూర్ణకుంభంతో స్పీకర్ అయ్యన్న దంపతులను సాదరంగా ఆహ్వానించారు. దుర్గమల్లేశ్వరమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచనం ఇచ్చి, అమ్మవారి తీర్ధ ప్రసాదాలతో పాటు అమ్మవారి ఫోటోను అందజేశారు. ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుకు ప్రారంభించారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, దసరా సందర్భంగా నర్సీపట్నంలో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీని అభినందించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారని తెలిపారు.

# స్పీకర్ అయ్యన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎ.పి.యు.ఎఫ్.ఐ.డి.సి చైర్మన్ పీలా గోవిందు



నర్సీపట్నం అక్టోబర్, 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు గారు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. గోవిందు గారు రాష్ట్రంలో మౌలిక వసతుల పెంపు కోసం జరుగుతున్న ప్రణాళికలను స్పీకర్ గారికి వివరించారు.రాష్ట్రంలో అర్బన్ ఫైనాన్స్ వాడకం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ప్రాజెక్టుల అమలు, తదితర అంశాలపై సమీక్ష చేసారు.

# నేటి నుంచి పాడేరు ప్రభుత్వ వైద్య

## కళాశాలలో 42 మంది వైద్య విద్యార్థులతో ఫౌండేషన్ కోర్సు:



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ నెల 14 వ తేదీ నుంచి విద్యార్థులతో లాంఛనంగా ఫౌండేషన్ కోర్సు ప్రారంభించేందుకు వైద్య కళాశాల యాజమాన్యం ఏర్పాట్లు పూర్తి చేసింది.పాడేరు వైద్య కళాశాలకు 50 ఎంబిబిఎస్ సీట్లు ప్రభుత్వం కేటాయించగా ప్రస్తుతం 42 మంది మెడికల్ విద్యార్థులు ఎంపికయ్యారు. మిగిలిన 8 మంది విద్యార్దులకు కౌన్సెలింగ్ పూర్తి చేసి సీట్లను భర్తీ చేయనున్నారు.నవంబర్ 1వ తేదీ నుంచి ఎం బి బి ఎస్ తరగతులను ప్రారంభించనున్నారు.సోమవారం నుంచి రెండు వారాలు పాటు విద్యార్థుల తల్లిదండ్రులలో పరిచయ కార్యక్రమాలు,వైద్య కళాశాల నియమ నిబంధనలు, యాంటీ ర్యాగింగ్ తదితర అంశాలపై విద్యార్దులకు అవగాహన కల్పించటం జరుగుతుందనీ పాడేరు ప్రభుత్వ వైద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా.హేమలత వెల్లడించారు.వైద్య కళాశాల తరగతులు నవంబర్ 1 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని డా.హేమలత తెలిపారు.వైద్య కళాశాల తరగతి గదులు,వసతి గృహం విద్యార్దులకు అందుబాటులోకి వచ్చాయి.పాడేరు ప్రభుత్వ వైద్య కళ్లాశాల సుమారు 450 కోట్లతో నిర్మిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

# నేటి నుండి పల్లె పండుగ

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అక్టోబర్ 14 సోమవారం నుంచి పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఆగస్ట్ 23వ తేదీ ఒకేరోజు జిల్లాలోని 430 పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో తీర్మానం చేసిన పనులను ప్రారంభించేందుకు, పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభ0 కానుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా చేపడతామని కలెక్టర్ తెలిపారు . సుమారు 413 కోట్ల రూపాయలతో 900 పైగా వివిధ రకాల పనులను ప్రతిపాదించడం జరిగిందన్నారు. సోమవారం నుంచి ఆగస్ట్ 23వ తేదీన పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమోదించిన పనులు ప్రారంభించాలని సూచించారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామసభల్లో తీసుకున్న అర్జీలు పరిష్కారం, తీర్మానాల అమలు చేయాలన్నారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు చేయాలని సూచించారు. పల్లె పండుగలో సీసీ రోడ్లు, తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా సిటిజన్ నాలెడ్జ్ బోర్డులు అందరికీ తెలిసేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం 138 గ్రామపంచాయతీలలో రూ. 12.4 కోట్లతో చేపట్టనున్న 211 పనులకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ 211 పనులలో 28 సీసీ రోడ్లకు 3.98 కోట్లు, మూడు బీటీ రోడ్లకు 1.63 కోట్లు, నాలుగు %ఇఎ% రోడ్డులకు 5.05 కోట్లు, 4 సీసీ డ్రైన్లకు 0.17 కోట్లు, 66 పెరక్యలేషన్ ట్యాంకులకు రూ. 5.51 కోట్లు, ఏడు ఫిష్ పాండ్లకు 3.50 కోట్లు, 35 కమ్యూనిటీ సోక్ ఫిట్స్ కు 13 లక్షలు, 64 రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పథకాలకు 47 లక్షలు తో పనులు ప్రారంభం కానున్నాయని కలెక్టర్ వివరించారు.

# నక్కులమామిడి గ్రామం నుంచి పందిరిమామిడి వరకు రోడ్ నిర్మించండి..



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కీవర్ల పంచాయితీ నక్కు లమామిడి గ్రామం లో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయని నక్కు లమామిడి గ్రామం నుంచి పందిరిమామిడి వరకు ఆరు కిలోమీటర్ల దూరంలో రోడ్ లేక రేషన్ సామాన్లు, ఇతర వస్తువులు తెచ్చుకోవలన, లేదా హాస్పిటల్ కు వెళ్ళాలన్నా మార్గ మధ్యలో ప్రాణాలు పోతాయనే భయాందోళనలతో నివాసిస్తున్నామని గ్రామ ప్రజలు వాపోతున్నారు గ్రామం లో కనీస సదుపాయాలు కూడా లేవనీ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు సదుపాయం కల్పించాలనీ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు డిమాండ్ చేశారు.బొంజునాయుడు ఆదేశాల మేరకు అనంతగిరి మండలంలో పరిషత్ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ చాలా కాలంగా తామంతా చాలా ఇబ్బందులు పడుచున్నామని కావున మాకు కూటమి ప్రభుత్వం అయిన రోడ్డు మంజూరు చేయవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా ఆదివాసీ వికాస్ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్ రావు, జిల్లా యువజన విభాగం డేవిడ్ రాజు (మాజీ ఎంపీటీసీ) తదితరులు పాల్గొన్నారు.

# హోంమంత్రిని కలిసిన వేంపాడు టిడిపి శ్రేణులు..



నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కలిశారు. పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు నాయకత్వంలో కలిసిన ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు, పల్లా రాంబాబు, స్కూల్ చైర్మన్ తోపాటు పలువురు కలిశారు. గ్రామానికి సంబంధించిన పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

# వంజంగి పర్యటక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

## ఎపీ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ సభ్యుడు కిల్లు వెంకట రమేష్ నాయుడు



పాడేరు, అక్టోబర్, 13, ప్రభాతవార్త

శీతాకాలం ప్రారంభంలోనే ఆంధ్ర ఊటీగా పేరుగాంచినటువంటి అరకు పాడేరు చింతపల్లి ప్రాంతాలల్లో పర్యాటకుల సందడితో గిరిజన ప్రాంతానికి కొత్త సోయగాలతో పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. అటు కార్తీక మాసం పురస్కరించుకొని ప్రజలు వేలాది సంఖ్యలో వన భోజన కార్యక్రమాలు ఇటు పర్యాటకుల ఆనంద విహారా యాత్రాలతో ముఖ్య పర్యటక ప్రాంతాలైనటువంటి ఆంధ్ర ఊటీ అరకు, పాడేరు, చింతపల్లి ప్రాంతాలు పర్యాటకులతో ఆహ్లాదకర వాతావరణం నెలకొనే పరిస్థితి ఉంది. ఇటువంటి సందర్భాల్లోస్థానికంగామరుగున పడినటువంటిఅనేక పర్యటక ప్రాంతాలుఅభివృద్ధి చెందినటువంటిపర్యాటక ప్రాంతాలను పర్యాటకులకు అందుబాటులో తేవాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వంలో పర్యాటక శాఖలో సభ్యుడుగాఎన్నుకోబడినటువంటి కిల్లు వెంకట రమేష్ నాయుడు స్థానిక పర్యటకాన్ని మరింత అభివృద్ధి చేయాలని లక్ష్యంతో పాడేరు మండలం వంజంగి పర్యటక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం స్థానిక గిరిజనులకు మరింత ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం కోసం స్థానిక ప్రజలతో చర్చించి పర్యాటక ప్రాంతంలో వస్తున్న పర్యటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని లక్ష్యంతో నూతన పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅరకు పాడేరు చింతాపల్లి ప్రాంతాలల్లో పర్యాటకం మరింత అభివృద్ధి చెందాలని స్థానికులకు దక్కాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు వ్యక్తి మృతి..

ఎలమంచిలి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



రైతు పొలంలో యూరియా జల్లుతుండగా పాము కాటుకు గురై చెందినట్లు టౌన్ ఎస్ఐ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని ధర్మవరాని కి చెందిన కొలపాటి సన్యాసిరావు (53) తన కౌలు పొలంలో పొలానికి యూరియా జల్లుతుండ గా పాముకాటుకు గురై వెంటనే స్థానికులు ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించార ని టౌన్ ఎస్ఐ సావిత్రి తెలిపారు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆన్‌లైన్ అప్పులుచేసి మోసపోవద్దు..

## ఎస్ఐ నరసింహమూర్తి

రాజవొమ్మంగి అక్టోబర్, 13, ప్రభాతవార్త



ఆన్ లైన్ అప్పులు చేసి ఎవ్వరూ. మోసపోవద్దని రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహమూర్తి అన్నారు. ఆదివారం సాయంత్రం పోలీస్ జనమైత్రి కార్యక్రమం జరిగింది. విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడకూడదన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం కూడా నేరమన్నారు.యువత సారా, గంజాయి వంటి మత్తు పదార్దాల జోలికి పోరాదని అన్నారు. ఈకార్యక్రమంలో. సర్పంచ్ చీడి శివ, ఎస్.ఐ నరసింహమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

# కూనవరం ఎస్ఐ లతశ్రీ



కూనవరం అక్టోబర్, 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కూనవరం యస్. ఐ. గా లతశ్రీ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. గతంలో ఈమె దుసర్తి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి ఇక్కడకు బదిలీ పై రావటం జరిగింది. గతంలో యస్. ఐ. గా పనిచేసిన శ్రీనివాస్ ను జిల్లా యస్. పి. కార్యాలయానికి బదిలీ చేయటం జరిగింది.

# ముమ్మరంగా సాగుతున్న ఓటు నమోదు పత్రాల పంపిణీ

నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త



రాజరాజేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఓటు నమోదు పత్రాలను ఉంచి పూజ అనంతరం ఆదివారం అనకాపల్లి జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు నల్లపరాజు సీతారామరాజు కి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను అందజేసిన పిఆర్టియు ఎస్. రాయవరం బృందం సీతారామరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సాధించడం సంక్షేమాన్ని అనుసరించడం పి ఆర్ టి యు సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ గారు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు.. బారులు తీరిన భక్తులు

నక్కపల్లి, అక్టోబర్, 13, ప్రభాతవార్త





దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయదశమినాడు సంత వద్ద ఉన్న అమ్మవారి ఆలయానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త అల్లాడ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ తోపాటు పట్టణానికి చెందిన పలు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. అల్లాడ తాతారావు పాటు కుటుంబ సభ్యులు అల్లాడ కుటుంబాలు అమ్మవారిని దర్శించుకున్నారు. ధర్మకర్త అల్లాడ సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారు ఈ ఏడాది నక్కపల్లి మండలానికి శుభం కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించమని చెప్పారు. మండలంలోని భక్తిశ్రద్ధలతో భక్తులు విజయదశమి జరుపుకున్నారు. పలుచోట్ల గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడింది.

# డిసెంబరు 1 న భీమిలి ఉత్సవ్

## ప్రతి ఏటా కోలాటం పోటీల నిర్వహణ : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు







భీమిలి, అక్టోబర్, 13, ప్రభాతవార్త

భీమిలి ఉత్సవ్ ను డిసెంబర్ 1 వ తేదీన ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. శ్రీమతి గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో నిర్వహించిన కోలాటం పోటీల విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా భీమిలి ఉత్సవ్ జరిపిస్తామని చెప్పారు. కళాకారులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. పండుగ వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విశాఖ ఉత్సవ్, భీమిలి ఉత్సవ్ లను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి ఏటా కోలాటం పోటీలను నిర్వహిస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ పోటీల్లో నియోజకవర్గంలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల నుంచి 60 కోలాటం బృందాలు పాల్గొన్నాయని పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలిలో నిర్వహించిన కోలాటం పోటీలు తననెంతో ఆకట్టుకున్నాయని, తాను కూడా గాజువాకలో ఈ పోటీలను నిర్వహిస్తానని ప్రకటించారు. సీనియర్స్ విభాగంలో చిప్పాడ (భీమిలి), గెద్దపేట (పద్మనాభం), ముచ్చర్ల (ఆనందపురం)లకు, జూనియర్స్ విభాగంలో పాండ్రంగి (పద్మనాభం), యాత కుమ్మరపాలెం (భీమిలి), చందక (ఆనందపురం)లకు ట్రోఫీలతో పాటు వరుసగా రూ.50,116, రూ.25,116, రూ.15,116 నగదు బహుమతులు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు తదితరులు అందించారు. ప్రతిభ కనబరిచిన గొట్టిపల్లి (ఆనందపురం) కోలాటం బృందానికి రూ.10,116 నగదు బహుమతి ఇచ్చారు. భీమిలి ఈ.ఓ.ఆర్.డి. రమేష్ నాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, యువ నాయకుడు గంటా రవితేజ, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, బీజేపీ ఇంచార్జీ కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.



# 'హరిహర వీరమల్లు' మొదటి గీతం విడుదల తేదీ ఖరారు



**ప్రాంతీయ భాషా** చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్దిమంది కథానాయకులలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరిహర వీరమల్లు పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రేక్షకులకు ప్రత్యేకమైన, మరపురాని థియేట్రికల్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ప్రజా సేవకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిత్రీకరణకు విరామం ఇచ్చిన పవన్‌కళ్యాణ్, ఇటీవలే తిరిగి చిత్రీకరణలో పాల్గొన్నారు. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్ర బృందం చిత్రీకరించింది. పవన్‌కళ్యాణ్‌తో పాటు 400-500 మంది ఆర్టిస్టులు పాల్గొంటే ఈ భారీ యుద్ధ సన్నివేశానికి యాక్షన్ దర్శకుని ప్రత్యేకంగా నియమించారు.

ఇప్పుడు, దసరా శుభ సందర్భంగా నిర్మాతలు చాలా ప్రత్యేకమైన వార్తను ప్రకటించారు. త్వరలోనే ఈ సినిమా నుంచి గీతం విడుదల కానుంది. పవన్‌కళ్యాణ్ అభిమానులతో పాటు తెలుగు సినీ ప్రియులు ఆనందపడే మరో విషయం ఏంటంటే తెలుగులో ఈ పాట స్వయంగా పవన్ పాడారు. ఈ గీతాన్ని ఇతర భాషల్లో ఇతర గాయకులుపాడారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మాతలు విడుదల చేసిన ఆసక్తిరకమైన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ తన ప్రత్యర్థులపై శక్తి త్రిశూలాన్ని ప్రయోగించినట్లు మూడు బాణాలను గురిపెట్టారు. ఈ పోస్టర్ చూశాక, ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద ట్రిపుల్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలనే లక్ష్యంతో తన అభిమాన నటుడు ఉన్నాడని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక అక్టోబరు 14 నుంచి మళ్లీ చిత్రీకరణ మొదలవుతుందని, నవంబర్ 10 నాటికి మొత్తం చిత్రీకరణ పూర్తి అవుతుందని నిర్మాతలు తెలిపారు. సామ్రాజ్యవాదులు, అణచివేతదారులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఒకయోధుని అలుపెరగని పోరాటమే ఈ సినిమా అని నిర్మాత వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు, యూనిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలకపాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది. లెజెండ్ నటుడు అనుపమ్ ఖేర్, సచిన్‌ఖేడ్ ఖర్, కోట శ్రీనివాస్, తనికెళ్ల భరణి, మురళీశర్మ, అయ్యప్పశర్మ, సునీల్, నీహార్‌కపూర్, సుబ్బరాయ శర్మ, సుబ్బరాజు, కబీర్ దుహన్ సింగ్, నాజర్ రఘుబాబు, నర్రా శ్రీను, దలీప్ తాహిల్, అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ తదితరులు ఈచిత్రంలో ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ అభిమానుల అంచనాలను దృష్టిలో ఉంచుకుని యువదర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. అద్భుతమైన టీజర్‌తో పాటు, పవన్ అభిమానులు ఆనందించేలా ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లు ఇస్తూ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడటంలో జ్యోతి కృష ్ణ కీలకపాత్ర పోషించారు.ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్‌పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళాదర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రముఖ వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# ప్రేక్షకుల అంచానాలు మించేలా 'విశ్వంభర్ణ

**మెగాస్టార్ చిరంజీవి,** వశిష్ట, యువి క్రియేషన్స్ 'విశ్వంభర్ణ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్ ల్‌లోకి తీసుకెళ్లిన విజువల్లీ స్టన్నింగ్ టీజర్. మెగాస్టార్ చిరంజీవి హూలీ యాంటిసిపేటెడ్ క్రేజీ సోషియో ఫాంటసీ ఎంటర్ టైనర్ 'విశ్వంభర్ణ. తన డెబ్యూ మూవీ బింబిసారతో బ్లాక్‌బస్టర్ అందించిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర్ణను అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దుతున్నారు. సక్సెస్ ఫుల్ నిర్మాణ సంస్థ యువ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది. మేకర్స్ ప్రామిస్ చేసినట్లుగా, దసరా సందర్భంగా మోస్ట్ అవైటెడ్ విశ్వంభర టీజర్ లాంచ్ చేశారు.

విజువల్ స్టన్నింగ్ టీజర్, మూవీ ప్రిమైజ్‌ని ప్రజెంట్ చేస్తూ ప్రేక్షకులని మెగా మాస్ బియాండ్ యూనివర్స్ ల్‌లోకి తీసుకెళ్లింది. మిస్టికల్ ల్యాండ్ స్కేప్‌లో చేపల ఆకారంలో ఉన్న పక్షులు ఆకాశంలో ఎగురుతూ, గర్జించే ఖడ్గమృగాలు, ఎగిరే గుర్రాలని విజువల్ వండర్‌గా ప్రజెంట్ చేస్తూ టీజర్ ఓపెన్ అయింది. ఒక దుష్ట శక్తి ఈ రాజ్యంలో అరాచకం సృష్టిస్తుంది. విశ్వాన్ని అలుముకొన్న ఈ చీకటి విస్తరిస్తున్నంత మాత్రాన వెలుగు రాదని కాదు. ప్రశ్నలు పుట్టించిన కాలమే సమాధానాన్ని సృష్టిస్తుంది. విర్రవీగుతున్న ఈ అరాచకానికి ముగింపు పలికే మహాయుద్ధాన్ని తీసుకొస్తుంది. అనే పవర్‌ఫుల్ వాయితో టీజర్ నెక్స్ట్ లెవల్‌లోకి వెళ్లింది. ఈ చీకటి అంతం చేయడానికి మునుపెన్నడూ లేని విధంగా ఒక లెజెండ్ వస్తారు. మెగాస్టార్ చిరంజీవి ఎగిరే గుర్రిన్ని స్వారీ చేస్తూ సూపర్ హీరోలా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం అద్భుతమనిపించింది. టీజర్ చిరంజీవి బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్రజెంట్ చేసింది. హనుమంతుని విగ్రహం తనికి మార్గనిర్దేశం చేసే డివైన్ పవర్‌ని సూచించింది.



డైరెక్టర్ వశిష్ట మునుపెన్నడూ చూడని అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించాడు. చివరి పార్ట్, లార్డ్ హనుమాన్ విగ్రహం, చిరంజీవి పవర్‌ఫుల్ యాక్షన్ గ్రిప్పింగ్‌గా కట్ చేసిన టీజర్ పర్ఫెక్ట్ ఎండింగ్ ఇచ్చింది. చిరంజీవి యంగ్ అండ్ చార్మింగ్ గా కనిపించారు. రీసెంట్ టైమ్స్‌లో మెగా స్టార్ బెస్ట్ ట్రాన్స్ ఫర్మేషన్ ఇది. ఫాంటసీ అడ్వెంటచర్‌కి తిరిగి వచ్చినప్పుడు స్రింగ్ స్కీన్ ప్రజెన్స్ కట్టిపడేసింది. యాక్షన్ సీక్వెన్స్‌లలో అదరగొట్టారు. యాంటి ముఖం చూపించనప్పటిక ఈ క్యారెక్టర్ బలమైన ఇంపాక్ట్ క్రియేటివ్ చేసింది ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ ప్రధాన కథానాయికలుగా నటిస్తుండగా, కునాల్ కపూర్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్నారు.చోటానాయుడుబ్రెత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఒక కొత్త స్టాండర్ట్‌ని సెట్ చేసింది. ఇమాజరీ యూనివర్స్‌ని విజువల్ వండర్ గా చూపించారు. ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎమ్ఎమ్ కీరవాణి అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. యువి క్రియేషన్ నిర్మాతలు వంశీకృష్ణారెడ్డి,ప్రమోద్ ఉప్పల పాటి ప్రొడక్షన్ వాల్యూస్ గ్లోబల్ సినిమాని మ్యాచ్ చేశాయి. విక్రమ్ రెడ్డి సమర్పిస్తున్నారు.టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వశిష్ట మాట్లాడుతూ,టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా వుంది. సినిమా ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయింది. ఒక సాంగ్ బ్యాలెన్స్ వుంది. అది త్వరలోనే చేస్తాం. చాలా బిగ్ స్కేల్ ఉన్న సినిమా ఇది. ప్రీ ప్రొడక్షన్ చాలా సమయం తీసుకొని చేశాం. చిరంజీవితో వర్క్ చేయడం చాలా ఎక్సైటింగ్ ఫీలింగ్. ఆ ఫీలింగ్‌తోనే వర్క్ చేశాను. విశ్వంభర ప్రేక్షకులు, అభిమాను అంచనాలు మించేలా ఉంటుంది అన్నారు. నిర్మాత విక్రమ్ మాట్లాడుతూ, విశ్వంభర ఎప్పుడూ వస్తే అప్పుడే పండగ. రామ్‌చరణ్ కోసం దిల్‌రాజు అడగడంతో 'విశ్వంభర్ణ విడుదల వాయిదా వేశాం. సినిమా షూటింగ్ కూడా అనుకున్న ప్రకారమే పూర్తయిందని అన్నారు

# '8వసంతాల్లు నుంచి క్యారెక్టర్ టీజర్ రిలీజ్

**మోస్ట్** సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హై- బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ -రిచ్ మూవీలను రూపొందిస్తోంది. గోవా, ఖాట్మండు మోఫిల్మ్ ఫెస్టివల్స్‌లో రెండు సార్లు ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శకుల ప్రశంసలు పొంది 'మన్నుతో దర్శకుడిగా డెబ్యూ చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బెస్ట్ మూవీ'8 వసంతాల్లు నిర్మిస్తున్నారు. ఎమ్ఎడి



ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమెశుద్ధి అయోధ్య పాత్రలో కనిపించునుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచిన మేకర్స్ ఈ రోజు శుద్ధి అయోధ్య క్యారెక్టర్ టీజర్‌ను విడుదల చేశారు. ట్రైనింగ్ సెంటర్‌లో ఒక అమ్మాయి మార్షల్ ఆర్ట్ ట్రైనర్‌ని సవాలుగా చేయడంతో టీజర్ ప్రారంభమైంది.

ఆమె శుద్ధి అయోధ్య మార్షల్ ఆర్ట్ నైపుణ్యాల గురించి కాన్ఫిడెంట్‌గా చెబుతుంది. అతనికి ధైర్యం ఉంటే తనతో ఫైట్ చేయమని ఛాలెంజ్ చేస్తుంది. శుద్ధి అయోధ్య ఒక మార్షల్ ఆర్ట్ నిపుణురాలుగా పరిచయం అయ్యింది. సంతోషాలు, కన్నీళ్లు, విలువైన పాఠాలతో నిండిన మహిళ యొక్క ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తూ ఈ కథ ఉండబోతోంది.

ఫణీంద్ర నర్సెట్టి ఈ పాత్రను అద్భుతంగా రూపొందించారు. ఆమె ఎనిమిదేళ్ల కీలక దశలను హైలెట్ చేస్తూ ఆమె ప్రయాణాన్ని హార్ట్‌ఫుల్‌గా అందించారు. 19 ఏళ్ల నుంచి 27 ఏళ్ల వరకు ట్రాన్స్‌ఫర్ చెందే జర్నీ క్యాప్చర్ చేస్తూ అనంతిక సనీల్‌కుమార్ పెర్ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఈ జర్నీ వ్యక్తులు, భావోద్వేగాలు, అనుభవాలను ఎక్స్‌ప్లోర్ చేస్తోంది. షీ ఈజ్ పొయెట్రి ఇన్‌ఎమోషన్ అనే ట్యాగ్‌లైన్‌కు టీజర్ యాప్ట్ అనిపించింది.

విశ్వనాథ్ రెడ్డి తన అద్భుతమైన సినిమాటోగ్రఫీ ద్వారా సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేశారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సోల్ కదిలించే స్కోర్ నెరెటివ్‌కి డెప్త్‌ని యాడ్ చేసింది.

నవీన్ యెర్నేని, వై. రవిశంకర్‌లు నిర్మిస్తున్నఈ సినిమా నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌గా వున్నాయి. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్, శశాంక్ మాలి ఎడిటర్, బాబాసాయికుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

8 వసంతాలు షూటింగ్ పూర్తి కావస్తున్నందున మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్‌లతో రాబోతున్నారు.

# 'దో కమీన్నే సినిమా ప్రారంభం

టాలీవుడ్‌లో పలు సూపర్ హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకుడు సముద్ర వారసులు అరుణ్ మహాశివ, రామ్ త్రివిక్రమ్ హీరోలుగా 'దో కమీన్నే సినిమా లాంఛనంగా ప్రారంభమైంది. 'షోలో', 'ఆర్ఆర్ఆర్ణ కలిపితే ఎలా ఉంటుందో అలాంటి స్క్రిప్ట్‌తో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రాన్ని హారిక సమర్పణలో చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ చంద్ర పులుగుజ్జు నిర్మిస్తున్నారు. సముద్ర దర్శకత్వం వహిస్తున్నారు. తస్మయి, శ్రీరాధ హీరో యిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవంలో యాక్టర్స్ శ్రీకాంత్,సుమన్, దర్శకులు బిగోపాల్, ఎవస్ రవికుమార్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ముహుర్తపు సన్నివేశానికి సుమన్ క్లాప్ నివ్వగా బి.గోపాల్ ఫస్ట్‌షాట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా ..

డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా దో కమినే సినిమాను రూపొందిస్తున్నాం.నా మిత్రుడు చంద్ర ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. నవంబర్ 3వ వారం నుంచి దో కమీనే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం.మా మూవీ రిలీజ్ అయ్యాక దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకుంటుందనే నమ్మకం ఉంది. అన్నారు.

నిర్మాత చంద్ర పులుగుజ్జు మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. మా చంద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో దో కమీనే సినిమాను ఘనంగా లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. సముద్ర దర్శకత్వంలో ఒక మంచి మూవీతోమీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుతున్నామని అన్నారు.




హీరోయిన్ తస్మయ మాట్లాడుతూ, దో కమీనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నాను. చాలా మంచి క్యారెక్టర్‌తో హీరోయిన్‌గా పరిచయం కావడం సంతోషంగా వుంది. అరుణ్, రామ్‌తో కలిసి నటించడం హ్యాపీగా వుంది. మీ అందరి సపోర్ట్ మా మూవీకి ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

హీరో అరుణ్ మహాశివ మాట్లాడుతూ, హీరోగా నేను ఇండస్ట్రీకి రాగలనా అని అనుకునే వాడిని. చంద్రగారి ప్రొడక్షన్‌తో దో కమీనే సినిమా చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. చంద్రతోపాటు నాన్న సముద్రకి థాంక్స్ చెబుతున్నా. ప్రేక్షకులకుఏ అన్ని ఎలిమెంట్స్ అందించే సినిమా అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

నటి భవ్య మాట్లాడుతూ, దోకమినే సినిమాలో నటించే అవకాశం రావడం హ్యాపీగా వుది. అరుణ్,రామన, గీత, తస్మయి మేమంతా మంచి టీమ్‌లా వర్క్ చేయాలని అనుకుంటున్నాం.మీ బ్లెసింగ్స్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 'డియర్ కృష్ణ' మూవీ పోస్టర్ లాంచ్



**పీఎన్‌బీ** సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ డియర్ కృష్ణ, పీఎన్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ఈ కథకు దినేష్ బాబు డైలాగ్స్, స్కీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న డియర్ కృష్ణ చిత్రంలో ప్రేమలు చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. రియల్ ఇన్స్‌డెంట్స్‌ను ప్రేరణగా తీసుకొని పీఎన్ బలరామ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే నమ్మే ఒక భక్తుడు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఒక మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతి వృత్తమే డియర్ కృష్ణ సినిమా సబ్జెక్ట్. నమ్మలేని నిజాలు కాదు. ఎవరూ ఊహించినలేని స్కీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీ కృష్ణుని దయతో ఈ సినిమా నిర్మించినట్లు పీఎన్ బలరామ్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో ఎంతోమందికి స్ఫూర్తి ఉంటుంది అని, ఇదే సమయంలో యూత్ ఆకట్టుకునే అన్ని కమర్షియాల్ హంగులు ఈ సినిమాలో ఉన్నాయని, నేటితరం అభిరుచికి తగ్గట్టుగానే ఈ కథను తెరకెక్కించినట్లు డైరెక్టర్ దినేష్ బాబు తెలిపారు. ఈ దసరా సందర్భంగా డియర్ కృష్ణ పోస్టర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉందని మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే మంచి ఆప్డేట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ఎపి సిఎం చంద్రబాబుకు కోటి రూపాయల చెక్‌లను అందజేసిన మెగాస్టార్ చిరంజీవి



**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా ఈ రోజు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలతో వరదలు సంభవించి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ తమ వంతుగా ప్రభుత్వానికి మద్దతుని ప్రకటిస్తూ విరాళాలను అందజేసింది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న ప్రతీ సారి సినీ పరిశ్రమ నుంచి తనవంతు మద్దతుగా చిరంజీవి అండ్ ఫ్యామిలీ తెలియజేస్తుందనే సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి, ఆయన తనయుడు రామ్‌చరణ్ కలిసి తెలుగు రాష్ట్రాలకు తలో కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా చంద్రబాబుని కలిసి చిరంజీవి తన యాభై లక్షల రూపాయల చెక్‌తో పాటు, రామ్‌చరణ్ యాభైలక్షల రూపాయచెక్‌ను .. మొత్తం కోటి రూపాయల చెక్‌లను అందజేశారు.

# నందమూరి బాలకృష్ణ, బోయపాటి

# బిబి4 అక్టోబర్ 16న గ్రాండ్ ఓపెనింగ్

**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను పూర్తి చేసి ఇండియన్ సినిమా కాంబినేషన్‌లతో ఒకటిగా నిలిచారు. అత్యధిక వసూళ్ల రాబట్టి సింహా, లెజెండ్, అఖండ చిత్రాలతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్‌లను అందించిన తర్వాత ఈ మ్యాసీవ్ ఎపిక్ కాంబో మళ్లీ చేతులు కలిపింది.

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో బిబి4 చిత్రం ఎన్‌బికె పుట్టిన రోజు సందర్భంగా అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. 'లెజెండ్ణ నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట 14 రీల్స్ బ్యానర్‌పై బిబి4 ప్లస్ బ్యానర్‌పై బిబి4ని భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

అక్టోబర్ 16న బిబి4 గ్రాండ్ లాంచ్ ఈవెంట్ జరగనున్నట్లు దసరా శుభ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. లాంచింగ్ రోజు సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

బిబి4 అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో, హై బడ్జెట్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా తెరకెక్కనుంది. బిబి4 ఇప్పటి వరకు బాలకృష్ణ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ.

నటీనటులు : గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : బోయపాటి శ్రీను, నిర్మాతలు : రామ్ ఆచంట, గోపీ ఆచంట, బ్యానర్ : 14 రీల్స్ ప్లస్, ప్రజెంట్స్ : ఎం తేజస్విని నందమూరి, పీఆర్వో : వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్‌షో .

# లాంచనంగా ప్రారంభమైన 'నా నిరీక్షణ్ణ

**పికాక్ మూవీ మేకర్స్** మీద పి. సంతోష్ రెడ్డి నిర్మాణంలో అమర్ దీప్ హీరోగా, లిపి గణేష్ కల్లపు హీరోయిన్‌గా సాయి వర్మ దాట్ల దర్శకత్వంలో రాబోతోన్న చిత్రం 'నా నిరీక్షణ్ణ. దసరా సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. నా నిరీక్షణ మూవీ పూజా కార్యక్రమాలకు దిల్‌రాజు, సురేష్‌బాబు,రాజా రవీంద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

సురేష్ బాబు ఆశీస్సులతో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా జరిగాయి. ముహుర్తపు సన్నివేశానికి దిల్‌రాజు క్లాప్ కొట్టగా.. రాజా రవీంద్ర స్క్రిప్ట్ అందజేశారు. నిర్మాత గణపతి రెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ.. నా నిరీక్షణ చిత్రానికి ఆల్‌ది బెస్ట్ తెలిపారు.

డైరెక్టర్ సాయి వర్మ దాట్ల మాట్లాడుతూ, 'దసరా పండగ అయినా మా టీంను ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. సినిమా కథ గురించి ఇప్పుడే చెప్పలేను కానీ ఓ మంచి చిత్రాన్ని అయితే తీస్తున్నాన్ణ అని అన్నారు.

అమర్ దీప్ మాట్లాడుతూ, హీరోగా ఇది నా రెండో చిత్రం. బిగ్ బాస్ తరువాత సెలెక్ట్ చేసుకున్న ఫస్ట్ స్క్రిప్ట్ ఇది. దర్శక, నిర్మాతలు ఈ మూవీ మీదే ఏడు నెలలు పనిచేశారు. వారి వల్లే ఈ మూవీ ఇక్కడి వరకు వచ్చింది. నన్ను నమ్మి ఇంతమంచి అవకాశం ఇచ్చిన వారికి థాంక్స్ణ అని అన్నారు.

లిపి గణేష్ కల్లపు మాట్లాడుతూ, ఇది నా రెండో చిత్రం ఇంత మంచి పాత్రను తనకు ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్. ఆడియెన్స్ మా సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాన్ణ అని అన్నారు.

చైతన్య వర్మ మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆశీర్వదించేందుకు వచ్చిన సురేష్ బాబు, దిల్‌రాజు, రాజా రవీంద్రకి థాంక్స్. ఇదివరకు నన్ను హిట్, ఝాన్సీ, సరెండర్ వంటి సినిమాల్లో చూశారు. ఈ చిత్రంలో నాకు మంచి పాత్ర లభించింది. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ చిత్రానికి తిరుమలేష్ బండారు మాటలు అందిస్తుండగా.. వి. రవికుమార్ కెమెరామెన్‌గా పని చేయనున్నారు. శేఖర్ చంద్ర సంగీత సారధ్యంలో ఈ మూవీ రానుంది.

నటీనటులు : అమర్‌దీప్ చౌదరి, చైతన్య వర్మ, లిపి గణేష్ కల్లపు,రమ్య ప్రియ తదితరులు.





తమన్న

## పుష్ప ప్రదర్శన



విజయనగరం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

స్థానిక మాన్సాస్ గ్రౌండ్‌లోని అఖిలభారత డ్వాక్రా బజార్ వద్ద ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ప్రారంభించారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో పుష్పాలతో వివిధ థీమ్స్‌ను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను స్పీకర్‌తోపాటు మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు తిలకించారు. నిర్వాహకులను అభినందించారు. జిల్లా ఉద్యానశాఖ డిడి జమదగ్ని, ఎడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



విజయనగరం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమానోత్సవాలు విజయనగరం ఉత్సవాల్లో భాగంగా నగరాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు పైడితల్లి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. ఉత్సవాలను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు అమ్మవారిని దర్శించుకున్నారు. స్పీకర్ కు ఆలయ ఈవో ప్రసాదరావు తదితరులు అమ్మవారిని తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని బహుకరించారు. స్పీకర్ వెంట రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాసనసభ్యురాలు అదితి గజపతి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు ఆయనతోపాటు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. చీపురుపల్లి శాసనసభ్యులు ఇమిడి కళా వెంకట్రావు పైడితల్లి అమ్మవారిని ఆదివారం దర్శించారు. ఆలయ ఈవో ప్రసాదరావు ఆయనకు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను

## మద్యం షాపుల వేలంకు పగడ్బందీ ఏర్పాట్లు



విజయనగరం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

జిల్లాలో సోమవారం చేపట్టే మద్యం షాపుల వేలం లాటరీ ప్రక్రియకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించే ఈ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో మద్యం షాపుల లాటరీ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదివారం పరిశీలించారు. మద్యం షాపుల లాటరీ కోసం చేస్తున్న ఏర్పాట్లను ఎక్సైజ్ శాఖ డి.సి. కె.వి.వి.ఎస్. బాబ్జీరావు, ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ బి శ్రీ నాథుడు జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో 153 మద్యం దుకాణాల ఏర్పాటుకు లాటరీ ప్రక్రియను సోమవారం ఉదయం 8 గంటల నుండి నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని వారు వివరించారు. మూడు స్లాట్లలో లాటరీ ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారు కలెక్టర్కు తెలిపారు. మొదటి స్లాట్ లో 8 నుంచి 10 గంటల వరకు మొదటి 50 షాపులకు రెండవ స్లాట్ లో 10 నుంచి 12 గంటల వరకు 51 నుంచి 100 షాపుల వరకు మూడో స్లాట్ లో మధ్యాహ్నం 12 నుంచి 101 నుంచి 153 షాపు వరకు లాటరీ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. లాటరీ ప్రక్రియ నిర్వహణ కోసం 10 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో కౌంటర్ లో ఒక తహశీల్దార్, ఎస్.హెచ్.ఓ. వంతున ఇందులో 10 మంది తహసిల్దార్లు పదిమంది ఎస్ హెచ్ ఓ లు ఉంటారని తెలిపారు. డ్రాలో మొదట ఒక్కో షాపుకు ఒక్కొక్క అభ్యర్థిని ఎంపిక చేస్తామని, ఆయనతోపాటు మరో ఇద్దరు రిజర్వుడ్ అభ్యర్థులను కూడా ఎంపిక చేస్తామని ఎక్సైజ్ అధికారులు వివరించారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థి నిర్ణీత వ్యాధులుగా లైసెన్స్ ఫీజు చెల్లించలేని పక్షంలో రిజర్వులో ఉన్న అభ్యర్థికి షాపులను కేటాయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఎంపికైన అభ్యర్థి 24 గంటల్లోగా లైసెన్స్ వీధిలో ఆరో వంతు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని లేనట్టు అయితే ఎంపికను కోల్పోతారని ఎక్సైజ్ సూపర్ రెంట్ శ్రీనాదుడు తెలిపారు. ముందుగా ఎంపికైన వారికి ప్రావిజన్లో లైసెన్స్ మంజూరు చేస్తారని షాపు ఏర్పాటు చేసిన తర్వాత రెగ్యులర్ లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈనెల 16 నుంచి ఎంపికైన వారు మద్యం దుకాణాలు తెరుచుకునేందుకు అనుమతించడం జరుగుతుందన్నారు.

## శ్రీమహాలక్ష్మికి హరిద్రార్చన



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13, ప్రభాత వార్త

స్థానిక జగన్నాథ స్వామి దేవస్థానంలో కొలువైన మహాలక్ష్మి దేవికి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరిరోజు శనివారం 1008 పసుపుకొమ్ములు, వివిధ రకాల 1008 పుష్పాలతో హరిద్రార్చన, కుంకుమ అర్చన జరిగింది. శ్రీరామ పట్టాభిషేకం ఘట్టాన్ని అర్చకులు జరిపించారు. మహిళలు సామూహిక లక్ష్మి, లలిత, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ చేశారుఅలాగే స్వేచ్ఛ వతి ఆలయంలో, తులసిగం వహి దేవి ఆలయంలో పూజలు జరిగాయి.

శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవానికి

## పటిష్టమైన పోలీసు బందోబస్తు



విజయనగరం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

విజయనగరం పట్టణంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరగబోవు విజయనగరం ఉత్సవాలు, శ్రీ పైడితల్లమ్మ తొలేళ్ళు, సిరిమానోత్సవానికి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లుగా అక్టోబరు 13న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - సిరిమానోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు బందోబస్తును 25 సెక్టార్లుగా విభజించి, సుమారు 2000మంది పోలీసులతో రెండు షిఫ్టులుగా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రధాన ఆలయం, వనం గుడి వద్ద బందోబస్తు నిర్వహించే సిబ్బందికి మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తులో ఇద్దరు అదనపు ఎస్పీలు, 11 మంది డిఎస్పీలు, 61మంది సిఐలు/ఆర్‌ఐలు,147మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలుతోపాటు, 17మంది మహిళా ఎస్ఐలు, 425 మంది ఎఎస్ఐలు/హెచ్సీలు, 670 మంది కానిస్టేబుళ్ళు, 136మంది మహిళా కానిస్టేబుళ్ళు, 369 మంది హెరీంగార్డులు, 200 మంది ఆర్మ్ డ్ రిజర్వు/ఎస్టీఎఫ్పోలీసు సిబ్బందితో కలసి 2000మందిని బందోబస్తు నిమిత్తం వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మొత్తం బందోబస్తును, కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షించేందుకు అదనపు ఎస్పీని నియమించామన్నారు. అమ్మవారిసిరిమానోత్సవ బందోబస్తు విధులను నిర్వహించేందుకు పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు,శ్రీకాకుళం, విశాఖపట్నం సిటీ మరియు ఇతర జిల్లాల నుండి కూడా పోలీసు అధికారులు, సిబ్బంది వస్తున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి దేవాలయం ఎదురుగా తాత్కాలికంగా కమాండ్ కంట్రోల్రూంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిరిమాను తిరిగే ప్రాంతాలను, సిరిమాను తీసుకొని వచ్చే మార్గంలోను, ఇతర ముఖ్య కూడళ్ళలో 80 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సిరిమానోత్సవం రోజు సిరిమాను తిరిగే మార్గంలో:

సిరిమానోత్సవం రోజు సిరిమాను తిరుగే మార్గంలో అనుసందాన రోడ్డుల వద్ద బారికేట్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఎటువంటి తోపులాటలు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సిరిమాను తిలకించే విధంగా అనుసందాన రోడ్లులో బాక్సు సిస్టమ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. హుకుంపేట నుండి సిరిమాను తరలింపులో ఎటువంటి ఆలస్యం జరగకుండా ఇప్పటికే పోలీసులు, రెవెన్యూ అధికారులు స్థానిక యువత, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, సమన్వయం సాధించామన్నారు. సిరిమాను తిరిగే మార్గంలో ఎక్కువ మంది ప్రజలు రాకుండా చూసేందుకు ఏరియా క్లియరెన్సు పార్టీలను, రోప్ పార్టీలను ఏర్పాటు చేసామని, డిఎస్పీ స్థాయి అధికారి పార్టీలను పర్యవేక్షిస్తారన్నారు.

## జన విజ్ఞాన వేదిక అఖిలపక్ష సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను.



విజయనగరం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

ప్రెస్ క్లబ్ అంబటి సత్ర జంక్షన్, లో ఆదివారం నాడు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు దిశగా అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం లో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ మరియు జిల్లా వైసీపీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా స్టీల్ ప్లాంట్ ను సెయిల్ నిర్వహణలో కి తీసుకువెళ్లాలి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడం తోనే పునర్జీవం తీసుకు రాగలరు. ప్రస్తుత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి స్టీల్ ప్లాంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారని వైయస్సార్ పార్టీ తరఫున ఆశిస్తున్నాం. పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసిన పురోగతి కనిపించలేదు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే పోరాటానికి మా వైసీపీ పార్టీ ముందంజలోనే ఉంది. మేము ఎప్పుడైనా పోరాటానికి మా

## వీరఘట్టంలో ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు



వీరఘట్టం, సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

మండల కేంద్రం వీరఘట్టంలో ఈనెల 3 వ తేదీ నుండి ప్రముఖ యజ్ఞకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి ఆధ్వర్యంలో ప్రారంభమైన శ్రీ కోట దుర్గమ్మ తల్లి దసరా ఉత్సవాలు శనివారం తో ఘనంగా ముగిశాయి. ఈ నవరాత్రులలో ప్రతిరోజు మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు.. ఈ కుంకమ పూజలలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే వీరఘట్టం మండలం తో జియ్యమ్మవలస , , గరుగుబిల్లి , వంగర తదితర మండలాల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా చివరి రోజైన శనివారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తిరువీధి ఉత్సవాన్ని యూజీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలి.. రిటైర్డ్ జడ్జ్ చిరంజీవిలు



ప్రభాత వార్త కంచిలి.. విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని డి.చిరంజీవి, సోంపేట సబ్ ట్రెజరీ ఆఫీసర్ బి కళ్యాణ్ చక్రవర్తి లు అన్నారు. 2023 -24 విద్య సంవత్సరానికి గాను సోంపేటకు చెందినశ్రీసైన చైతన్య దీపిక ఆధ్వర్యంలో 500 అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన ఇచ్ఛాపురం కమిటీ కంచిలి సోంపేట మందస పలాస మండలాలు శ్రీశైల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆరు మండలాల్లో ఎంపిక చేసిన 24 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3000 రూపాయలు నగదు ప్రోత్సహికం మెమెంటో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుద్ది శ్రీను, దుది వీర్రాజు, బీన ఆనంద్, పొడుగు కామేష్ , బల్ల జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పండుగ పూట సైతం పస్తులే..

పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.



పాతపట్నం సెప్టెంబర్,13, (ప్రభాతవార్త)

దసరా పండుగకు 15 రోజుల ముందే ప్రజలపై ధరల పిడుగుపడింది. అన్ని రకాల వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయనీ పండగపూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రెడ్డి శాంతి గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులకే కాయగూరలు, నూనెలు, పప్పులు అంటూ నిత్యావసర సరుకులు ధరలు అమాంతం పెరిగిపోవడంతో ప్రజలకి దసరా పండుగ భారంగా మారిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉంటే ఇప్పటికే రైతు భరోసా అమ్మవడి, చేయూత వంటి పథకాలు అమలు చేసి పండగ వాతావరణం కలిగించే వారని అన్నారు. ఈ ఏడాది దసరా పండుగ చేసుకునేది ఎలా అంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. నిత్యావసరాల వస్తువులు ధరలు పెరగడం వల్ల ప్రజలపై అధిక భారం పడిందని అన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల దసరా పండుగ పూట పస్తులుండే పరిస్థితి నెలకొంది. నూనె, పప్పులు, కూరగాయల ధరలు ఎప్పుడూ లేని విధంగా పెరిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పుచేసి పండుగ చేసుకునే పరిస్థితులు వచ్చాయని ప్రజలు ఆవేదన వెళ్లగక్కారు. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇప్పుడు పథకాలు అందజేస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా దర్బార్ అంటూ.. షోలు చేస్తున్నారు తప్పితే..ప్రజా పరిష్కారం కావడంలేదని త్వరలోనే ప్రజా సమస్యలు పరిష్కారం కావాలని అన్నారు.

## ప్రమాదాలు జరుగుతున్నా... పట్టించుకునే వారే లేరా?



కొత్తూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

మండలంలోని ఆంధ్రా - ఒడిషా సరిహద్దు గ్రామం మాతల హద్దుబంగి ప్రధాన రహదారి నడుమ గత కొద్దిరోజులుగా గుంతల మయమైన రహదారి పరిస్థితి అందరికీ తెలిసిందే...గుంతల మయమైన రహదారిమార్గంలో రోజువారీ వందలాది వాహనాలు ప్రయాణం చేస్తున్నా పట్టించుకునే వారే లేకపోవడం శోచనీయం.ఒడిషా సరిహద్దు కావడంతో ఒడిశా నుండి ఆంధ్రా ప్రాంతానికి, ఆంధ్రా నుండి ఒడిషా ప్రాంతానికి తరచూ ప్రయాణాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మండల కేంద్రమైన కొత్తూరు నుండి ఒడిషా హద్దుబంగి కి బస్సు సదుపాయాలు లేక ప్రయాణీకులందరూ ఎక్కువ శాతం ఆటో ప్రయాణాలే చేస్తుంటారు.గుంతల రోడ్డులో ఆటో ప్రయాణం ఎంత ప్రమాదమో చేప్పాల్సిన అవసరమే లేదు.ఇంత జరుగుతున్నా పట్టించుకునే ఆర్ అండ్ బి అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ, మండల స్థాయి అధికారులు లేకపోవడం పట్ల పలువురు ప్రయాణీకులు, ఆటో డ్రైవర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజువారీ ఈ గుంతల ప్రదేశంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అయినా ఎవ్వరూ పట్టించుకోక పోవడం పట్ల పలువురు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్య పట్ల స్పందించి తక్షణమే గుంతలను పూడ్చి మరమ్మత్తు పనులు చేపట్టాలని పలువురు ప్రయాణీకులు, ఆటో డ్రైవర్లు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## టీకేఎం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రారంభం



గార,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది. ఈ సందర్భంగా టికేయంసేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ మాట్లాడుతూ ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్‌లు ఉన్నాయన్నారు. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు.టొయోటా కిర్లోస్కర్ మోటార్ 2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉందన్నారు. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందిందని, పెరుగుతున్న డిమాండ్ సానుకూల ఆదరణ తమ ఆఫర్‌లను నిరంతరం మెరుగుపరచడానికి ప్రోత్సహించాయన్నారు.ప్రత్యేకమైన టిజిఏ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో తాము మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన మరియు ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఊరేగింపులో పోలీస్ బందోబస్తు



రాజాం, అక్టోబర్ 13, ప్రభాతవార్త.

రాజాం పట్టణంలో గ్రామ దేవత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న తరుణంలో మంగళవారం, శుక్రవారం పురటాల పోలమ్మ , దుర్గమ్మ ఘటాలు పలు వీధుల్లో ఊరేగింపుగా తిప్పుతూ భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తారు. ఈ ఉత్సవాలు ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుగుతాయి గతంలో ఘటాలు పలు వీధుల్లో ఊరేగించినప్పుడు ఆకతాయ కుర్రాళ్ళు అల్లర్లు, కొట్లాటలకు చోటు చేసుకోవడంతో ఈసారి కొట్లాటకు దారి తీయకుండా స్థానిక సీఐ కే. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నడు లేని విధంగా 50 మంది పోలీస్ బందోబస్తులు ఏర్పాటు చేశారు.ప్రతి వీధిలో అమ్మవారు ఘటాలు ఊరేగిస్తున్న సమయంలో ఎటువంటి ఘర్షణలు కొట్లాటలకు తావు లేకుండా స్వయంగా పట్టణ సిఐ. అశోక్ కుమార్ సమక్షంలో ఇద్దరు ఎస్సై లు తో పాటు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు , మహిళా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో ప్రతిష్ట బందోబస్తు నిర్వహించారు.అలాగే అమ్మవారి ఘటాలు ఒక వీధిలో ఊరేగిస్తున్న సమయంలో , వేరే వీధిలోకి ఘటాలు ప్రవేశించిన తరుణంలో ముందు వీధి లో ఉన్న ఆకతాయి ను, వేరే వీధిలోకి రాకుండా ఆపు చేయడంతో, ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ఘటాలు తిరు వీధుల్లో ఊరేగించారు. ఈసారి ఎన్నడూ లేనివిధంగా పోలీస్ బందోబస్తులు ను ఏర్పాటు చేస్తూ ఎక్కడ ఎటువంటి గొడవలు అల్లర్లు లేకుండా సహకరించిన పోలీస్ సిబ్బంది పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారటెక్కలి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గా శ్రీకాంతటెక్కలి డివిజన్ ఇంచార్జ్ డిప్యూటీ డిఎంహెచ్వో గా జలుమూరు వైద్యాధికారి తాడేలా శ్రీకాంత్, ప్రస్తుత%శీ% శ్రీకాకుళం డిప్యూటీ డిఎంహెచ్వో గా విధులు నిర్వహించిన శ్రీకాంత్ ను టెక్కలి డివిజన్ కు నియమిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని డీపీఎం వాన సురేష్ శనివారము తెలిపారు. టెక్కలి డిప్యూటీ డిఎం హెచ్వో గా పనిచేసిన మల్లేశ్వరరావు పదవీ విరమణ సందర్భముగా ఆయన స్థానంలో శ్రీకాంత్ ను నియమించినట్లు పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారిగా వైద్యాధికారి శ్రీకాంత్ కొనసాగుతారని తెలిపారు.

## ఎల్ ఐసి ఏజెంట్ల ను పరిరక్షించండి



ఇచ్చాపురంఅక్టోబర్ 13,ప్రభాతవార్త:

జీవిత భీమా ఏజెంట్ లను పరి రక్షించాలని ఏజెంట్ ల అసోసియేషన్ కోరింది. ఇటీవలి కొత్త పాలసి ల పేరుతో ఏజెంట్ ల కమిషన్ తగ్గించడం పై ఆందోళన చేపట్టారు. లియఫీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రాజేంద్ర నాయుడు ఇచ్చాపురం శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ మూర్తి కి వినతిపత్రం అందజేశారు.ఎన్నోఏళ్లుగా ఎల్ ఐ సి ని నమ్ముకుని ఏజెంట్ లు కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికే జి ఎస్ టి పేరుతో భారం కాగా తాజాగా ప్రీమియం పెరుగుదల , కొత్త నిబంధనలు తో కోతలు విధించి కడుపు కొట్టవద్దని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ధర్మరాజు, శ్రీనివాస్ రాజు, బుజ్జి,తిరుపతి రావు, చిన్నారావు, రామకృష్ణ, దివాకర్, భాస్కర్,సోమయ్య, పంతులు, సూర్య కుమార్,పైడి రాజు , ఆనంద్, దుర్యోధన,వెంకట్రావు ఇతర ఏజెంట్ లు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య

ప్రభాతవార్త, కాశీబుగ్గ

పలాస రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.మొదట రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో గాయాల పాలయ్యాడు. గమనించిన జి ఆర్ పి పోలీసులు గాయపడిన వ్యక్తిని రక్షించే ప్రయత్నం చేయగా..రెండవ ప్రయత్నంలో మరో ట్రెన్ కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు






# ఐటీఎఫ్ ఓపెన్‌లో సెమీస్‌కు రష్మిక

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ (ఐటీఎఫ్) మైసూర్ ఓపెన్‌లో తెలంగాన యువ టెన్నిస్ ప్లేయర్ శ్రీవల్లి రష్మిక సెమీ ఫైల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగగిల్స్ క్వార్టర్స్‌లో రష్మిక 6-2, 6-3తో నిట్టూరు ఆకాంక్షపై అద్భుత విజయం సాధించింది. ఆది నుంచే తనదైన జోరు కనపరచిన రష్మిక ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మిగిలిని మ్యాచ్‌ల్లో రియా భాటియ 0-6, 6-3, 7-5 తో స్మృతి బాసిన్‌పైన, జెస్సీ అనె 6-4, 6-0తో పూన ఇంగ్లేపైన, లక్ష్మి ప్రభ 6-4, 2-1తో ఎలెనాపై గెలిచి ముందంజ వేశారు.

# శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ







**ఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2024లో భాగంగా శ్రీలంకపై న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. షార్జా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 115 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు పొదుపుగా బౌలిండగ్ చేసి లంకేయులను కట్టడి చేశారు. దీంతో శ్రీలంక బ్యాటర్లలతో చమారీ ఆటపట్టు 35 పరుగులతో టాస్ స్కోరర్‌గా నిలువగా, విష్మి గుణరత్నే 15 బంతుల్లో 8 పరుగులు, హర్షిత సమర విక్రమ 29 పరుగుల్లో 18 పరుగులు, కవిష దిల్హారి 9 బంతుల్లో 10 పరుగులు, అనుష్క సంజీవని 7 బంతుల్లో 5 పరుగులు, నిలాక్షి డిసిల్వ 11 బంతుల్లో 14 పరుగులు, అమా కాంచన 9 బంతుల్లో 10 పరుగులు చేసి ఘోరంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో అమేలియా కెర్ 2 వికెట్లు, లీగ్ క్యాస్పెరెక్ 2 వికెట్లు పడగొట్టగా, ఏడెన్ కార్సన్ 1 వికెట్ దక్కించుకుంది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ బ్యాటర్లు జార్జియా ప్లిమ్మర్ 44 బంతుల్లో 53 పరుగులు, 4 ఫోర్లుతో అర్ధ సెంచరీ చేయగా, అమేలియా కెర్ 31 బంతుల్లో 34 పరుగులుచేసి నాటౌట్‌గాను, 3ఫోర్లతో ఇరువురు చెలరేగడంతో17.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి న్యూజిలాంట్‌జట్టు విజయ తీరాకు చేరింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో సుజీ బేట్స్ 22 బంతుల్లో 17 పరుగులు చేయగా, సోఫీ డివైన్ 8 బంతుల్లో 13 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. దీంతో న్యూజిలాండ్ జట్టు 17.3 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 118 పరుగులు చేసి శ్రీలంకపై విజయం సాధించింది.

# రంజీ ట్రోఫీలో.. 663 పరుగులతో హిమాచల్

## తొలి ఇన్నింగ్స్‌లో భారీగా వెనుకబడిన ఉత్తరాఖండ్

**ఢిల్లీ:** రంజీ ట్రోఫీలో హిమాచల్‌ప్రదేశ్ దూసుకుపోతోంది. ఉత్తరాఖండ్‌తో జరుతున్న మ్యాచ్‌లో హిమాచల్‌ప్రదేశ్ జట్టులోని టాప్-4 బ్యాటర్లు సెంచరీలతో కదం తొక్కారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన హిమాచల్‌ప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌ను 3 వికెట్ల నష్టానికి 663 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హిమాచల్ బ్యాటర్లు ప్రశాంత్ చోప్రా 383 బంతుల్లో 171 పరుగులు, 19 ఫోర్లుతోను, అంకిత్ కల్సి 270 బంతుల్లో 205 పరుగులు, 20 ఫోర్లుతో డబుల్ సెంచరీలు కొట్టగా, శుభమ్ అరోరా 178 బంతుల్లో 118 పరుగులు, 17 ఫోర్లు, 1 సిక్స్‌తోను, ఏకాంత్ సేన్ 124 పరుగుల్లో 101 పరుగులు, 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో సెంచరీలు చేసిన ఈ నలుగురు బ్యాటర్లు ధన్నాధన్ బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించారు. డబుల్ సెంచరీ చేసిన అంకిత్ కల్సితో పాటు, మయాంక్ డాగర్ 32 బంతుల్లో 56 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో క్రీజులో ఉన్నారు. ఉత్తరాఖండ్ బౌలర్లలో మయాంక్ మిశ్రా, స్వప్నిల్ సింగ్, యువరాజ్ చౌదరి తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ఉ ప్రారంభించిన ఉత్తరాఖండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. కెప్టెన్ రవికుమార్ సమర్థ్ 21 పరుగులు చేసి ఔట్ కాగా, అవ్‌నీశ్ సుధా 24 పరుగులు, వైభవ్ బట్ 1 పరుగుతో క్రీజ్‌లోఉ న్నారు. రవికుమార్ వికెట్ వైభవ్ అరోరాకు దక్కింది. హిమాచల్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఉత్తరాఘండ్ ఇంకా 613 పరుగులు వెనకబడి ఉంది. కాగా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందని టాప్-4 బ్యాటర్లు సెంచరీలు,డబుల్ సెంచరీలు చేశారు. రంజీ ట్రోఫీ చరిత్రలో ఇలా జరగడం ఇదే రెండోసారి మాత్రమే. 2019 ఎడిషన్‌లో అరుణాచల్‌ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోగోవా టాప్-4 ఆగటాళ్లు సెంచరీలు చేశారు. నాడు అమోస్కర్ 160 పరుగులు, గోవెకర్ 160 పరుగులు, స్మిత్ పటేల్ 137 పరుగులతో నాటౌట్‌గా, అమిత్ వర్మ 122 పరుగులస్కోరును చేశారు. ఇప్పుడు అంతకన్నా ఎక్కువ పరుగులు చేసిన హిమాచల్‌ప్రదేశ్ బ్యాటర్లు చరిత్రలో రికార్డు క్రియేట్ చేశారు.



# మహిళల వరల్డ్ కప్ నుండి బంగ్లా ఔట్

## దక్షిణాఫ్రికా చేతిలో ఓటమితో ఇంటిదారి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్-2024 నుండి మరో జట్టు నిష్క్రమించింది, గ్రూప్-బి నుండి బాంగ్లాదేశ్ మహిళా జట్టు ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో బంగ్లాదేశ్ ఇంటిదారి పట్టింది. ఈ గ్రూప్ నుండి ఇప్పటికే స్కాట్లాండ్ ఎలిమినేట్ అయింది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. శోభన మోస్తరి 38 పరుగులు, నిగార్ సుల్తానా 32 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో మారిజన్ కాప్, డెర్క్‌సెన్, మ్లాబా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం స్వల్పలక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా తంజిమ్ బ్రిట్స్ 42 పరుగులతో రాణించడంతో 17.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసి విజయతీరాలకు చేరింది. అన్నెకె బెష్ 25 పరుగులతో ఒక మోస్తరు స్కోరు చేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టగా, రితే మ ఒనీ 1 వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో గెలుపు సాధించడంతో గ్రూప్-బి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్ర స్థానానికి చేరుకుంది. ఇదే గ్రూప్‌లోని వెస్టిండీస్, ఇంగ్లండ్ మహిళా జట్లు రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

# పాక్ చేతిలో భారత్ టీమ్ ఫ్యూచర్

## న్యూజిలాండ్‌పై దాయాది గెలిస్తేనే సెమీస్‌కు

## టి20 వరల్డ్ కప్‌లో హర్మన్ టీమ్‌కు క్లిష్ట పరిస్థితి

**ఢిల్లీ:** మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా క్లిష్ట పరిస్థితిలో పడింది. ఈ వర్డ్ కప్ సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తమ చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ తప్పనిసరిగా గెలిచి తీరాల్సి ఉంటుంది. రెండు రోజుల క్రితం దుబాయ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో పాక్ జట్టు నెట్ రన్ రేట్ దారుణంగా పడిపోయింది. ఇది కాస్తా టీమిండియాకు ప్లస్ పాయింట్ అయింది. సెమీ ఫైనల్స్ రేసులో భాగంగా పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియాపై ఓడిపోయి ప్రస్తుతం వరల్న కప్ పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేట్ -0.488తో నిలిచింది. ఇక చివరి మ్యాచ్ గెలిచినా కూడా పాకిస్థాన్ సెమీ ఫైనల్స్‌కు చేరడం కష్టమే. కానీ ఇదే సమయంలో భారత్ మహిళా జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరాలంటే తన చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్ విధిగా విజయం సాధిస్తేనే ఆ అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ జట్టు తమ చివరి మ్యాచ్‌ను ఈ నెల 14వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది. న్యూజిలాండ్ జట్టుకు కూడా ఈ మ్యాచ్చే కీలకం కానుంది. ఎందుకంటే శ్రీలంకపై న్యూజిలాండ్ గెలిస్తే మొత్తం 4 పాయింట్లతో టీమిండియాను అధిగమించి టీ20 ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానాని వచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. ఇక భారత్ మహిళా జట్టు ఆదివారం నాడు జరిగిన తమ చివరి మ్యాచ్ ఆస్ట్రేలియాపై భారీ విజయం సాధిస్తే 6 పాయింట్లతో తిరిగి రెండో స్థానంలో కొనసాగుతుంది. ఇక ఓడడం వల్ల ఆస్ట్రేలియాకు వచ్చిన లాభం ఏమీ లేదు. ఇప్పటికే పాయింట్ల పట్టికలో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు పాయింట్లు పెరుగడం మినహా దాని వల్ల ఉపయోగం ఏదీ లేదు. అయితే ఇది గెలిచినా టీమిండియా సెమీ ఫైనల్స్‌కు వెళ్లడం ఖాయమని చెప్పే పరిస్థితీ లేదు. ఎందు కంటే ప్రస్తుతం జరుగుతున్న లీగ్ దశ చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలిచినా అది సెమీస్‌కు చేరే చాన్స్ లేదు. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం పాకిస్థాన్ (మైనస్) -0.488 నెట్ రన్ రేటుతో 4వ స్థానంలో ఉంది. కానీ న్యూజిలాండ్ మాత్రం తన చివరిదైన ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాయింట్ల పట్టికలో అది రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటి వరకూ పాయిట్ల పట్టికలో న్యూజిలాండ్ (మైనస్) -0.050 నెట్ రన్ రేటుతో మూడవ స్థానంలో ఉండగా, తాజాగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ విజయం సాధించడంతో దాని నెట్ రన్ రేట్‌ను మైనస్ నుండి ప్లస్‌లోకి భారీగా పెంచుకుంది. ప్రస్తుతం న్యూజిలాండ్ నెట్ రన్ రేట్ 0.282కు చేరి మూడో స్థానంలోనే కొనసాగుతున్నా, భారత్ నెట్ రన్ రేట్‌కు దగ్గరగా చేరుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్ గెలిచినట్లయితే పాయింట్ల పట్టికలో నెట్ రన్ రేటు ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న టీమిండియా నెటర్ రన్ రేటు కంటే పెరిగి ఆ స్థానానికి చేరుకునే ఛాన్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆస్ట్రేలియాపై టీమిండియా భారీ విజయం సాధించి తన నెట్ రన్ రేటును పెంచుకోవడంతో పాటు, ఇదే సమయంలో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ తప్పనిసరిగా ఓడిపోవాల్సి ఉంది.

# వాణిజ్యం

# ఆర్థిక వ్యవస్థ పురోగతికి ఫండ్స్ కీలకం..

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** భారతదేశం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ 1963లో పార్లమెంట్ చట్టం ద్వారా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా (యుటిఐ) ఏర్పాటుతో ప్రారంభమైంది. యుటిఐ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ పర్యవేక్షణ లో పని చేస్తుంది. 1978లో యుటిఐ ఆర్‌బిఐ నియంత్రణ నుంచి వేరు చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రణ, పరిపాలనా బాధ్యతలను చేపట్టింది. యుటిఐ ప్రారంభించిన మొదటి పథకం యూనిట్ స్కీమ్ 1964. 1988 చివరి నాటికి యుటిఐ నిర్వహణలో ఆస్తులు మొత్తం రూ.6,700 కోట్లుగా ఉన్నాయి. 1987లో ప్రభుత్వ రంగ బ్యాంకులు, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు మార్కెట్‌లోకి ప్రవేశించడంతో ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్‌లు ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్ యుటిఐ ఎక్స్‌టెర్నల్ మొదటి మ్యూచువల్ ఫండ్. ఇది జూన్ 1987లో స్థాపించారు. తర్వాత కాన్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్, పంజాబ్ నేషనల్ బ్యాంకు మ్యూచువల్ ఫండ్ 1989, ఎల్‌ఐసి కూడా తన మ్యూచువల్ ఫండ్‌ను జూన్ 1989లో ప్రారంభించింది. జిఐసి డిసెంబర్ 1990లో ప్రారంభించింది. 1993 చివరి నాటికి మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఎయుఎం రూ.47,004 కోట్లకు పెరిగింది. 1992లో సెబి ఏర్పడడం భారతీయ సెక్యూరిటీల మార్కెట్‌కు ఒక ముఖ్యమైన మైలు రాయిగా మారింది. ఇది పెట్టుబడిదారులకు నియంత్రణ, రక్షణను అందిస్తుంది. 1993లో సెబి తన మొదటి మ్యూచువల్‌ఫండ్ నిబంధనలను ప్రవేశపెట్టింది. ఇది ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్‌లను మార్కెట్లోకి ప్రవేశించడానికి అనుమతించింది. కొఠారి పయనీర్, తర్వాత ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌తో విలీనమైంది. ఇది జులై 1993లో నమోదు చేసిన మొదటి ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్. ఇది భారతీయ పెట్టుబడిదారులకు మరింత విభిన్నమైన మ్యూచువల్ ఫండ్ ఆఫర్‌లను అందించింది. జనవరి 2003 నాటికి పరిశ్రమలో రూ.1,21,805 కోట్ల ఎయుఎం నిర్వహించే 33 మ్యూచువల్ ఫండ్‌లున్నాయి. యుటిఐ మాత్రమే రూ.44,541 కోట్లను నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 2003లో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ఇండియా చట్టం రద్దుచేశారు. యుటిఐ రెండు సంస్థలుగా విభజించారు. సెబి నిబంధనల కిందకు వచ్చిన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యుటిఐ మ్యూచువల్ ఫండ్ నిర్దిష్ట అండర్ టేకింగ్‌గా మారింది. ఈ దశలో అనేక ప్రైవేట్ సెక్టార్ ఫండ్స్ విలీనం కావడంతో పరిశ్రమలో గణనీయ మైన ఏకీకరణ జరిగింది. 2008-09 ప్రపంచ ఆర్థిక సంక్షోభం పరిశ్రమను ప్రతికూలంగా ప్రభావితం చేసింది. పెట్టుబడిదారుల నష్టాలకు దారితీసింది. 2009లో సెబి ప్రవేశ భారాన్ని రద్దు చేయడం పరిశ్రమను మరింత కష్టతరం చేసింది.




# రూ.58,711 కోట్లను ఉపసంహారించుకున్న ఎఫ్‌పిఐలు

**ముంబై, అక్టోబరు 13:** దేశీయ ఈక్విటీల్లో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులను క్రమంగా తగ్గించుకుంటున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల ఒత్తిళ్ల మధ్య ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ల నుంచి ఉపసంహరించుకున్నారు. అక్టోబర్ ప్రారంభం నుంచి విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నెల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు ఏకంగా రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఘర్షణ వాతావరణం మార్కెట్లో అనిశ్చితిని పెంచాయి. దీంతో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ పట్ల అప్రమత్తతో వ్యవహరిస్తున్నారు. మరోవైపు భౌగోళిక రాజకీయ సంక్షోభం మధ్య బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర అక్టోబర్ 10 నాటికి 79 డాలర్లకు చేరింది. ఇక చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. అలా అక్టోబర్ 1 నుంచి 11 మధ్య విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.58,711 కోట్లను వెనక్కి తీసుకున్నారు. దీంతో పెట్టుబడుల ఉపసంహారణ ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికిచేరింది. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి.



# సెకండ్ హ్యాండ్ కార్లకు పెరుగుతున్న డిమాండ్..

**ముంబై, అక్టోబరు 13:** దేశంలో కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు చిన్న నగరాల్లో ఉపయోగించిన సెకండ్ హ్యాండ్ కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ కార్లకు 100శాతం లోన్, వారంటీ, సర్వీసింగ్ వంటి సౌకర్యాలతో వస్తాయి. సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను పర్యవేక్షించే సంస్థ మోర్డోర్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, డిమాండ్ కారణంగా కొత్త కార్ల అమ్మకాలు మందగించాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఉపయోగించిన కార్ల డిమాండ్‌ను చూసి ట్రెండ్ నిపుణులు ఆశ్చర్యపోయారు. కార్స్ 24 నివేదిక ప్రకారం, ఆగ్రా, కోయంబత్తూరు, నాగ్‌పూర్, వడోదర వంటి నగరాల్లో వాడిన కార్ల డిమాండ్ గత యేడాదితో పోలిస్తే 25 శాతం పెరిగింది. కారు డాక్యుమెంట్లు, కండిషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయండి. ఛాసిస్, ఇంజిన్ నంబర్‌లు సరిపోతున్నాయో లేదో కూడా తనిఖీ చేయండి. మీరు బీమా పత్రాలు మొదలైన వాటిని కూడా తనిఖీ చేయవచ్చు. వీలైతే కారు ఫిల్టర్‌లను కూడా తనిఖీ చేయాలి. కారు పరిస్థితిని బాగా అర్థం చేసుకోవడానికి దాని పెయింట్, కండిషన్‌ను మాత్రమే తనిఖీ చేయడమే కాదు, కారు ఇంజిన్ మొదలైన వాటిని కూడా తనిఖీ చేయాలి. కారు ఇంజిన్ తనిఖీ చాలా ముఖ్యం. దీని కోసం మీరు మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసే ముందు అది పాత కారు అని గుర్తుంచుకోవాలి. దాని ఇంజిన్‌లో కూడా సమస్యలు ఉండవచ్చు. అందుకే కొన్ని కిలోమీటర్లు డ్రైవింగ్ చేయడం ద్వారా కారును పరీక్షించడం అవసరం.

భారతదేశంలో ఉపయోగించిన కార్ల మార్కెట్ దాదాపు రూ.2.64 లక్షల కోట్లుగా ఉంది. ఇది రాబోయే సంవత్సరాల్లో 16శాతం వృద్ధితో దాదాపు రూ.5.34కు చేరుకుంటుంది. హ్యుండాయ్,మారుతి సుజుకి, రెనాల్ట్ కార్లు యూజ్డ్ కార్ మార్కెట్‌లో బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ మోడల్స్ అన్నీ హ్యాచ్‌బ్యాక్ కార్లు. చాలా మంది వినియోగదారులు హ్యుండాయ్ గ్రాండ్ ఐ10, మారుతి స్విఫ్ట్, బాలెనోలను కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. అయితే రెనాల్ట్ క్విడ్ కారుకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉపయోగించిన కార్ల కోసం పెరిగిన




# ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 13:** ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు నియమాలలో గణనీయమైన మార్పులు చేసింది. వివిధ కార్డ్ కేటగిరీల్లో రివార్డు పాయింట్‌లు, లావాదేవీల రుసుములు, ప్రయోజనాల్లో ఈ మార్పులు ఉన్నాయి. కొత్త నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. బీమా, యుటిలిటీ బిల్లులు, ఇంధన సర్‌ఛార్జ్‌లు, కిరాణా కొనుగోళ్లపై ప్రయోజనాలను తగ్గించడమే కాకుండా విమానాశ్రయ లాంజ్‌లను ఉపయోగించడం కోసం ఖర్చు పరిమితిని కూడా ఐసిఐసిఐ బ్యాంకు రెట్టింపు చేసింది. కొత్త మార్పుల గురించి తెలియచేస్తూ ఐసిఐసిఐ బ్యాంకు తన క్రెడిట్ కార్డు కస్టమర్లను మెసేజ్‌లు పంపింది. క్రెడిట్ కార్డు వినియోగానికి సంబంధించి బ్యాంకు అనేక నిబంధనలను మార్చింది. క్రెడిట్ కార్డుల ద్వారా స్కూల్, కాలేజీ ఫీజులు చెల్లించే లావాదేవీల రుసుమును కూడా పెంచింది. కొత్త నిబంధనలు బ్యాంకు క్రెడిట్ కార్డులన్నింటికీ వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, క్రెడ్, పేటిఎం, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ చెల్లింపు యాప్‌ల ద్వారా ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డులను ఉపయోగించి పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లించినట్లయితే, ఒకశాతం లావాదేవీ రుసుము వసూలు చేస్తారు. ఈ రుసుమును నివారించాలనుకుంటే నేరుగా పాఠశాల/కళాశాల వెబ్‌సైట్‌లో, పిఓఎస్ మెషీన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. బ్యాంకు లావాదేవీల రుసుములను పెంచడమేకాకుండా అనేక ప్రయోజనాలను తొలగించింది.




# ఉద్యోగులకు కార్లు..బైక్‌లు గిఫ్టులు

**చెన్నై, అక్టోబరు 13:** చెన్నైకి చెందిన ఓ సంస్థ ఉద్యోగులకు దసరా ధమాకా దక్కింది. కంపెనీ అభివృద్ధికి కృషి చేసిన ఉద్యోగులకు ఆ సంస్థ యాజమాన్యం ఏకంగా కార్లు, బైకులు బహుమతిగా అందచేసింది. చెన్నైకి చెందిన టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఈ కీలక నిర్ణయాన్ని అమలు చేసింది. కంపెనీని మరింత విజయపథంలోకి నడిపించేలా ఉద్యోగులను ప్రోత్సహించేందుకు వారికి ఈ గిఫ్ట్‌లను అందించినట్లు టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ తెలిపింది. 28 మందికి కార్లు, 29మంది ఉద్యోగులకు మోటార్ సైకిళ్లు అందించింది. కార్లలో హ్యుందాయ్, టాటా, మారుతి సుజుకి, మెర్సిడెస్ బెంజ్ కంపెనీలకు చెందినవి ఉన్నాయి. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ కన్నన్ మాట్లాడుతూ, కంపెనీని అభివృద్ధిలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో ఈ గిఫ్ట్‌లను అందించినట్లు తెలిపారు. ఉద్యోగులే తమకు విలువైన ఆస్తి అని చెప్పిన ఆయన, కంపెనీలో మొత్తం 180 మంది పని చేస్తున్నారని వెల్లడించారు. వారిలో చాలా మందికి కార్లు, బైక్ కొనుగోలు చేయాలన్న ఆశ ఉంటుందని, ఆ కల నెరవేర్చేందుకు వీటిని బహుమానంగా అందించినట్లు చెప్పారు. కంపెనీ అందించిన కార్లు, బైక్ కంటే ఇంకా మంచి వాహనం కొనుగోలు చేయాలని ఉద్యోగికి అనిపిస్తే మిగిలిన మొత్తం చెల్లించి కొనుగోలు చేసుకునే అవకాశాన్ని కూడా ఉద్యోగులకు కల్పించినట్లు తెలిపారు. వివాహ వేడుకకు సాయం కింద రూ.50వేలు చెల్లించే వాళ్లమని, ఈ యేడాది నుంచి ఆ మొత్తాన్ని రూ.లక్షకు పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. సాధారణంగా ఏ కంపెనీ అయినా సరే పండుగలు, వార్షికోత్సవాల కానుకగా కొంత మొత్తం బోనస్ ఇస్తుంది. మరికొన్ని కంపెనీలు అయితే స్వీట్స్‌తో సరిపెట్టే స్తాయి. అయితే చెన్నైలోని ఈ సంస్థ అందరిని ఆశ్చర్యపరుస్తూ కార్లు, బైక్‌లు అందించడాన్ని చూసిన ఇతర కంపెనీల ఉద్యోగులు తమకు కూడా ఇలాంటి భారీ బహుమతులు దక్కితే బాగుండనుకుంటూ టీమ్ డీటెయిలింగ్ సొల్యూషన్స్ సంస్థ నిర్ణయన్ని అభినందిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.